# తెలుగుజ్యోతి

తెలుగుకళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వతపత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*











[redacted]

Non-Profit
Organization
Bulk Rate
U.S. Postage
PAID
[redacted]

SEPTEMBER 1990

Address Correction Requested

# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న మాసపత్రిక

సంపుటి: 7 సెప్టెంబరు 1990 సంచిక: 9

## THE TELUGU FINE ARTS SOCIETY, INC.

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

## తెలుగు కళాసమితి



**Board of Trustees**
**1990 & 1991**

*President*
Dr. Murty P. Bhavaraju
1061 Vail Road
Parsippany, NJ 07054
(201) 334-4586

*Vice President & Chairperson, Community Affairs*
Mr. Mahesh Saladi
(718) 956-9151

*Secretary*
Dr. K. V. Rao
47-07, Burling St
Flushing, NY 11355
(718) 886-4647

*Treasurer*
Mr. Krishna S. Vemuri
(201) 249-8468

**Committees**

*Annual Events*
Ms. Y. Srilata Rao
(201) 755-7512

*Membership Services*
Mr. Venkata N. Meka
(201) 947-0910

*Special Programs*
Dr. M. D. N. Rao
(201) 627-8245

*Philanthrophic Projects*
Mr. Munagala V. Ramana
(201) 888-9548

*Youth Activities*
Mr. Satya N. Jasti
(718) 672-1024

**Editor, Telugu Jyothi**
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
(201) 463-0876



We acknowledge with thanks Mr. Thotakura Raghu, Editor and the Management of Andhra Jyothi Weekly and Mr. K.V. Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines.
-TFAS & TJ Committees.


## మా మాట :

మొన్న జరిగిన (ఆగష్టు 26) వినాయక చవితి ఉత్సవం, ఆనంద బజార్ ఎంతో బాగుండినది. ఐతే మన సభ్యులెవ్వరూ ఎక్కువ మంది రాలేదు. కారణము తెలియదు. మనం ప్రతీ జరిపే ఉగాది, దీపావళి ఉత్సవాలలో ఎక్కువ కార్యక్రమములు ఏర్పాటు చేయడానికి వీలు లేక రెండు గంటలకన్నా ఎక్కువ కృతే మీరందరూ బోరు ఫీలౌతా రందుకే ప్రదర్శనల కనుకూలంగా వ్రాయుందని, ఫ్రూట్స్, వంటి భోజనం, బంగారు, చీరలు, బ్యూటీసెలూన్ మొదలయిన వన్నీ ఉంటున్నాయని, ఇంకా దరకా మామిత్రులందరినీ పలకరించుటకు తగిన సమయము ఉంటుందని రెండు నెలలుగా తెలుగుజ్యోతిలో ప్రచురించాం. ప్రత్యేకమైన Flyerలు కూడా తె.క.స. పంపించారు. ఐతేనేమి సభ్యుల స్పందన చాలా తక్కువగా ఉండినది. మీకందరకూ ఏవిధమైన కార్యక్రమములు ప్రతీక బకజ్యులామో తెలుగుజ్యోతి ద్వారా తెలుపవచ్చుగా. లేకపోతే ఈ కార్యక్రమము వాలంటీర్లుగా చేయుటకు కార్యవర్గం ఎందుకింత కష్టపడాలో తెలియుటకు లేదు. సంఘ కార్యక్రమములలో పాల్గొనే ఉత్సాహం లేకపోతే ఈ కార్యక్రమాలు, సంఘాలు ఎందుకు ?????

కి.ర.

అట్టమీది బొమ్మ : COVER DESIGN

దుర్గ : K.S L.N. జ్యోతి
— నెల్లూరు —
దసరా Collage

## విషయసూచిక


1. మా మాట . . . . . . . . . . . 2
2. అభిషేకం .. కథ ... పి.వి. నరసింహదాసు . . . . . . . 3
3. రెండాకుల అనుబంధం .. గేయం ... పి.వి.జి . . . . . . 6,7
4. 20 Questions . . . . KUR - - - - - 9
5. Question of the month - - - - - - 9
6. వశిష్ట నవ్వుకుంది .. కథ .. ప్రఫుల్ల చంద్ర . . . . . 11,12,13
7. అమ భూమి ... కథ ... రమణీకృష్ణ . . . . . 15,16,17
8. విడని గొలుసులంకెలముడి .. కథ ... వి. రామచంద్ర . . . . 17
9. మీకు తెలుసా? . . . . . . . . 17
10. పాకెట్ స్టోరీ ... కథ ... సరిదే సుబ్రహ్మణ్యం . . . . 17
11. RAJA LAKSHMI AWARDS - - - - - - 19
12. NEWS . . . . . . . . . 20
13. నిరర్థకం ... గేయం .. ఫణికుమార్ . . . . . . 20
14. FROM THE PRESIDENT - - - - - 21
15. తెలుగురుబాయిలు .. తిరుమల శ్రీనివాసాచార్య . . . . . 21
16. MATRIMONIALS - - - - - - 23
17. యమునియన్న ... గేయం .. సిరా . . . . . . 23
18. సహించిబన సంపద .. కథ ... బలివాడ కాంతారావు . . . . 25,27,28,29
19. దసం .. గేయం .. నన్నపనేని రాజకుమారి . . . . 25
20. నిప్పు .. కథ ... విహారి . . . . . . . 26,27,28,29
21. రిటైర్మెంట్ ... కథ .. కావేరు రఘురాము . . . . . 29,30
22. చెప్పండి చూద్దాం . . . . . . . . 29
23. ఆలస్యం .. కథ ... కల్పన . . . . . . 30
24. ఏమనిపాడుదునో ... శ్రీశ్రీ . . . . . . 31
25. ఆహోసిన ఆంబోతులు .. సత్యం శంకరమంచి . . . . 33
26. Answers to 20 Questions . . . . . 35
27. దెబ్బకుదెబ్బ ... కథ .. పుట్టలజగన్నాథరావు . . . . 35, 36
28. Application Form . . . . . . . 37,38
29. ఓటరు నమోదు కారం .. మూర్తి ప్రభు . . . . . 37,38
30. NECESSITY FOR RAPPORT .. S. Ramachandran — .. 38



**EDITORIAL COMMITEE:** Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V. R. Chary, Mr. Venkaiah Dama, Dr. Ben Gupta, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K. V. Rao, Mr. Srinivasa Rao, Dr. P. Venugopala Rao, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala.

================================

ADVERTISEMENT DONATIONS:

Inside Full Page: $300, Half Page: $175, Quarter Page: $100 per year. For cover ads please call the editor. Our year starts in January and we usually prorate the ads thru December.

****************************************

The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or The Telugu Fine Arts Society.

ఆరు దాటక ముందే శేఠ్ ధనరాజ్‌గారింట్లో హడావుడి ప్రారంభమైంది. మెయిన్ హాల్లో కాలుగాలిన పిల్లిలా ఇటూ అటూ పచార్లు చేస్తున్నాడు ధనరాజ్. వీథి గుమ్మంలో నిల్చుని వస్తున్న పాల బిందెల్లో నీళ్ళు కలిపి తెస్తున్నారని చిరుచిరులాడుతోంది భాగ్యశ్రీ.

ఏడు గంటలలోపే ఎలాగైనా 'అభిషేకం' జరిగిపోవాలి. అది కాస్తా పూర్తయితే ఎనిమిదిన్నర కల్లా వస్తానన్న రంగాపురం మాజీ జమీందార్‌తో వ్యాపారం మాట్లాడుకోవాలి. అందుకే ధనరాజ్‌లో ఆ ఆందోళన ...

ప్రతి ఏడాది అదే రోజు తమ యిష్టదైవం గుడిలో విగ్రహానికి క్షీరాభిషేకం చేసి, పాలతోనే స్వహస్తాలతో గుడిని కడిగి ప్రక్షాళన చేయడం ఆ ఇంటి ఆచారం...

ఆఖరి బిందెతో రావలసిన రెండొందల లీటర్ల పాలు చేరడంతో సంతృప్తిగా నిట్టూర్చి, పూజ సామగ్రి తేవడానికి లోనికి పోయారు భార్యాభర్తలిద్దరూ ... ధనరాజ్ తన కాష్ బీరువా ముందు భక్తితో లెంపలేసుకుం టుంటే, ఇటు భాగ్యశ్రీ అద్దంలో తన మేకప్‌కి మరోసారి మెరుగులు దిద్దుకుంటోంది. మరో అర గంటకి గాని తెమలలేకపోయారిద్దరూ.

ఇక బయల్దేరడానికి బైటకి వచ్చేసరికి, ఇంటెదురుగా జనం ... అంత తక్కువ వ్యవధిలో ఎలా వచ్చారో, అంత మందెలా రాగలిగారో తెలీదు ... దేశ ప్రగతికి పడ్డ గండ్లలా, ఆర్థిక వ్యవస్థ చిరుగుల్లా, ఎలకలు కొట్టేసిన మురికి జండా గుడ్డల్లా, ఎముకలకి తోలు చుట్టేసినట్లు, ఒకరి మీద ఒకరు పడి తోసుకు వచ్చేస్తున్నారు దాదాపు ఏడాది నుండి పదిహేనేళ్ళ మధ్య వయసు పిల్లలు. అందరి కళ్ళల్లో ఆశా మెరుపులు ... వారి ఎండిన డొక్కల్లో రగులుతున్న క్రాంతి విరుపులు ... బిందెల్లో పాలని వారి బొచ్చెల్లోకి వంచుతున్నాడు చైతన్య. ఆబగా, ఆర్తిగా నేలరాలిన పాల చుక్కల్ని కూడా వదలకుండా



— సి.వి.నరసింహదాసు

నాకేస్తున్నారు వారంతా. తిండి మొహం ఎరిగి ఎన్నాళ్ళయిందో ... ఆ సమయంలో వారికి పచ్చి పాలలో కూడా రుచే తెలుస్తోంది.

"రేయ్..." ప్రళయ భీకర స్వరంతో తండ్రి చేసిన సింహగర్జనకు తపో భంగమైన మహర్షిలా తల తిప్పి చూసిన చైతన్య, ఆ కళ్ళల్లో ఎరుపుకి గజగజ వణికిపోయాడు.

"ఎంత అపచారం చేశావురా! అభిషేకం కోసం తెచ్చిన పాలను దారినపోయే ముష్టి వెధవలకి దానం చేసి ఆచారాన్ని మంటగలిపావ్. ఎలా పుట్టింది నీకీ బుద్ధి...?" రుద్రుడిలా కొడుకు చెంపలు వాయించేస్తున్నాడు ధనరాజ్ ...

చైతన్య చిన్న గుండెల్లో ఎంతో ఆవేదన ... ఎంతెంతో చెప్పాలని వుంది... మాట గొంతు దాడటం లేదు... ఎలాగో నోరు విప్పగలిగాడు.

"డాడీ ... మరి అభిషేకం చేస్తే ఈ పాలన్నీ దేవుడు తాగుతాడా డాడీ? విగ్రహాన్ని కడిగి, గర్భగుడి కడిగి వేస్ట్ చేసే బదులు, దానిని అవసరమైన వారికి ఇస్తే పుణ్యం రాదా? 'మానవ సేవే మాధవసేవ'ని మా క్లాస్ పుస్తకాల్లో రాసి వుంది ... అదీగాక గుక్కెడుపాలు కూడా దొరకక ప్రతి ఏడూ ఎందరో పిల్లలు, పోషకాహార లోపం వల్ల వ్యాధులకి గురవుతున్నారని మా మాష్టారు చెప్పారు ... అందుకే ... ఉదయాన్నే పోయి వూరు చివర వుంటున్న ఈ పిల్లలందర్నీ కూడగట్టా ..."

ఆ చిన్ని హృదయంలో రగులుతున్న ఆవేదనకి, ఆర్ద్రతకి ఏ మాత్రం మానవత్వం వున్న మనిషైనా మోకరిల్లి ప్రణమిల్లక తప్పదు ... కానీ ధనరాజ్ డబ్బులో పుట్టిన మనిషి ... డబ్బుకోసం బ్రతుకుతున్న మనిషి ... కొడుకు నర్థం చేసుకోలేని మనిషి ...

కొద్ది లేటుగా అయినా ఆచారం యధావిధిగా కొనసాగింది.

WE ARE #1 AND THE OLDEST GOLD DEALER IN TOWN

JEWELS INDIA INC.
at Sam & Raj

The Trendsetters in diamond & Gold jewelry

24 KT. Bangles
CHAINS & KARA BARS & COINS
22 KT. Jewelry
CORAL JADE PEARLS ETC.



Gold $20.00 oz over the London Closing Rates
All merchandise sold will even be guaranteed & approves in India by
Jewels de paragon Bangalore - 560 001

GOLD LINES
(718) 507-1222
(718) 507-1523

MAIL ORDERS ACCEPTED
Closed Tuesdays

In case of any problem, just tell us and we will make good your loss even after you return from India.
We trust and respect your word why go somewhere else?
DO NOT SETTLE FOR LESS—BUT THE BEST

37-08 74th Street, Jackson Heights, NY 11372




While You Are in India Visit:
JEWELS DE PARAGON
Diamond Merchants, Jewelers & Manufacturers
Ranthnam's Complex, 10/5 Kasturba Road
(Opp. Mahatma Gandhi Park) Bangalore-560 001
TEL: 577024 - 579636
JEWELRY PIONEERS IN U.S.A. & INDIA





# DAMA VENKAIAH ASSOCIATES

## TAXES, INSURANCE & PENSION SERVICES

(T.I.P.S)

**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654
(201) 463-0876

Seminars on Taxes, Insurance & Pension Topics
CALL FOR CONVENIENT LOCATIONS

**COMPARE:** WITH U.S. Life, Metropolitan, Prudential, N.Y. Life, Equitable, MONY, Travelers, John Hancock, etc.

**Level premium (does not go up) cash value insurance**—Insurance offered by Northwestern Mutual Life Insurance Co. Home office: Milwaukee, Wis.

**Rated #1 in Low Cost** by A.M. Best's actual 20 year surrender cost index.

**NOTICE: This is not a Universal life product—we *do not* recommend Universal life products.**

| EOL Plan Age | Insurance Amount | Premium | 10th Year Cash Value* | 20th Year Cash Value* |
|---|---|---|---|---|
| 30 | $100,000 | $ 741 | $ 7,774 | $ 29,951 |
| 35 | 100,000 | 893 | 9,355 | 35,422 |
| 40 | 100,000 | 1,094 | 11,270 | 41,857 |
| 45 | 100,000 | 1,357 | 13,638 | 49,272 |
| 50 | 100,000 | 1,709 | 17,183 | 59,802 |
| 53 | 100,000 | 1,979 | 19,716 | 67,237 |
| 55 | 100,000 | 2,189 | 21,661 | 72,897 |
| 60 | 100,000 | 2,856 | 27,484 | 89,470 |
| 65 | 100,000 | 3,805 | 36,012 | 112,320 |

*Includes dividends which reflect current claim, expense, and investment experience and are not guarantees of future results.

## NEW FIVE PAYMENT PLANS

**Insurance Amount $100,000** ACL Plan

| Age | Premium | Age | Premium |
|---|---|---|---|
| 35 | 1,336 | 50 | 3,120 |
| 40 | 1,750 | 55 | 4,158 |
| 45 | 2,332 | 60 | 5,477 |

**WE HAVE PLANS WITH EVEN LOWER PREMIUMS—CALL FOR RATES**

**If you can find a truly less expensive policy we wil' refund your premiums. Ask for details.**

**Northwestern Mutual Life®**

The Quiet Company.® Where actions speak louder than words.

## TELUGU CULTURAL CENTER
(A Tax-Exempt and Non-Profit Organization)
PRESENTS

# DASARA దసరా

On Saturday, October 6, 1990

5:00 - 5:30 P.M. Registration
5:30 - 7:00 P.M. Dinner
7:00 - 9:00 P.M. Cultural Show

At Franklin Township High School
Hamilton Street, Somerset, New Jersey

**Some Program Highlights**

Carnatic and Light Music by Miss Mythreyi Sharma (Boston)
Bharata Natyam & Drama by Children

**For Details/RSVP**

Syamala Dasika (201) 247-4688
Gouri Manikonda (201) 297-7422

**SAT Classes For Students 10th Grade and Above**

Begin Sept. 16, 1990; Every Sunday 10:00 A.M.-12:00 Noon
Please Contact Ramalakshmi Yerramilli (201) 821-7309
or Lakshmi Vanguri (201) 249-5664

Rated "One of the Best" Indian Restaurants in New Jersey by the *New York Times* & "Very Good" by the *Star Ledger*

# CHAND PALACE

79 Washington Street (Rt. 24 W.)
Morristown

539-7433

FINE EXOTIC INDIAN CUISINE
A MAGICAL DINING EXPERIENCE
Featuring Seafood • Vegetarian • Meat Dishes
Prepared With Mild, Medium Or Hot Spices
Discover & Enjoy The Exotic New Flavors From Our Tandoor (Clay) Oven

Open For Dinner 7 Days
Open For Lunch Mon-Sat 11:30am - 2:30pm
We Arrange For Private Parties, Birthdays, Weddings
Full-Service On & Off-Premise Catering
Parties & Corporate Functions - All Occasions
Complete Take-Out Service




**50% OFF**
Second Dinner of Equal or Lesser Value (Minimum 2 Dinners)
With This Coupon • Limit One Per Table
Not To Be Combined With Other Offers
Expires 7-7-90

**$3 OFF**
Any Luncheon Check of $10 or More. Buffet Excluded
With This Coupon • Limit One Per Table
Not To Be Combined With Other Offers
Expires 7-7-90

**$3 OFF**
Any Take-Out Order of $10 or More
With This Coupon • Limit One Per Table
Not To Be Combined With Other Offers
Expires 7-7-90

# రెండాకుల రాగానుబంధం --పి.వి.జి

అది విశాలమయిన కాంతారం
దశదిశలకు వ్యాపించిన శాఖలతో
నిటారుగా నిర్భయంగా
నిలచిన వనస్పతులతో
నింగ్నైపు నిరీక్షించే
వృక్షరాజములకు స్థావరం.

దట్టమైన ఆకుల భీకర కీకారణ్యం
ఈనాడు వెలితిగా ఉంది.
మంచుతో చలితో వణికించే
నవంబరు మధ్యరోజుల్లో
స్వర్ణ భాను కిరణ కాంతులు
శీతల వాతావరణానికి
వెచ్చదనం చేకూర్చాయి.
మెల్లని శీతవాయువులు
చల్లని చిరు చలులు
రాబోయే చలికాలాన్ని
చవి చూపిస్తున్నాయి.

రాలిన ఆకుల పచ్చటి బంగారు రంగులు
ఎర్రటి కుంకుమ చారలు
దట్టమైన తివాసీ రంగుల ఆకులు
ఎండ వాన గాలి తగిలి కృశించి పగిలి
కిందపడిన ఆకులు నేలను కప్పిన ఆకులు
జీవరసం సున్నయినా పూర్వజీవిత
పరిమళ గంధ వాసనలు
వదలలేదు వాటి చుట్టు పక్కల
కొమ్మల సందుల దాటిన సూర్యరశ్మి
రాలిన ఆకులకి తొడిగింది రంగులశోభ.

చలి బాధలు తప్పించుకు
ఎనలేని రకరకాల పురుగులు
ఎండిన ఆకుల అడుగున తిరుగుతున్నాయి.
అరచేతిలో ప్రాణం పెట్టుకు
అనేక రకాల సరీసృపాలు
ఆకుల మధ్యన అణగి ఉన్నాయి.

ఈ నాటి ప్రత్యేక దృశ్యం
నిశ్చింతతో నిలబడ్డ చెట్టుమీద
మోడువడిన కొమ్మ చివర
భయానక రాత్రులూ
భోరున కురిసిన వానలూ
జోరుగ వీచిన గాలులూ
తప్పించుకు మిగిలిన రెండాకులు
ఏ ఆకు రాలునో ఏ ఆకు మిగులునో.

ప్రేమికుల జీవితాలీ రెండాకుల రోజులు
తమ నిలకడకి తమ ప్రేమే తలదిక్కనీ తలచే
పండిన ఈ ఆకుల మనసులనిండిన మమతలు
మర్త్యులెరుగని బాసలు.
పెద్దవాని పేరు 'ఓలే', చిన్నదాని పేరు "తృఫా"
ఓలే, తృఫా। ఓహో, సెబాసు.
మనకు తట్టని ముద్దు పేర్లు
వాయువేగ దుమారంలో
ఉరుముల మెరుపుల్లో
వానల జల ఝడిలో
వడగళ్ల పతనంలో
ఒకరినొకరు సముదాయించుకునే
అవకాశమే తక్కువ.
ఆకుల వ్యాకులతకి
పరస్పర సహకారానికీ
మధ్యదూరం అనంతమయినా
తుపాను వచ్చినప్పుడల్లా
తృఫాకి ఓలే ధైర్యం ఇచ్చేవాడు.
ఆకులేకాదు కొమ్మలే విడిపోయే
ఆ భయంకర క్షణాల్లో.

"కొమ్మని విడువకు ఎలాగోలాగు వేలాడు
నమ్ము నా మాట, దాటుతుంది ఈ గండం"
అంటూ అభ్యర్థించే వాడా ఓలే
అందమయిన ఆ తృఫాని
సుకుమారపుటాకుని
తన లోకపు వెలుగుని
తన ప్రేయసిని.

ఒకోసారి తృఫాయే మొదలెట్టేది
"ఈ చలి, ఈ తుఫాను, ఈ చీకటి రాత్రి
భరించరాని భయంకరత్రయం
నా కాలం ముగిసింది
ఏ వేళ రాలతానో
నువ్వు మట్టుకు రాలవద్దు ఓలే"

"ఎందుకని?" ఎదురడిగేవాడు ఓలే,
"నువ్వు లేని నా జీవితానికి అర్థం లేదు,
నువ్వు రాలిపోతే నేనూ రాలిపోతాను".

"అది కాదు, ఓలే, నా మాటవిను
చెట్టు మీద ఉండగలిగినంత కాలం
బెట్టు సరిచేయక ఉండటమే మంచిది".

"పగలంతా నిన్ను చూస్తూ
నీ అందాన్ని ఆస్వాదిస్తూ
రాత్రంతా నీ పరిమళాన్ని
హాయిగా ఆఘ్రాణిస్తూ
ఉండగలిగితేనే నేనుండేది.
నువ్వుంటేనే నేనుంటా
ఒంటరిగా చెట్టు మీద
అసంభవం, అనూహ్యం".

"ఓలే, నీ మాటల తియ్యదనం భలే
వాటిలో సత్యం మాత్రం లోటు
చూడు ముడతలు, కృశించిన నా ఆకారం
నా అందం గత చరిత్ర అని నీకు తెలుసు
నాలో మిగిలిన దొక్కటే
నీపై నా మమకారం
నీ లేత మనసుపై అనురాగం."

"అంత కంటె మరేంకావాలి?
మనకున్న శక్తులన్నిటిలో
మహత్తర శక్తి మమతేగా
ప్రేమకన్న దివ్యమైనదేది?
ఒకరి నొకరు ప్రేమించినంతకాలం
మన ఉనికికి లేవు ఆటంకాలు
గాలి, వాన, తుఫానులు
తాకలేవు, పడగొట్టలేవు.
తృఫా, ఒక మాటవిను
ఈ వేళ నిన్ను ప్రేమించినట్లు
ఇంత గాఢంగా నిన్నెన్నడు ప్రేమించలేదు"
ఓలే పలికాడు తన ఆకు భాషలో.

"ఎందుకలా అంటావు ఓలే?
నాకేసి చూడు, పచ్చబడి ఎండిపోయిన ఒళ్లు."

"ఎండుపచ్చకి అందంలేదని
ఆకు పచ్చలే అదృష్టం అని
ఎవరన్నారు తృఫా,
అన్ని రంగులూ అందాల ఛాయలే
అన్ని దశలూ ఆహ్వాన వీణలే!"
దూసుకు వచ్చిన వాయువు దోపిడి
పూర్తికాని ఆ మాటలు ధోరణి
కొమ్మ వదలి రాలిపోయె ఓలే.
గడగడవణికింది తృఫా కంఠం
రెపరెపలాడింది ఓలే దేహం
ఊగిసలాడింది ప్రపంచం
ప్రాణ భీతితో కొమ్మకు గట్టిగ

అతుక్కు పోయింది త్రాఫా.
విషాదగ్రస్తయై విహ్వల హృదయయై
రాలిపోతున్న ఓలేని చూస్తూ
"ఓలే, పడిపోకు ఓలే" అంటూ
అరచింది గొంతు చించుకుంటూ.
అదృశ్యమయింది ఓలే
చెట్టుమీద మిగిలింది త్రాఫా
నేల మీద జీర్ణపత్రాలలో
కలిసిపోయింది ఓలే.

రోజంతా ఎలాగో ఒంటరితన్నాన్ని ఓర్చుకుంది.
బరువెక్కిన మనస్సుతో బాధ భరించింది.
కాని రాత్రి వచ్చినగాలి, వాన
చుట్టూ పట్టిన చీకటి
త్రాఫాకి తెచ్చాయి నిస్పృహత.

మేకులా నిలబడ్డ మానుకాక మరెవ్వరు
ఆకుల దురదృష్టాలకి కారణం?
దృఢంగా వేళ్ల పాతుకుని
ధైర్యంగా నిశ్చింతగా
పొడుగ్గా ఎదిగిన మాను
గాలి, వాన, వడగళ్లకు
ఎదురు నిలువ గలుగుమ్రాను.
హాయిగా ఉంటుంది.
ఏ ఆకుకే అవస్థ పట్టితే
ఈ మానుకేల తలనొప్పి!
తనకిష్టమున్నంతకాలం
ఆకులకి జీవరసం పోస్తుంది
కావలసినన్నాళ్లు పెంచి
వంటి నిండా కప్పుకుంటుంది.
తర్వాత విదలించి పారేస్తుంది
అవి దాహంతో చనిపోతేనేం?
ఆకుల జీవితాలు తన అరచేతిలో
ఆడిస్తుంది, ఏడిపిస్తుంది.

త్రాఫా చెట్టుతో మొరపెట్టుకుంది పాపం.
ఓలేని తిరిగి తీసుకురమ్మనీ
మళ్లీ వేసవీ, వసంతం తెమ్మనీ

చెట్టు కాగోల వినిపిస్తేగా!
ఆ రాత్రి చీకటీ, చలేకాదు
పేరుకున్న మంచుకూడా పడింది.
"ఓలే, ఓలే" అని కేకేసింది.
పలుకుతుందేమోనని ఆశ
జవాబు నిశ్శబ్దం.

"ఓలేని తీసుకుపోయావుగా
నన్ను కూడా తీసుకుపో."
కఠినంగా కసిరింది చెట్టుని
దీనంగా ప్రార్థించింది మానుని.
నీరసంతో నిరాశతో
చెట్టు కొమ్మ మీద త్రాఫా
ఒక్క క్షణం కన్నుమూసింది
అది నిద్రకాదు అదోరకం మత్తు
నేల మీద పడి ఉంది మెలకువొచ్చేసరికి.

కన్ను తెరచిన త్రాఫాకి
కనిపించిన ప్రపంచం
కొమ్మల గజిబిజికాదు
నేలమీద ఆకుల మధ్య ఇరుక్కున్న వెచ్చదనం.
కొమ్మమీద నిద్రలేస్తే సూర్యకిరణాలు కళ్లని గుచ్చేవి.
ఈ నాటి మెలకువ ఇదివరకెరుగని కదలిక
అనిర్వచనీయమైన అపూర్వానుభూతి.
భయ సందేహాలు లేని సంతృప్తి.
విశాల ప్రపంచంలో స్వేచ్ఛగా విహరించే
వ్యక్తిత్వం పొందింది.

జీవిత గమనానికి గాలి దుమారాలకి
ఇక సంబంధం సున్న.

తనలోగల ప్రతి పరమాణువు
ప్రతి ప్రోటాను, ప్రతి ఎలక్ట్రాను
ప్రతి క్వార్కు, ప్రతి గ్లూఆను
విశ్వమహత్తర శక్తిలో భాగాలేనని
విశ్వకర్మ నిర్మాణ పథకంలో

తనకీ బాధ్యతగల పాత్రకలదని
తనకి కూడా అర్థమయింది.
ఏ మహాశక్తి దయవల్లో
త్రాఫాకి విజ్ఞానోదయం.

తన పక్కనే పడి ఉన్న ఓలేని చూసింది.
క్షణికమూ, నిర్హేతుకమయిన
మామూలు మమకారం కాదు.
ఏదో తెలియని కొత్త ప్రేమతో
శాశ్వత పవిత్ర బంధంతో
ఒకరి నొకరు పరామర్శించుకున్నారు.
ప్రతిరోజూ ప్రతి రాత్రీ
అత్యంత మనోవికలతతో
ఏనాడెదురవునోనని
ఎదురు చూసిన అంతిమఘడియ
మరణం కాదు నిర్యాణమని
ఓలే త్రాఫాల మనసులొకటని
మంద వాయువు పలికింది
ఓలే త్రూఫానులను పైకెత్తింది.
రాగాను బంధంతో
కౌగలించుకున్న రెండాకులు
గగన మార్గంలో కదిలాయి
సంతోషంగా సాగాయి
శాశ్వతానందానురాగ సీమల్లో.



నోబుల్ బహుమతి పొందిన ఐజక్స్ బషెవిస్ సింగర్ వ్రాసిన
చిన్నకథకు స్వేచ్ఛానుకరణ.

From 'COSMIC KAVITA' by Dr. P.Venugopala Rao, Atlanta, Georgia

*Discover the fashion advantage .....*



*Presenting exclusive, imported 22kt gold jewellry at competitive prices*





Bangles, Sets, Jhumkas, Earings, Rings, ETC.

*A new experience awaits you at....*

# GALAXY JEWELERS

**A-8, Newport Center Mall**
**30, Mall Drive West**
**Jersey City, NJ 07310**
**(201) 626-6200**

**34-33, 75th Street,**
**Jackson Heights,**
**NY 113722**
**(718) 429-5230**

We do repairs at nominal prices

Free steam cleaning for all customers

Flyer: CompuGrafix International
Mahesh (718) 446-9478

YOUTH FORUM

## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

K.V.RAO

In this forum, every month, 20 interesting questions will be asked - some easy, some difficult; some intriguing to rekindle your knowledge. Answers will be provided elsewhere in this issue. This month the subject is about US cities.

1. Name the top 10 most populated cities. Which two of them are less than 100 miles apart ?
2. Which is the least populated capital of a least populated state, east of Missisipi ?
3. Which cities with more than 1 million population have black mayors ?
4. Name the two New England State capitols that are also state's most populated cities.
5. Which city has the United States's oldest zoo, hospital, art museum and circulating library?
6. Name three state capitols that lie on Missouri river.
7. Which town, in all of USA is well known for worst floods ?
8. Which city has the largest number of TV and Radio stations ?
9. In which city, the UN charter was signed and when ?
10. Which city has the world's largest trap for lobsters ?
11. Oldest public school - where is it and when did it start functioning ?
12. What is the nickname for Boston's subway system ?
13. Oldest literary magazine of USA - from when and where is it published ?
14. Greatest snowfall in a single day (24 hrs) was at .... and on .....?
15. Where is the tallest lighthouse of USA ?
16. Which is known as the "longest" beach of USA ?
17. The eleven top rated metropolitan areas in climatic mildness are in which state ?
18. According to Money magazine, which is the best place to live in USA ?
19. Shopping carts - where and when was it used first ?
20. The following are nicknames of some cities of USA. Can you identify them ?
   a) "Cotton capitol of the World"; (b) Birthplace of skyscrappers. (c) Oil capitol of the world. (d) City of bustling lanes. (e) Cradle of liberty. (f) The Queen city of the West. (g) Hog butcher of the world. (h) Hub of the Universe.

Answers on page no.....35....

Answer to August Question of the Month: Q: By Jumbling the words in "We All Make His Praises" can you name a great English Poet?? WILLIAM SHAKESPEARE.

QUESTION OF THE MONTH; SEPTEMBER, 1990: Q: WHICH IS THE ONLY CITY IN THE WORLD ON TWO CONTINENTS??


**SKYLINE**

**INTERNATIONAL TRAVEL CORPORATION**

307 East 44th Street, Suite 514
New York, NY 10017

**ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL**
**PROMPT & EXCELLENT SERVICE**
**COMPETITIVE AIR TRAVEL FARES**

For More Information Please Call:
Mr. Vivian
Chairman

Tel: (212) 573-9016
(212) 370-9392
Tlx: (ITT) 4941370

Member of IATA

# Dine in Elegance

We Extend This Invitation To Try

## THE FINEST INDIAN RESTAURANT

**Excellent Reviews & Recommendations**

The New York Times
**Asbury Park Press**
**Tri-Town News**

* Exotic Appetizers * Fresh Baked Breads * Soups

* Tandoori Specialities *

Vegetarian and Non-Vegetarian Cuisine
Catering For All Occasions & Full Take Out Service Available

# Palace of India

*Royal Indian Cuisine*

Pine Valley Plaza, 76 Highway 34, Matawan/Old Bridge, NJ




**(201) 583-0500**

Open 7 Days, Lunch 11:30 AM - 2.30 PM
Dinner 5:00 PM - 10:00 PM, Weekdays & Sunday
Dinner 5:00 PM - 10.30 PM, Friday & Saturday

**$5.00 OFF**
**Any Dinner for 2**
Good Mon thru Fri.
Cannot be combined with any other offer.
Exp.8/15/90

# వశిష్ఠ నవ్వుకుంది

రాజుపాలెం శివారు —

వంకర టింకర బాటల కిటూ అటూ బురదలో నాటిన కాకి గూళ్ళు లాంటి యిళ్ళ మధ్య - చూడగానే కొట్టొచ్చినట్టు కనిపించే రంగు రంగుల డాబా — పిట్టగోడ మీద కూర్చుని — బారెడు దూరంలో భారంగా ధీర గంభీరంగా ప్రవహిస్తున్న వశిష్ఠను చూస్తూ పరవశంగా ఆలోచిస్తోంది మల్లిక.

పచ్చాపచ్చని పొలాల మధ్యగా గలగలా జారిపోతున్న వశిష్ఠ —

దబ్బపండు లాంటి కోనసీమ కోమలి ఆకుపచ్చని పరికిణీ కట్టుకొని గుండెల మీదుగా కప్పుకున్న గోధుమ వర్ణపు ఓణీ లాగ — మిలమిలా మెరిసిపోతోంది.

కోటి పచ్చల సీమ నా కోనసీమ — అని మురిసిపోతూ చుట్టూ ఓసారి కలియజూసింది మల్లిక.

దిగ్భ్రాంతి కొలిపే అందం కోనసీమకే స్వంతం!

అడుగడుగునా నింగిలోకి తొంగిచూసే కొబ్బరి చెట్లూ —

చెట్టు చెట్టునా ఆ దేవతల్ని హలో అని పిలిచి పులకరించే కర్పూర కేళీ గెలలూ—

ఈ కోనసీమలో కూర్చునే ఆ విశ్వకవి జాతీయ గీతం రాశారా అనిపిస్తుంది.. ఎటుచూసినా సస్య శ్యామలాం.. సుజలాం.. సుఫలాం.. మలయజ శీతలాం...

గోదావరి శాఖలు ఇటు గౌతమి నుంచి అటు వశిష్ఠను కలుపుతూ సన్నగా పరుచుకున్న తారురోడ్డు — ఆ రోడ్డు పొడవునా ఒక ప్రక్క జనావాసాలు — రెండో ప్రక్క పంట కాలువ.

ఆ కాలువకు అటు ప్రక్క బళ్ళు పోవడానిక్కి వీలైనంత వెడల్పు గట్టు— ఎత్తుగా. ఆ గట్టు దాటితే వశిష్ఠ!

ఆ గట్టు మీదుగా నడుస్తూ పోతోంటే — యిటు కాలువ, అటు నది! కుడి ఎడమల కమనీయ దృశ్యాలు! మనసు నిండగా కనుల పండుగ!

ఆ రంగు రంగుల డాబా లక్ష్మీపతిగారిది. ప్రక్క గ్రామంలో ఆయనకు పదెకరాల మాగాణీ ఉంది. అక్కడ ఎకరం ఖరీదు రెండు లక్షలు పైమాటే! అందువల్ల లక్ష్మీపతి నిజంగా లక్షలకు పతి! లక్ష్మీపతి!

వాళ్ళబ్బాయి మధు, అమ్మాయి మల్లిక కాలేజీలో చదువుతున్నారు. వాళ్ళింటికి ఎదురుగా పంటకాలువ మీద సన్నని ఒంతెన ఒకటుంది. దాని మీదుగా కాలువ దాటి గట్టు మీదకు వెళ్ళొచ్చు.

పిట్టగోడ మీద నుంచి లేచి కూనిరాగం తీస్తూ పచార్లు చేస్తూ వశిష్ఠ వైపు చూసింది మల్లిక.

పది మైళ్ళ దూరాన పుణ్యక్షేత్రం వద్ద సాగర సంగమానికి పరుగులు తీస్తున్న ఆ నది నీళ్ళు సాధారణంగా స్వచ్ఛంగా స్ఫటికంలాగ వుంటాయి. సముద్రం ఆటుపోటుల కనుగుణంగా, అవి కొన్నాళ్ళు ఉప్పగా, మరికొన్నాళ్ళు తియ్య తియ్యగా వుంటాయి! కానీ వర్షాకాలంలో మాత్రం చిక్కని టీ రంగులో వుంటాయి ఆ నీళ్ళు!

ఇప్పుడా నదిని చూస్తోంటే — స్వర్గంలో టీ తయారుచేసి దేవతలు సముద్రుడివారికి ఆ టీని వశిష్ఠ ద్వారా పంపుతున్నట్లు అనిపించింది మల్లికకు!

అస్తమిస్తున్న సూర్యుడు ఆకాశంలో పెద్ద నారింజ పండులాగ వేలాడుతున్నాడు! ఆ నారింజపండు చుట్టూ గోల్డ్‌స్పాట్, లిమ్కా, కిస్మత్ మడుగుల్లాగ రంగు రంగుల మేఘాలు వ్యాపించి వున్నాయి. నదికి ఆ ఒడ్డున దూరంగా ఉన్న లంకల్లోని కొబ్బరి చెట్లు — చిత్రకారుని కుంచె విదిలింపు వల్ల ఏర్పడిన రంగుల మచ్చల్లాగ కనిపిస్తున్నాయి.

మల్లిక దృష్టి క్రమంగా గట్టు మీదుగా వంతెన మీదకు మళ్ళింది.

ఆ చూపు కోసమే ఎదురుచూస్తూ వంతెన మీద నిల్చున్న అనంత్ — చెయ్యి ఊపాడు.

ఆమె నవ్వింది! ఆకాశం కిలకిలమంది. నందివర్ధనాలు జలజలా కురిసాయి. అనంత్ హృదయం కువకువలాడింది.

ఆ అదృష్టం చాలనుకున్నాడు కాబోలు — వెనుదిరిగి, వంతెన దిగి గట్టు మీదుగా మెల్లగా నడక సాగించాడు అనంత్.

ఆమె చూపులు తనని వెంబడిస్తున్నట్టు అతనికి తెలుస్తూనే ఉంది. కాదు, కాదు, వెంబడించడం కాదు! ఆమె చూపులే తనని నడిపిస్తున్నాయి!

ఆ భావం ఎంతో థ్రిల్‌గా అనిపించింది. పులకరింతగా ఉంది. పరవశంగా ఉంది! పరుగులు తీయాలనిపించింది! పిల్లిమొగ్గలు వేయాలనిపించింది! కానీ పరవశాన్ని అదుపుచేసుకున్నాడు.

వెనక్కి తిరిగి ఆమె వైపు మళ్ళీ చూడాలనిపించింది. గట్టు మీదకు రమ్మని సైగ చేయాలనిపించింది. కానీ ఆ కోరికనూ అదుపుచేసుకున్నాడు.

తను సైగ చేయడం వాళ్ళన్న చూస్తే కొంప మునుగుతుంది. తర్వాత తనకిక ఆ చూపులు కూడా దక్కవు!

కాలువ వైపు కాక, నదివైపు గట్టు దిగి నీటి అంచున కూర్చుని ఆకాశం వైపు చూశాడు అనంత్.

ఇంతవరకూ ఎర్రగా మిలమిల మెరిసిన నారింజ పండుని ఆకాశం మింగేసింది. ఆ ఎరుపు మాత్రం

ప్రఫుల్లచంద్ర

అంతటా పరుచుకుంది. ఆ ఎరుపు చూడడం ఇష్టం లేనివాడిలాగ దృష్టి మరల్చుకున్నాడు అనంత్.

మధు, మల్లిక చదువుతున్న కాలేజీలోనే అనంత్ బియస్సీ చదువుతున్నాడు.

కాలేజీ లైబ్రరీలోనో, వెయిటింగ్ రూం నుంచి క్లాస్ రూంకి వెళుతూనో రోజూ అతనికి మల్లిక కనిపించేది.

ఆ తర్వాత కళ్ళ భాష...

అటు తర్వాత చీటీలు... క్రమంగా —

ఒకరి నొకరు చూడకుండా ఉండలేని పరిస్థితి దాపురించింది!

కానీ — యిప్పుడు కాలేజీ లేదు — సమ్మె!

ఆ సమ్మెకు కారణం — ప్రభుత్వం హడావుడిగా ప్రవేశపెట్టిన రిజర్వేషన్‌ల హెచ్చింపు!

ఆ ఉత్తరువు అనంత్ కిష్టం! మధుకి కష్టం!

రిజర్వేషన్‌ల హెచ్చింపుకు వ్యతిరేకంగా మధు వర్గం సమ్మె చేయిస్తోంది. అనంత్ వర్గం మొదట్లో ప్రతిఘటించినా — విద్యార్థుల మధ్య వైషమ్యం తగదని కొంత, బలం చాలక కొంత — వెనక్కి తగ్గింది. కానీ ఆ జీవో ధర్మమా అని రెండు వర్గాల మధ్యా నిప్పు పడింది... రాజుకుంటోంది.

ఏ సౌభాగ్యవతి జడ పువ్వో నదిలో పడి గిరగిరా సుడులు తిరుగుతూ కొట్టుకు వస్తోంది.

అనంత్ ఆలోచనలు కూడా అలాగే సుడులు తిరుగుతున్నాయి. అతని హృదయం అల్లకల్లోలంగా ఉంది. భవిష్యత్తు అగమ్యగోచరంగా ఉంది.

ఇంట్లో ఆర్థిక సమస్యలు!

తొందరగా డిగ్రీ పూర్తిచేసి ఉద్యోగం వెదుక్కోవాలి.

సమ్మె ఎంత కాలం కొనసాగుతుందో! పరీక్ష లెప్పుడవుతాయో! డిగ్రీ ఎప్పుడు చేతికొస్తుందో!

ఆ మాత్రం రిజర్వేషన్ లేకపోతే ఉద్యోగం దొరకడం మాటలా! తమ యిష్టాలకు వ్యతిరేకంగా, తమ

తరువాయి 12వ

ప్రకృతి సహజంగానే అందమైనది. అందునా కోనసీమ లాంటి చోటయితే ఆ అద్భుత సౌందర్యం మనిషిని పరవశింప చేస్తుంది. అలాగే మనిషి ప్రకృతి కూడా మామూలుగా అయితే మంచిదే. కొన్ని సందర్భాలలోనే అది క్రూరమైనది. అయినప్పుడు ప్రకృతి ప్రశాంతంగా వున్నప్పుడు తాను వికృతంగానూ, ప్రకృతి ప్రళయ రూపంలో వున్నప్పుడు తాను ప్రణయ రూపంతోనూ వుండే మానవ ప్రకృతికి అర్థమేమిటో?

ప్రయోజనాలకు భంగం కలిగే రీతిలో సమ్మె జరుగుతోంది. వీళ్ళు వాళ్ళని తిడుతున్నారు. వాళ్ళు వీళ్ళని కొడుతున్నారు.

ఘర్షణలూ.. వైషమ్యాలూ...

సమ్మె సుదీర్ఘ కాలం కొనసాగరాదనీ, ఫలానా తేదీ నాటికి విరమించకపోతే తాము కాలేజీకి వెళ్తామని ఒక వర్గం —

'మీరు కాలేజీకి ఎలా వెళ్తారో మూస్తాం' అని మరో వర్గం —

పరిస్థితి ఉద్రిక్తంగా ఉంది...

ఆ ఆలోచనలు అనంత్‌కి ఉపశమనం కలిగించలేదు. వాటికి కామా పెట్టి, మల్లిక గురించి ఆలోచించడం మొదలుపెట్టాడు.

రంగుల కలలాంటి భవనంలో మల్లిక నివాసం!

చెదరిన కలలాంటి పూరిపాకలో తన నివాసం!

అంతస్తుల అంతరమే కాదు, కులాల అడ్డుగోడలు— యిదిగో యిప్పుడు సమ్మె వల్ల వైషమ్యాలు!

ఆమె తనకు దక్కేనా?

తనది పేరాశ! పేదవాడి ఆశ పెదవికి చేటు!




మల్లిక గురించి ఆలోచనలూ అతనికి మన శ్శాంతి నివ్వలేదు.

వశిష్ఠ మీదకు దృష్టి మరల్చి... ఉలిక్కిపడ్డాడు!

ఆగస్టు నెలలో వశిష్ఠకు ఉరవడీ, పరవడీ మామూలే. కానీ యిప్పడీ ఉరవడిలో ఏదో ఉన్మాదం! పరవడిలో ఏదో పగ! నదీ గర్భంలో నిద్రిస్తున్న భయంకర అంధకాసురు డెవడో హఠాత్తుగా మేల్కొని ఆవులిస్తున్నట్టు అనిపించింది అనంత్‌కి.

ఉప్పెన రాదు కదా!

ఎప్పుడో ఇరవై ఏళ్ళ క్రితం వచ్చిన ఉప్పెన గురించి అమ్మ చెబుతూ ఉండేది. ఆ బీభత్సం తలచుకొని అతని హృదయం ఝుల్లుమంది.

* * *

గంట గంటకూ — నీటి మట్టం పెరుగుతోంది.

పెరుగుతున్న నీటి మట్టం చూట్టానికి జనం తండోపతండాలుగా గట్టు మీద తిరుగుతూ గత వరదల విశేషాలు ఉత్సాహంగా చెప్పుకుంటున్నారు. ఈసారి ఉప్పెన రాదన్న ధీమా కాబోలు!

రాజుపాలెం నడిబొడ్డులో నావల రేవు ఉంది. అటువేపున్న లంకల్లోకి వెళ్ళాలన్నా, సమీప నగరం పాలకొల్లు వెళ్ళాలన్నా ఆ రేవులోనే నావ ఎక్కాలి. గట్టు దిగి నావ వద్దకు వెళ్ళడాన్కి మెట్లదారి — ఆ దారి ప్రక్కనే చిన్న ఆలయం ఉన్నాయి. దాని గోడ మీద వివిధ సంవత్సరాల్లో వరద మట్టాలు సూచించే గీతలున్నాయి.

చూస్తుండగానే వశిష్ఠ బుసలుకొడుతూ మెట్లెక్కి ఆలయంలో ప్రవేశించి వేంకటేశ్వరస్వామి పాదాలను తాకింది. క్రమక్రమంగా పాత వరద గీతలు ఒక్కొక్కటే దాటుతూ స్వామివారి నడుము వరకూ నీరు వచ్చేసింది. గట్టుతో పోటీపడి దోబూచులాడుతోంది. నగర ప్రవేశం ఎప్పుడెప్పుడా అని తహతహలాడిపోతోంది — టిక్కట్ లేకుండా సినిమా హాలులోకి దూకే అదను కోసం నక్కి నక్కి చూస్తున్న ప్రేక్షకుడిలాగ!

మంది తోసుకొస్తే ఒక్క గేట్ కీపర్ ఏమీ చేయలేడు ప్రక్కకి తప్పుకొని దారి వదలడం తప్ప!

అలాగే ఉంది గట్టు పరిస్థితి!

అప్పుడూ —

గట్టున నిలచి వేడుక చూస్తున్న జనం నోళ్ళు మూతపడ్డాయి. ఉప్పెన... ఉప్పెన... అని గుండెల్లో సన్నని రొద ప్రారంభం అయింది. అందరి మనసులో మాట అదే అయినా ఆ మాటను బయటకు ఉచ్చరించడానికి ఎవరికీ ధైర్యం చాలడం లేదు.

గట్టు మీద నుండే ఆపద మొక్కులవాడికి మొక్కులు మొదలుపెట్టారు.

సాయంత్రం ఆరు..

సూర్యుడు అస్తమించాడు. ఆకాశం అంతా ఎరుపు పరుచుకుంది. ఆ ఎరుపు రాబోయే ప్రమాదాన్ని హెచ్చరిస్తున్నట్లుంది!

అప్పుడు అధికారులలో చలనం కలిగింది. హడావుడిగా గట్టు పొడవునా వెదుళ్ళు పాతి, ట్యూబులైట్లు తగిలించారు.

నీటి మట్టం స్తంభించింది కాని జనానికి ఊరట కలగలేదు. పొంచి చూస్తున్న రెండు ప్రమాదాలు వారిని కలవరపెడుతున్నాయి.

నీరు స్తంభిస్తే గట్టు నానిపోయి గండి పడుతుంది. అర్ధరాత్రి గండి పడితే అంతా అల్లకల్లోలమే.. అకటా వికటమే.

మరో ప్రమాదం — తీరం పొడవునా గట్టు ఒకే ఎత్తులో లేదు. లోతట్టు గ్రామాలవారు తమ గ్రామాలు ముంపుకి గురికాకుండా ఎగువ తట్టున గట్టు తెగగొట్టవచ్చు. అలా జరిగితే మొదట మునిగిపోయేది రాజుపాలెమే. ఇరవై ఏళ్ళ క్రితం విద్రోహ చర్య వల్లనే రాజుపాలెం మునిగిపోయింది. ఈ రాత్రి కూడా ఆ సంఘటనే పునరావృత్తం కావచ్చు.

అందరి గుండెల్లూ బితుకు బితుకు మంటున్నాయి. ఏమీ పాలుపోక ముఖాలు చూసుకున్నారు. అన్ని ముఖాలలోనూ ఆరాటమే! క్రమంగా ఆ ముఖాలలో భయం పలచబడింది. ఏదో కర్తవ్యం చిక్కబడుతోంది. ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురుచూస్తూ కూర్చునే సమయం కాదు.

వారి హృదయాల్లో బాధ్యత మేల్కొని — మతం, గితం, కులం, గిలంలను పారద్రోలింది. చెయ్యీ చెయ్యీ చేర్చారు. భుజం భుజం కలిపారు. రాత్రంతా గట్టుకి కాపలా కాయాలని నిర్ణయించుకున్నారు.

వాళ్ళక్కడ గట్టు మీద గస్తీ తిరుగుతోంటే రాజుపాలెంలో నిశ్చింతగా నిద్రిస్తున్న ప్రజలు —

అర్ధరాత్రి ఫెళఫెళార్భాటాలు విని ఉలిక్కిపడి లేచారు.

కరెంట్ లేదు...

చిమ్మచీకటి... భోరున వర్షం... అది వర్షమో, గండి పడిందో అర్థంకాక ప్రజలు భీతావహులై పోయారు.

గండి పడలేదుగాని... కుంభవృష్టి!... నిర్దయగా, పైశాచికంగా..మిన్నూ మన్నూ ఏకం చేస్తూ..

గట్టు కాపలా కాస్తున్న యువజనం కకావికలై తల కాపు కోసం పరుగులు తీశారు. అటు వశిష్ఠ.. యిటు వర్షం.. ఆపై పొంచివున్న విద్రోహ ప్రమాదం!

ప్రకృతి సహకరిస్తేనే మానవుని మనుగడ! లేకపోతే గడగడ! ప్రకృతి అలిగిన వేళనే మానవుని అల్పత్వం, బలహీనత బయటపడేది! అప్పుడే దేవుడు జ్ఞాపకం వస్తాడు.

భగవంతుడా, రక్షించు.. రచ్చించు.. అని శతకోటి మౌన ప్రార్థనలు!

ఆ ప్రార్థనల్ని భగవంతుడు విన్నాడో ఏమో — కుండపోతగా కురిసిన వర్షం గంటన్నరకు ఆగింది.

యువకులంతా మళ్ళీ గట్టుమీదకు పరుగులు తీశారు. ఎవరిదో డైనమో తెచ్చి బిగించారు. ట్యూబులైట్లు వెలిగించారు.

బృందాలుగా విడిపోయి గట్టు పరీక్షకు బయలుదేరారు.

వర్షం వల్ల గట్టు బాగా నానిపోయి బురద బురదగా తయారైంది. ఆ బురదలోనే వారి అడుగులు కదులు

తరువాయి 13వ పేజీలో

తున్నాయి.

కొందరు భయం భయంగా ఆగిపోయారు. మిగిలిన వాళ్ళు అక్కడకు పరుగున వచ్చారు. అందరి గుండెలూ ఒకే ఝల్లుమన్నాయి.

లక్ష్మీపతిగారి డాబాకు ఎగువగా పది గజాల పొడవునా గట్టు పెళ్ళలు పెళ్ళలుగా విరిగి పడిపోతున్నది! ఏ క్షణంలోనైనా గండి పడవచ్చు! అందరి ఆలోచనలూ స్తంభించిపోయాయి. హృదయసీమల్లో భేతాళ స్వరాలు! భీతావహ సుడిగుండాలు!

ఇప్పుడేం చేయాలి? ఏం చేయాలి?

రెండు నెలలు ముందు నుంచి రాళ్ళు, సిమెంట్, ఇసుక స్టాకులో సిద్ధంగా వుంచుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలయితే వున్నాయి గాని ఆ రాళ్ళు, సిమెంట్, ఇసుక ఎవరి ఇళ్లు కట్టడానికి ఉపయోగ పడ్డాయో పైనం లేదు. గట్టుని అప్రమత్తంగా కాపాడి ప్రజల్ని రక్షించవలసిన ఉద్యోగులు ఎక్కడికి పోయారో పత్తా లేదు. అవన్నీ ఆలోచించే సమయం కాదు.

రక్షణ బాధ్యతను తన భుజ స్కంధాలపై వేసుకుంది యువత. ఫలానా గ్రామంలో ఇసుక వుంది - అన్నారెవరో. వెంటనే ఐదు ట్రాక్టర్లలో జనం బయలుదేరారు. ఆ ట్రాక్టర్లు ఎవరివి? ఆయిల్ ఖర్చు ఎవరు భరిస్తారు? అన్న మీమాంస కలగనే లేదు.

వర్తకులు ఖాళీ సంచులు, పురికొస తెచ్చారు.

ఇసుక వచ్చింది.

ఇసుకను సంచుల్లోకి ఎక్కించడం, మూతి కట్టడం, వాటిని మోసుకుపోయి - మట్టి పెళ్లలు విరిగిపడుతున్న చోట పడవేయడం-

అదృశ్య కంట్రాక్టర్ ఎవరో ఆదేశించినట్లు తాము చేయవలసిన పని ముందే నిర్దేశించబడినట్లు ప్రజలు చకచకా పనిలో ప్రవేశించారు.

పుస్తకాలు మోయడం కూడా నామోషీగా భావించి చేతులూపుకుంటూ కాలేజీకి వెళ్లే విద్యార్థులిప్పుడు ఇసుక బస్తాలు మోస్తున్నారు! రెండు రోజుల క్రితమే రిజర్వేషన్ హెచ్చింపుకి వ్యతిరేకంగా 'ప్రతిభకు ఫలితం ఇదే' అంటూ రోడ్లు తుడిచి, బూట్‌పాలిష్ చేసి, బస్టాండులో సామాన్లు మోసి నిరసన తెలియజేసిన విద్యార్థులే ఇప్పుడు రాళ్లు మోస్తున్నారు!

ఇది నిరసన కాదు! బాధ్యత!! కర్తవ్యం!!!

''ప్రతిభ మీ కులాలకే స్వంతం కాదు, మాలోనూ వున్నారు ప్రతిభావంతులు!'' అంటూ రెండు రోజుల క్రితం ఆ వర్గాన్ని ఎదిరించి సవాలు చేసిన యువకులు ఇప్పుడు వాళ్లతోనే చేతులు కలిపి బాధ్యతలో పాలు పంచుకుంటున్నారు.

వందలు వందలు కాళ్లే పరుగులు తీస్తున్నాయి. వందల కొద్దీ చేతులు బస్తాలు నడిపిస్తున్నాయి. వందల మనసులు ఏకాగ్రమై ఒకే ఒక మహత్కార్యంలో నిమగ్నమై యున్నాయి.

అదొక అపూర్వ దృశ్యం! అనూహ్య ఐకమత్యం! భిన్నత్వంలో ఏకత్వం!

కానీ... వాళ్లెంతగా ప్రయత్నిస్తున్నా... వేస్తున్న కొద్దీ ఇసుక బస్తాలు కొట్టుకుపోతున్నాయి. గట్టు పెళ్లలు విరిగిపడిపోతూనే వున్నాయి. బురదలో కాళ్లు జారిపోతుంటే గట్టుమీద నిలబడడమే కష్టం అయిపోతున్నది.

హఠాత్తుగా వాళ్లొక నిజాన్ని గ్రహించారు. తమ ప్రయత్నం వ్యర్థం అని! మహా అయితే ఒక గంట. అంతే! ఈలోగా గండి పడడం ఖాయం!

విషాద వదనాలతో గట్టు దిగి రోడ్డు మీదకు వచ్చేశారందరూ.

ఆ వార్త దావానం లాగ గ్రామంలో వ్యాపించింది. భయం... భయం... దిక్కుతోచని అయోమయం...

ఏడుస్తూ వీథుల్లో పరుగులు మొదలు పెట్టారు కొందరు. ఆ ఏడుపు విని వశిష్ఠ వెనకంజ వేస్తుందని కాబోలు!

సామాను మూటలు కట్టి లక్ష్మీపతిగారి డాబా మీదకు చేరుకుంటున్నారు కొందరు.

స్వంత ఇల్లు వదిలి రానని కొందరు భైరాయిస్తే, 'చస్తావ్ పదపద' అని ఇంకొందరూ... ప్రమాదం ముంచుకొస్తున్నప్పుడు కూడా వాదోపవాదాలూ, తర్జన భర్జనలూ... పిల్లల ఏడుపూ... పెద్దల పెడబొబ్బలూ...

భయం - కలరా లాగ వ్యాపిస్తోంది.

అక్కడ గట్టు వద్ద యువజనంలో ఇంకా ఆశ చావలేదు. ఆలోచిస్తున్నారు. ఏం చేయాలి? ఎలా?

''సిమ్మెంట్!'' హఠాత్తుగా ఎవరో అరిచారు.

నిరాశా నిస్పృహలతో అచేతనమైన యువజనం హఠాత్తుగా జాగృతం అయింది. స్తంభించిన వాతావరణం ఒక్కసారిగా మేల్కొంది.

సిమ్మెంట్ గొడౌన్ వైపు ట్రాక్టర్లు పరుగులు తీశాయి. ఆ గొడౌన్ తలుపులు మూసి వున్నాయి. కాపలా వాడిని పక్కకు నెట్టేసి తాళం బద్దలు కొట్టి సిమ్మెంట్ బస్తాలు స్వాధీనం చేసుకున్నారు.

సిమ్మెంట్ ఇసుక కలిపి సంచులలో పోసేది కొందరు మూతులు కట్టేది కొందరు - వాటిని అందుకుని గట్టుకు చేర్చేది కొందరు - పెళ్లలూడినచోట ఆ బస్తాలను పడవేసేది కొందరు.

ఆనాడు సముద్రానికి సేతువు నిర్మించిన రామభక్త వానరముల మాదిరి - అందరూ ఒకటిగా పని చేసి, నిలబడి గట్టుని నిలబెట్టారు.

తూరుపు తెలతెలవారుతూ వుండగా అందరి హృదయాలూ కిలకిలలాడాయి. ఉదయిస్తున్న సూర్యునిలాగ అందరి ముఖాలూ వెలిగిపోయాయి. గండం గడిచింది. హమ్మయ్య!

అదే సమయంలో నాగుల్లంక, పోలవరం, విజ్జేశ్వరం లలో గండ్లు పడడంతో నీరు అటువైపు పోయి, రాజుపాలెంకి ప్రమాదం తప్పింది.

కాని చుట్టు ప్రక్కల గ్రామాల్లోకి వరద నీరు చొచ్చుకు వచ్చింది. గుడిశలు కొట్టుకుపోయాయి. పంటలు నాశనం, ఆస్తులు వినాశనం! రోడ్లు ధ్వంసం.

ఇళ్లలోకి నీరు ప్రవేశించడంతో ప్రజలు ఇంటి కప్పుల మీదకు ఎగబాకి ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కు బిక్కుమంటున్నారు. కొందరైతే చెట్లు ఎక్కి కూర్చున్నారు.

ఇంక సహాయ కార్యక్రమాలు...

రాజుపాలెంలో కమ్యూనిటీ కిచెన్ ప్రారంభం అయింది. విరాళాలు, ఆహార పదర్థాలూ సేకరించడం, పులిహోర తయారుచేయడం, ప్యాకెట్లుకట్టడం, వాటిని నావల్లో తీసుకువెళ్లి జలదిగ్బంధం అయిన ప్రజలకు పంచడం - అదీ కార్యక్రమం. నిండు నదిలో పడవ ప్రయాణం ప్రమాదం. అందుకని లక్ష్మీపతిగారి అబ్బాయి మధు విరాళాలు సేకరించే బృందంలో చేరాడు. ప్యాకెట్లు పంపకంలో అనంత్...

చుట్టూ ఉత్సాహంగా సహాయ కార్యక్రమాలు సాగుతోంటే ఇంట్లో గోళ్లు గిల్లుకుంటూ కూర్చోలేక విద్యార్థినులు కూడా కార్యరంగంలోకి దూకారు.

పడవనిండా పులిహోరా ప్యాకెట్లు మధ్య అనంత్, ప్రక్కన మల్లిక!

చేయవలసినంత బీభత్సం చేసేసి నంగనాచిలాగ గంభీరంగా ప్రవహిస్తోంది వశిష్ఠ.

అటు ఊగి ఇటు ఒరిగిపోయి ఏ క్షణాన మునిగిపోతోందో తెలియరాని పడవలో — అనంత్. ప్రక్కన మల్లిక. ఆమెకెంతో తమకంగా వుంది! థ్రిల్‌గా వుంది! ఉద్వేగంగా వుంది. తమ జీవిత నావ కూడా ఇలాగే అనంత దూర తీరాలకు సాగిపోవాలని తపన.

మల్లిక మదిలో మల్లెల మాలలూగుతున్నాయి. అనంత్ సన్నిధికి చేర్చినవరద వశిష్ఠకు మనసారా కృతజ్ఞతలు చెప్పుకుంది.

రెండు రోజులు ఆ పులిహోరానే పరమాన్నంలాగ స్వీకరించిన వరద బాధితులు మూడో రోజు-

''రోజూ పులిహోరా యేనా? స్వీట్లు పట్టుకు రండి! కూరలు కావాలి! ఆవకాయ లేదూ?'' అని అడగడం ప్రారంభించారు.

మల్లికకు నవ్వు వచ్చేది.

వశిష్ఠ ఎవరి కెంత ఖేదం కలిగించినా అనంత్ మల్లికలకు మోదమే కలిగించింది. వారి చెయ్యీ చెయ్యీ కలిసింది. మనసులు మరింత చేరువ అయ్యాయి. ఊసులు మోసులయాయి. ఇంటికి వెళ్లాక కమ్మని కలర్ కలలు ఎక్కువైనాయి!

అయితే వాళ్ల ఊసులూ, ఊహలూ - గాలి మోసుకు పోయి లక్ష్మీపతి చెవిలో పోసి గుండెలో మంట రాజేసింది. మరో రెండు రోజులు గడిచాక ప్రభుత్వం పంపిన హెలికాప్టర్లు రంగంలోకి దూకి ఆహారపు పొట్లాలు జార విడవడం ప్రారంభించాయి.

పడవల్లో వెళ్లి పొట్లాలు పంచడం ఆగిపోయింది. అనంత్ మల్లికలకు చూపులు కరువయాయి.

వారం రోజులు గడిచాక ప్రాణాపాయం తప్పి, మచ్చలు మిగిలిన రోగిలాగ తయారైంది కోనసీమ!

వరద బీభత్స వార్తలు వెనకబడ్డాయి. కాని మరో సంచలన వార్త ఉప్పెనలాగ రాజుపాలెంని ముంచేసింది!

వశిష్ఠలో ఒక శవం!...... అనంత్!

''కాలు జారి నదిలో పడ్డాడు'' అన్నారు కొందరు.

''హత్య'' అన్నారు మరి కొందరు.

వాదోపవాదాలూ.. ఆవేశాలూ... ఆగ్రహాలూ... చివరకు మిగిలింది కంఠశోష... రోదన...!

ఆ సంచలనం సద్దుమణిగాక-

వశిష్ఠలో మరో శవం! ... మల్లిక!!

''కాలు జారి పడింది'' అన్నారు కొందరు.

''కాదు, 'కాలు జారింది' అందుకే పడింది'' అన్నారు మరి కొందరు గుంభనగా!

''ఆత్మహత్య'' అన్నారు అభిజ్ఞులు.

• • •

ప్రకృతి భయపెట్టినప్పుడు కులం, మతం, హోదా మరచిపోయి అంతా ఒక్కటై మనుషులవుతారు. ఆ ప్రమాదం దాటగానే మనిషి, మనిషి వేరు! ఒకరికొకరు శత్రువు! వీళ్ల ఐక్యంగా వుండాలంటే ప్రకృతి బీభత్సాలూ యుద్ధాలూ అవసరం కాబోలు! ఛీ! ఏం మనుషులు వీళ్లు!'' అనుకుంది వశిష్ఠ గంభీరంగా సాగిపోతూ. ●

పోలీసుని చూస్తున్న ఇద్దరు పిల్లల సంభాషణ:
''ఆయన కూడా మనలాగే బెల్టుల లాగు వేసుకున్నాడురోయ్''
''భలేవాడివిరా! ఆయనకు మాత్రం లాగు జారిపోదేవిట్రా!''

—ఎన్.ఎస్.ఆర్



పొన్నూరు

R.K. VIDEO DUB

PAL • NTSC • SECAM

PROFESSIONAL QUALITY CONVERSION OF VIDEO CASSETTE THROUGH:

**DIGITAL SYSTEM**

PAL to NTSC, NTSC to PAL, SECAM to NTSC, VHS, BETA, U-MATIC (3/4")

ASK FOR BELANI

**R.K. VIDEO DUB, INC.**

60-15 ROOSEVELT AVE., WOODSIDE, N.Y. 11377

(718) 639-2881 • (1-800) 851-8514

We have made it more convenient for you now. Just drop off your tape at SAM & RAJ in Jackson Heights. We will collect it, convert it and leave it at SAM & RAJ for you to pick up.



DIGITAL COMPUTERIZED MACHINE

ASK FOR LILU **SAM AND RAJ (718) 803-1013**

WE DO VIDEO COVERAGE OF WEDDINGS

$35 — ½ Hour (min. 3 Hrs.)

***SPECIAL OFFER***

**GET $5 OFF**

Regular Price of $39.95 per tape up to 3 hours

WITH THIS COUPON

(Limit 1 coupon per conversion. Offer expires 7/31/88.)

EXTRA COPY $15 ONLY



## LAKSHMI PALACE

HOUSE OF QUALITY PRODUCTS

103 ROUTE 46 WEST, FAIRFIELD, NJ 07006

NEAR THE PARKING LOT OF DISCOUNT LIQUOR

- ★ SAREES
- ★ GROCERIES
- ★ COSTUME JEWELREY & SEMI-PRECIOUS STONES
- ★ 110 / 220 VOLTS SMALL APPLIANCES

VIDEO MOVIE RENTAL IN HINDI, TELUGU, TAMIL, MALAYALAM, KANNADA, PUNJABI, GUJRATI & BENGALI

VIDEO RENTAL OF MOVIES BY MAIL

24 kt GOLD BARS, BANGLES, COINS & CHAINS

STORE HOURS: WEEKDAYS 5 - 8 P.M., SAT. 12 - 6 P.M.

SUN. 12 - 5 P.M

(201) 227-3564



## Livingston Pediatrics

(Limited to infants, children & adolescents)

RAMALAKSHMI YERRAMILLI M.D.

*****************************************

VISIT OUR NEW OFFICE IN EAST BRUNSWICK, NJ

*****************************************

BY APPOINTMENT

| | |
|---|---|
| 345 LIVINGSTON AVE.<br>NEW BRUNSIWCK<br>NJ 08901 | 85 BRUNSWICK WOOD DR.<br>EAST BRUNSWICK<br>NJ 08816 |
| (201) 246-7171 | (201) 238-6644 |

WEEKEND AND EVENING HOURS AVAILABLE



# KAMALA ENTERPRISES

## INDIAN GROCERY STORE

(ROUTE 27)

251 FRENCH STREET

NEW BRUNSWICK, N.J.

08901

(201) 246-8262

Y.S. MURTHY

*Full line of Indo-Pak & West Indies Grocery
*Jewelry (Semi-Precious Stones, Crystals etc.
*Sarees, *Video Movies, Telugu, Tamil, Hindi, Malayalam, English - Rent from $1.00 a day
*Fresh Vegetables every week including

$$ CHECK SALE PRICES ON SELECTED ITEMS $$

**OPEN SEVEN DAYS A WEEK**

RAIN OR SHINE

STORE HOURS:

8:00 A.M. TO 8:30 P.M.




నేను అదృష్టవంతురాల్ని

అది నా అభిప్రాయంకాదు

ప్రక్కింటి విశాలాక్షి అభిప్రాయం... ఎదురింటి వెంకటలక్ష్మి అభిప్రాయం. అటుప్రక్క సౌందర్య అభిప్రాయం... ఇటువైపు శంకరి అభిప్రాయం. బాబాయి అభిప్రాయం — పిన్ని అభిప్రాయం — నాన్న అభిప్రాయం... అంతెందుకు? అమ్మ అభిప్రాయం కూడా అదే.

నేను అదృష్ట వంతురాల్ని.

అది — నా అభిప్రాయం మాత్రం కాదు.

అలాగని నేను దురదృష్టవంతురాలినా?... కాదే... మరి??? మధ్యాహ్నం భోజనం ముగించి కిటికీ దగ్గరికెళదామని బయలుదేరాను. ఫోన్ మ్రోగింది ఇంతలో.

"హలో" రిసీవర్ చెవికాన్చుకుని అన్నాను.

"హలో దీప్తి... నేను".

నేను అనుకున్న వ్యక్తే... వారే...

"హలో..."

"ఏం చేస్తున్నావ్?"

"ఇప్పుడే భోజనం చేశాను."

"వ్... ఒకటయ్యింది టైం... ఇంత ఆలస్యంగానా?"

"మీ లంచ్ అయిందా?"

"అయింది..."

"ఏం చేస్తున్నారాఫీసులో...?"

"పనేమీ లేదు. నీ గురించే ఆలోచిస్తున్నాను. ఆ... అన్నట్టు సాయంత్రం ఇంటికొస్తాను త్వరగా... రెడీగా వుండు. పిక్చర్‌కి వెళదాం."

"... ..."

"మాట్లాడవేం?"

"అలాగే..."

"ఒ.కే.... బై దెన్..." ముద్దు పెట్టుకున్నా రాయన ఫోన్‌లో.

అప్రయత్నంగా నేనూ చేశానాపని.

నెమ్మదిగా ఫోన్ పెట్టేసి నా ఫేవరైట్ కిటికీ చేరుకున్నాను.

మేడమీది గదిలోంచి ఆ కిటికీ గుండా చూస్తూ కూర్చోవడం నాకో అలవాటైపోయింది.

బహుశ ప్రకృతిని ఆస్వాదిస్తూ, ప్రకృతిలో ఒకటిగా కలిసి కరిగి నరిగిపోవాలనే విపరీతమైన ఆకాంక్ష నాలో అంతర్లీనంగా ప్రబలి వుండడమే దీనికి కారణమేమో...

ఎంత ప్రేమ ఆయనకి నేనంటే??? నాకు చిన్న ముల్లు గుచ్చుకుంటే ఆయన హృదయాన్ని ఎవరో పిండేసినట్టు గిలగిలలాడి పోతారు...

అబ్బ.... నువ్వెంత అదృష్టవంతురాలివే దీప్తి! మీ ఆయన నీ కొంగు వదలడేం?...

ప్చ్ — కానీ...

పెద్ద పబ్లిక్ సెక్టార్ కంపెనీలో ఓ డివిజన్‌కి జనరల్ మేనేజర్ ఆయన...

డబ్బుకి కొరతలేదు.

పెద్ద బంగళా కట్టుకున్నారు ఎంతో అందంగా ప్లాన్ చేసుకుని రెండంతస్థులు. విశాలమైన లాన్... చెట్లు... చల్లటి వాతావరణం... ప్రతి గదిలోనూ ఎ.సి., సౌకర్యం అనే మాటకి అర్థమైన ప్రతి వస్తువూ నిండివున్న ఇల్లు అది. పైగా నా అభిరుచులకి తగినట్టుగా గోడలకి రంగులూ, పెయింటింగులూ, రికార్డ్ ప్లేయరూ, దాదాపు వంద వరకూ క్లాసికల్, పాప్, లైట్ ఎల్.పి.లూ, తను కోరిన ప్రతి పుస్తకమూ, వి.సి.ఆర్., ఓ నలభై అద్భుతమైన కళాఖండాలు వున్న వి.సి.పి. లైబ్రరీ, మూడు అల్మైరాల నిండా దాదాపు రెండు వందల చీరలూ, రకరకాల దుస్తులూ, పిలిస్తే పలికే నౌకర్లిద్దరూ, ఓ వంట మనిషీ... ఓహ్...

'అదృష్టమంటే నీదేనే దీప్తి... నీకోసం తాజ్ మహల్‌ని పెకిలించి తెచ్చేట్టున్నాడు మీ ఆయన.'

నేను అదృష్టవంతురాల్నా?

అదృష్టానికి కొలత డబ్బా?

అదృష్టానికి కొలత భర్త ప్రేమా?

ఇవి రెండే అయితే నేను అదృష్టవంతురాలనే.

కానీ...

నా స్వతంత్రానికెన్నడూ ఆయన ఆధిక్యత అడ్డురాలేదు. అసలెప్పుడూ నా స్వతంత్రాన్ని ప్రశ్నించ లేదాయన. నా ఇష్టానుసారం నేను ఎక్కడికైనా వెళ్ళవచ్చు. ఎప్పుడైనా ఏమైనా చేయవచ్చు.

"ఎందుకిలా చేశావు?" అన్న ప్రశ్న బహుశ ఆయన తన జీవితంలోంచి తుడిపేసుకుని వుంటారు.

నాకు తెలిసి ఎవరూ లేరు... ఇలా భార్యకి ఇంతలా స్వతంత్రం కల్పించిన వారు. ఒకవేళ వున్నా అది చాలామటుకు నటనే అవడం తెలుసునాకు. ఈయన మాత్రం అందుకు పూర్తిగా విరుద్ధం. పదిమంది ఎదుట కొంతవరకు నాపైన తన అధికారాన్ని ఉపయోగించినా ఎప్పుడూ మానసికంగా నాకు పూర్తి స్వాతంత్ర్యాన్నిచ్చారాయన.

నిజమే...

ఇదే అదృష్టమైతే నిస్సందేహంగా నా అంత అదృష్టవంతురాలీ ప్రపంచంలో లేదు.

కానీ...

ఆయన చాలా అందంగా వుంటారు... సుమారు ఆరడుగుల పొడుగు, ఎత్తుకు తగ్గలావు, అచ్చు రొమాంటిక్ రచనలో హీరోలా.

నా అందం చాలా మందికి పిచ్చెక్కించేదే అయినా ఆయన ముందు బలాదూరే కావచ్చనిపిస్తూంటుంది నాకు.

కారులో ఠీవిగా ఆయన వెడుతుంటే రెండు కళ్ళూ చాలవు చూడడానికి.

సిగరెట్ కాల్చడాయన—

డ్రింక్స్ పేర్లే తెలియవసలు—

పేకాట జోలికి వెళ్ళరు—

జూదాలంటే అసహ్యం—

సరే... ఇక స్త్రీ వ్యసనమా — అది ఔటాఫ్ క్వశ్చన్.

నేనే సర్వస్వం ఆయనకి.

ఇది చాలు అదృష్టానికి.

కాని... ఇది చాలా అదృష్టానికి?

నిజమే... పిల్లల్లేరనే కొరత వుండేది. కాని అదిప్పుడు లేదు. తన అక్కయ్య కొడుకుని నా కోరిక మీద తెచ్చి నా కప్పగించారాయన. వాడి ఆలనా పాలనా చూస్తూ వాడి తప్పటడుగులూ ముద్దుమాటలూ వింటూంటే లోకం గుర్తుండని నాకు ఇక పిల్లల కొరతేం వుంటుంది? ఎంతైనా కన్న ప్రేమ కన్నా పెంచిన ప్రేమ గొప్పది కదా!

నాకేం తక్కువ? నేను చాలా అదృష్ట వంతురాలిని... ఇది నా అభిప్రాయం కాదు సుమా...

నాకింకా గుర్తుంది.

"ఈ అమ్మాయి జాతకం బహు గొప్పది" అని జ్యోతిష్కులు నా తల్లిదండ్రులతో చెప్పిన మరుక్షణం నుండీ నా జీవితం నాకింకా గుర్తుంది.

"నాన్నా... నాకు..." అని నేనింకా వాక్యం పూర్తి చేసేలోపలే నాకు కావలసింది ఎదురుగా వుండేది.

'రాజకుమారి' అనే పదానికి నిర్వచనం నా జీవితం.

ఒక్కదాన్నే కూతుర్ని.

సుఖంలోనే పుట్టాను... సుఖంలోనే పెరిగాను... ఇప్పుడు...

కాలేజీ చదువుతూండగా పరిచయమయ్యింది ఫణితో-అదే-ఆయనతో.

ఎప్పుడూ ముభావంగా, తన చదువు, తన పని, తన ధోరణే అన్నట్టుండేవాడు. ప్రేమలేఖలు రాయడమంటే నాకు తెలుసు. కారణం ఆ రోజుల్లో నా పేరిట వచ్చిన వందలాది ఉత్తరాలే.

కాని-ఫణి గురించిన నా ఆలోచన ప్రేమ అనే దారిలోకి మళ్ళుతుందనే నిజం నాకు తెలిసి, ఆయనకి నా ఆలోచన చెప్పాలనే అవసరం కనిపించే క్షణానికి నా మెదడు మొద్దుబారింది.

ఎంత ప్రయత్నించినా ఓ ఉత్తరంలోని కనీసం రెండు వాక్యాలు కూడా రాయలేకపోయాను.

పోనీ నాకొచ్చిన ఉత్తరాల్లోని వాక్యాలే తిరిగి రాద్దామా. అంటే ఏ ఒక్కటీగానీ, అన్నీ కలిపిగాని నాలోని అనుభూతిలో కనీసం వెయ్యోవంతు వివరించలేవనిపించింది.

చివరికి ధైర్యం చేసి ముందు మాటల్లో చెప్పేద్దామని నిర్ణయించుకున్నాను.

ఓ రోజు క్లాసు అయ్యాక బయట లాన్‌లో కూర్చొని వున్న ఆయన దగ్గరికి వెళ్ళి ప్రక్కనే కూర్చున్నాను.

తనకి దగ్గరగా ఓ యువతి వచ్చి కూర్చుందనిగాని, ఆమె తననే చూస్తుందనిగాని, అసలు తాను కాలేజీ లాన్‌లో కూర్చొని వున్నాననిగాని, అసలు బాహ్య ప్రపంచమొకటి ఏడ్చిందనిగాని తెలిసినట్టు లేదా మనిషికి.

చేతిలోని లా పుస్తకంలో తల దూర్చేసి అతి నిష్ఠతో శ్రద్ధగా చదివేస్తున్నాడాయన.

చిన్నగా దగ్గాను.

కదలిక లేదు.

గొంతు సర్దుకున్నాను.

అబ్బే... చలనం లేదు.

ఏవిటీ మనిషి...?

సరే-ఎంతసేపలానే వుంటాడో చూద్దామని నేనూ అలాగే కూర్చున్నాను.

అలా దాదాపు గంట కూర్చున్నాక పుస్తకంలోంచి తలఎత్తాడు.

నన్ను చూసి క్షణం ఆశ్చర్యపోయాడు.

తడబడ్డాడు నేనాయన్నే తదేకంగా చూస్తూండడంతో.

''హలో'' అన్నాడు.

లేచాను నేను.

''హలో... అయిందా చదవడం? మీ తపస్సులో ఒకవేళ మిన్ను విరిగి మీదపడితే తెలీదనీ, అలా జరిగే పక్షం నేను మీకా విషయం తెలియజేయాలనీ కూర్చున్నానిక్కడ.''

ముందు అర్థం కాలేదాయనకి నేను చెప్పింది.

అర్థం కాగానే చిన్నగా నవ్వాడు.

''మిన్ను మీ మీద కూడా పడేది ఈ లోగా...'' అన్నాడు.

''ఫరవాలేదు... ఒక్కదాన్నే కాదుగా'' అన్నాను.

''అంటే?'' అర్థం కాలేదతనికి.

''అంటే... ఐ లవ్ యూ'' అనేసి చరచరా వెళ్ళిపోయాను అక్కణ్ణుంచి.

మర్నాడు తిరిగి లాన్‌లో ఫణి కనిపించాడు. చెట్టు కానుకొని నిలబడి ఏదో చదువుతున్నాడు.

నేరుగా దగ్గరికెళ్ళాను.

''హలో...''

తలెత్తి చూసి ''హలో'' అని తిరిగి చదువుకో సాగాడు.

''కోపమొచ్చిందా?''

తలెత్తాడు. ''దేనికి?''

''నిన్న అలా అబ్‌రప్ట్‌గా అలా అన్నందుకు.''

కొన్ని క్షణాలాలోచించాడు. తరువాత అన్నాడు ''ఓహో! అదా? లేదే...''

''సరే పోనివ్వండి. దానికి సమాధానం ఏమీ ఇవ్వరా?''

తిరిగి కాసేపు అర్థం కానట్టు చూశాడు. చివరికి అతని కళ్ళలో గుర్తింపు కనిపించింది...

''ఓ... అదా?... అదీ... ఆ... ఐ టూ లవ్ యూ'' అన్నాడు.

నా ఆనందం రెండు క్షణాలకన్నా ఆగలేదు. ఎందుకంటే తిరిగి, ''ఐ లవ్ ఎ ప్రివిలేజ్'' అని వెళ్ళిపోయాడు.

తరువాత దాదాపు సంవత్సరం పట్టింది నాకతనికి నా ప్రేమ ఇదీ అని అర్థమయ్యేలా చెప్పడానికి.

''ఓ... నేనసలా ఏంగిల్ నుంచి ఎప్పుడూ ఆలోచించలేదు దీప్తీ... అసలు నా జీవితంలో పెళ్ళి, సంసారం, ఇలాంటి లైను గురించిన ఆలోచన నాకెప్పుడూ రాలేదు'' అన్నాడు చివరికి.

ఆయన కళ్ళల్లో నాకు క్లియర్‌గా కనిపించింది నిజంగా అసలు స్త్రీ, వివాహం, సంసారం అనే ఆలోచన ఆ హృదయానికి కనీసం వేయి మైళ్ళ దూరం నుంచైనా ప్రయాణించలేదని.

ఆ బాధ్యత కూడా నేనే తీసుకున్నాను.

నా ప్రేమలో కరిగిపోయాడాయన.

నా చేతిలో మారిపోయాడాయన.

ఆయన జీవితానికి నేనో వసంతం అయ్యాను.

మా ఇద్దరి కులాలు వేరు. అయితే కులం నాలాంటి ఓ 'రాకుమారికి', 'అదృష్టవంతురాలికి' అడ్డంకి కాదు కదా?

అమ్మ సణగలేదు.

నాన్న హూంకరించలేదు.

వంశం, మర్యాద, మట్టి కలవడం లాంటి పదాలు మా ఇంటి గోడల మధ్య ప్రతిధ్వనించలేదు.

వివాహం జరిగిపోయింది మాకు.

మంచి ఉద్యోగంలో స్థిరపడిపోయారాయన అప్పటికి.

''మా దీప్తి చాలా అదృష్టవంతురాలే... అందగాడు''

''ఆస్తికి ఆస్తి, మంచి ఉద్యోగం, అందం - ఇంకేం కావాలండీ ఓ ఆడదానికి?''

''కోరిన వరుడు దొరికాడు, అత్తా ఆడపడుచులు లేని ఇల్లు...''

ఇలా... ఇలా... ఇలా... ఎవరికి తోచిన విధంగా వారు అదృష్టానికి నిర్వచనం చెప్పారానాడు.

కాని... అసలు నిర్వచనం ఏవిటి? అదృష్టం ఏవిటి?

మళ్ళీ ఫోన్ మ్రోగింది.

''హల్లో...''

''హలో... మిసెస్ దీప్తితో మాట్లాడాలండీ'' అవతల గొంతు మిసెస్ రాధికారాయ్‌ది.

''హలో మిసెస్ రాధికా... దీప్తి హియర్''

''హౌ ఆర్యూ మేడమ్? హౌ ఈజ్ మిస్టర్ ఫణి? హౌ ఈజ్ బబ్లూ...?''

''ఫైన్... సే... వాట్ న్యూస్?''

''మరేమీ లేదు. క్లబ్ డొనేషన్ సంగతి మీ వారిని అడుగుతానన్నారు? అదే...''

''ఇంకా అడగలేదు... ఈ రోజు...''

''మీకేమిటి మేడం? మీరు తలుచుకుంటే ఆయన కాదంటారా ఏవిటి? రేపు ఫోన్ చేయనా?''

''సరే...''

''మిసెస్ దీప్తీ... చాలాసార్లు మీకు చెప్పిందే అయినా మళ్ళీ ఓ మాట చెప్పాలనుంది''

''చెప్పండి''

''యూ ఆర్ వెరీ లక్కీ'' అవతల ఫోన్ డిస్కనెక్ట్ అయింది. మళ్ళీ అదే...

లక్కీ...

అదృష్టవంతురాలివి...

నిజంగానా?... నిజంగానే...

కాని...

లేచి, వెళ్ళి మొహం కడుకున్నాను.

సమయం నాలుగయింది.

ఏ క్షణమైనా ఆయన రావచ్చు.

డ్రెస్ మార్చుకుని రెడీ అయ్యాను...

సినిమా థియేటర్ చేరే సరికి అయిదున్నరయింది. టికెట్లు తీసుకొనే వచ్చారాయన ఇంటికి.

సినిమా హాల్లో కూర్చున్నానన్నమాటే గాని నా మనసు మనసులో లేదు.

చాలా కాలం తరువాత నాలో ఎందుకింత సంఘర్షణ ఈ రోజు? నాలో అంతరాంతరాలలో దాగి వున్న, ఎప్పుడో పూర్తిగా చంపేసుకొన్న వాంఛ తిరిగి తలెత్తిందా? శరీరం నా మనసుని అధిగమిస్తోందా?

నో... అలా జరగడానికి వీల్లేదు.

ఇంటికి చేరేసరికి రాత్రి పదయింది.

భోజనం బయటే చేయడంతో నేరుగా పడకకుపక్రమించారాయన.

బెడ్ చేరాను నేను.

నాలో ఆరకుండా, కందిరీగల్లా, హోరుమని, భయంకర ఆలోచనల సముద్రం...

''దీప్తీ...'' ఆప్యాయంగా పిలిచారాయన.

''...''

''ఏవిటి దీప్తీ అదోలా వున్నావు?''

అంతే... నాలోని కన్ఫ్యూజన్ ఒక్కసారిగా కన్నీటి ప్రవాహంగా పెల్లుబికింది.

ఆయన గుండె మీద తల ఆన్చి వెక్కి వెక్కి ఏడ్చేశాను. చాలాసేపు నా తల నిమురుతూండి పోయారాయన. తరువాత గొంతు విప్పారు...

ఆయన గొంతులో నుండి వస్తున్న ఒక్కో మాటా నా మెదడు లోని ఒక్కో ఆలోచనా పొరనీ చీల్చి నన్ను నేరుగా, సూటిగా ప్రశాంతత వైపుకి లాక్కెళ్ళ సాగింది.

''దీప్తీ... ఐ అండర్‌స్టాండ్... నీ స్థితిని నేనర్థం చేసుకోగలను... నువ్వెంతటి గొప్పదానివో చెప్పడానికి నా దగ్గర భాష లేదు. కాని... కాని... నేనేం చెయ్యను దీప్తీ... మన పెళ్ళయ్యే వరకూ విషయం నాకూ తెలీదు. ఆ విషయం నీకూ తెలుసు... నిన్ను నేను మోసం చేశానని నన్ను నిందించి, ఆనాడే నాకు నీవు దూరమైపోయి వుండవలసింది. కాని... నువ్వలా చెయ్యలేదు. ప్రపంచంలోని ఏ భర్తలోనూ ఏ భార్యా ఎదురు చూడని, ఏ భార్యా ఒప్పుకోలేని, దారుణమైన లోటును నాలో నీవు ఎంత నిండు హృదయంతో అంగీకరించావో నేను మర్చిపోలేను దీప్తీ...

దీప్తీ... ఆ రోజు నాకింకా గుర్తుంది. డాక్టర్ దగ్గర మన పెళ్ళైన మొదటి మూడ్రోజుల నరకానికి కారణం నేను తెలుసుకొని వచ్చి నీతో ఎలా చెప్పాలా అని తల్లడిల్లిన రోజు... నీ ఒడిలోకి తీసుకొని నా తల నిమురుతూ నువ్వు అమ్మవైన రోజు... అమ్మను నిన్ను నేను చేయలేననే నిజాన్ని... ఓహ్...

విషయం తెలిశాక నీ రియాక్షన్, గత సంవత్సరాలలో నీవు, నేనూ గడిపిన జీవితం, నేను... నేను... నేనెంతటి అదృష్టవంతుణ్ణి దీప్తీ....

ఒక నపుంసకుడిలోని మానసిక లోతుల అందాల్ని మాత్రం స్వంతం చేసుకొని, శరీరం ఒక ట్రాష్ అని తీసిపారేసిన నువ్వు- ఎంత దురదృష్టవంతురాలివి దీప్తీ.

తరువాయి 17వ పేజీలో

అప్పుడే ఆఫీసునుంచి వచ్చి స్కూటర్ దిగి అలుపు తీర్చుకుంటున్నాను. మా శ్రీవారి తరఫు కరత్ పరుగెత్తుకుంటూ వచ్చి ఏదో చెప్పాలని ప్రయత్నం చేస్తున్నాడు. కాని వాడి ఆరాటం పరుగువేగం ఆ మాటల్ని స్పష్టంగా తెలియనివ్వటంలేదు. ఇది గమనించిన మా శ్రీమతి విచారించిందేమంటే మా ఎదురింట్లో అద్దెకుంటున్న వెంకన్న అనే విద్యార్థిని పోలీసులు పట్టుకుపోయి తీవ్రంగా కొడుతున్నారని.

వెంకన్న యం.ఎ.ఫైనలియర్ స్టూడెంటు. ఉదయం పూట దినపత్రికలు వేస్తూ చిల్లర ఖర్చుకు సంపాదించుకుంటూ కుటుంబానికి సహాయపడుతుంటాడు. మా వీధిలో ఎవరయినా తల్లిదండ్రులు తమ పిల్లల్ని మందలించాల్సివస్తే వెంకన్నను ఆదర్శంగా తీసుకుంటారు. అటువంటి విద్యార్థిని పోలీసులు పట్టుకెళ్ళారంటే ఉండబట్టలేక స్థానిక సబ్ ఇన్‌స్పెక్టర్‌గారితో కాస్త పరిచయం ఉన్న వాణ్ణి గనుక పోలీస్ స్టేషన్‌కెళ్ళాను విడిపించడానికి.

ఇన్‌స్పెక్టర్‌గారికి నమస్కరించి నేను వచ్చిన పని వివరించాను. పిల్లవాడు ఉత్తముడనీ. నేను జామీనుపడుతూ వదలిపెట్టమని కోరాను నేవెళ్ళిన ముహూర్తబలమో. వెంకన్న జాతక మహాత్యమోగాని మొహమాటంగానైనా అంగీకరించాడు. "చూడండి సార్; మంచివాడంటున్నారు. ఎన్నడూ రానివారు ఈ రోజు స్టేషన్‌కొచ్చారు కాబట్టి వదిలేస్తున్నాం సార్! కానీ వీణ్ణో కంట కనిపెట్టి ఉండండి. చాలా డేంజరస్‌గా మారే అవకాశముంది ఎం ఏ స్టూడెంటంటున్నారు వీడికిదేం రోగం సార్. రెండు రోజుల్నుంచి లేబర్ కాలనీలోని వాళ్ళెల్ని కల్లు, సారా త్రాగనీయడంలేదు. ఎవడైనా త్రాగనికెడితే వాడికి నీడి బోడినీతులు బోధిస్తూ వీరంతా త్రాగడం మాని దుకాణాలెత్తివేసే పరిస్థితి తేవాలని ప్రచారం. కంట్రాక్టర్లేమో లక్షలు గుమ్మరించి పెట్టాం సార్ దుకాణాలు మూలబడుతున్నాయంటూ మొత్తుకుంటున్నాడు-గోడౌన్లల్లో సిమెంట్ బ్లాక్‌మార్కెట్ చేస్తున్నారంటూ. కిరోసిన్ చాటుగా అమ్ముకుంటున్నారీ చౌక డిపో యజమానులంటూ వీళ్ళ దాడి. నిన్నటికి నిన్న 500 లీటర్ల కిరోసిన్ బ్లాక్ జరుగుతున్నదని పట్టుకుని ప్రజలకు పంచారట.




ఇదేనా సార్ వీళ్ళు చేయాల్సిన పని. ప్రభుత్వం ఉంద. విజిలెన్స్ డిపార్టుమెంటుంది. బుద్ధిగా చదువుకోక బయటి విషయాల్లో తల దూర్చటం మాకు పెద్ద తలనొప్పిగా తయారవడం ఈ మధ్య ఎక్కువైంది..." ఇంకా ఇలాగే సాగుతూంది ఆయన ఉపన్యాసం.

నమస్కారం చెప్పి వెంకన్నను తీసుకుని బయలుదేరాను. ముఖమంతా పాలిపోయింది. పోలీసువాళ్ళ సన్మానం పొందిన వెంకన్న మోకాళ్ళు మోచేతులు ఏమంటున్నాయో చెప్పకనే తెలుస్తోంది-ఏ సమస్యలోకి లోతుగా వెళ్ళడం ఇష్టంలేక చెప్పాను. వెంకన్నా యింకెప్పుడూ యిలాంటి గొడవల్లో తల దూర్చవద్దని.

"రాజ్యాంగంలోని ఆదేశ సూత్రాలకనుగుణంగా బాపూజీ భావనలు నిజం చేయాలనే తపనతో మద్యపానానికి వ్యతిరేకంగా ఉద్యమం ప్రారంభించాం సార్. పండిట్ నెహ్రూ బ్లాక్‌మార్కెటీర్లను విద్యుత్ స్తంభాలకు ఉరితీయాలంటే మేం చేసిన పని ఆ నల్లబజారు సరుకును పది మందికీ పంచడమే సార్. రాజ్యాంగం రాసుకున్నది ఎవరికోసం ఎందుకోసం సార్. ఇది చూస్తుంటే "విడని గొలుసు లంకెలముడి మనిత పేచి రాజ్యాంగం....."అనే మాట నిజమనిపిస్తోంది."

ఇలా సాగుతోంది వెంకన్న ఉపన్యాసం. అమాయకంగా కనపడే వెంకన్న గుండెల్లో ఎంత వేడి. ఎంత వాడి. విడని గొలుసు లంకెల ముడి.... నాలో నేను మననం చేసుకుంటూ స్కూటర్ నడుపుతున్నాను. యింకా యేం అగ్ని పర్వతాలు బద్దలవుతాయోనని.

## మీకు తెలుసా?

* మనుషుల్లో చాలామందికి ఒక పాదం కంటే రెండవ పాదం కాస్త పెద్దదిగా వుంటుంది!
* మన కళ్ళు రోజుకు ఒక లక్షసార్లు కదలికను సాగిస్తూ వుంటాయి- ఒక దృశ్యం మనకు స్పష్టంగా కనిపించడానికి!
* మన శరీరం మొత్తంమీద అతి గట్టి కండరాలు గుండెకు సంబంధించినవి!
* చాలామంది మనుషులు 4 వేల రకాల వాసనలను గుర్తించగలరు. మరింత చురుకుదనం కలిగినవారు మాత్రం 10 వేల రకాల వాసనలను పసిగట్టగలరు!

— కొడిమెల శ్రీరామమూర్తి

ఏమి ఖాళీ —
ముగింపు.

## పాకెట్ స్టోరీ!

బ్రహ్మానందంకి ఆ వేళే ఓ ఐదారు వేలు ముట్టాయి. ఆ డబ్బుతో ఏం చేయాలా అని చాలాసేపు ఆలోచించి చివరికి ఓ టి.వి. కొందామని ఓ షాపుకి బయలుదేరాడు.

షాపు ఓనరు అతనిని ఆహ్వానించి రకరకాల టి.వి.లు చూపసాగాడు. అన్నింటిని పరిశీలించి ఆఖరికి ఓ ఫేమస్ కంపెనీ టి.వి.ని సెలక్టు చేశాడు బ్రహ్మానందం.

ఆ ఓనరు టి.వి.కి ఏంటెన్నా కనెక్షన్ ఇచ్చి ఎంత క్లియర్‌గా వస్తుందో చూపసాగాడు. సరిగ్గా ఆ టైమ్‌లో టి.వి.లో ఊటీ అందాలు చూపిస్తున్నారు.

''చూశారా సార్, ఎంత క్లియర్‌గా వస్తుందో బొమ్మ'' అన్నాడు షాపు ఓనరు.

నిజంగా ఆ దృశ్యాలు చాలా అందంగా వస్తున్నాయి టి.వి.లో.

బ్రహ్మానందం వెంటనే అన్నాడు ఆనందంగా, ''దీన్నిబట్టి నేనేం నిర్ణయించుకున్నానంటే...''

''ఈ టి.వి. కొనెద్దామనే కద్సార్'' అన్నాడు ఆ ఓనరు ఆనందంగా.

''కాదు, ఊటీ వెళ్దామని.''

—సరిదే సుబ్రహ్మణ్యం

దీప్తీ... యూ అన్‌లకీ బేబీ...''

ఆయన హఠాత్తుగా లేచారు.

''దీప్తీ... యూ ఆరిస్టేడ్ అన్‌లక్కీ... కాని ఒకటి దీప్తీ... నీకానాడూ చెప్పాను... ఇప్పుడూ చెబుతున్నాను... ఇది నీకు పంజరం కాదు. నేను నీ యజమానిని కాను. భర్త భార్య కన్నా అధికమనీ, వివాహం జన్మ జన్మల బంధం అనీ చెప్పే మాటలన్నీ ట్రాష్.. యూ ఆర్ ఫ్రీ డార్లింగ్. ఐ నో... కేవలం ఇలా మాట్లాడినంత మాత్రాన నీ దురదృష్టం దూరమైపోదు. విడాకులిచ్చి నీకు పూర్తి ఉపశమనం కలిగిద్దామా అంటే నువ్వు ఒప్పుకోవు. లాభం లేదు దీప్తీ. విడాకులు తీసుకున్న స్త్రీకి సమాజంలో విలువ లేదనే రోజులు పోయాయి. ఈనాటి స్త్రీకి కావలసింది భర్త అండదండలు కాదు, ఆత్మ విశ్వాసం, ధైర్యం, కాస్త గౌరవ. దీప్తీ... ఇప్పటికీ నీకు అవకాశం వుంది. ఆలోచించు. ఎందుకూ పనికారని ఈ జీవిని స్నేహితుడిగా వదిలెయ్యి...''

అంతకుమించి ఆయన ఏమీ మాట్లాడలేదు.

పడుకున్నారు.

ఆయన కుడి చేయి నా చుట్టూ వుంది.

నా తల ఆయన గుండెపైన వుంది.

ఆయన చేయి నా శరీరంలోకి ప్రసరిస్తున్న ప్రేమ తరంగాలు కావూ 'శృంగారమంటే...'?

ఏ మగవాడూ బహిరంగంగా ఒప్పుకోలేని విషయాన్ని నిండు కోర్టులో ఒప్పుకొని నా సుఖం కోసం తాను దిగజారిపోవడానికి సిద్ధమౌతున్నారీయన. అది కాదూ ఏకత్వమంటే?

ఇంతకు మించిన సుఖం ఏ స్త్రీకందగలదీ లోకంలో..

నా మనసు దూది పింజలా తేలికపడింది.

ఆయన గుండె స్పష్టంగా కొట్టుకోవడం వినిపిస్తుంది నా చెవులకి, చెవుల ద్వారా నా మనసుకి...''

''దీ-ప్తి, దీ-ప్తి, దీ-ప్తి'' అని.

నిజం... నిజం... నిజంగానే నిజం...

అదృష్టం ఇదే.

నిజంగా నేను అదృష్టవంతురాల్ని...

ఇది అచ్చంగా నా అభిప్రాయమే.

నిజంగా నా అభిప్రాయమే.

నేను- నిస్సందేహంగా- అదృష్టవంతురాలినే.




• **22 kt. GOLD SETS**

EXCLUSIVELY DESIGNED
With.
- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

**24 kt. GOLD BANGLES,**
- CHAINS, COINS etc.
- PEARLS • CORAL
- JADE • GARNET
- CRYSTALS etc.

• **FASHION JEWELRY SETS**
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

## CORAL & JADE NOVELTY INC.
80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154



# A Message From The Bank Non-Resident Indians Like To Call Their Own....

**Watch Your NRI Deposits In India Grow Fast With Our Highly Competitive Interest Rates!**

EARN:

**Upto 17.92% Per Annum On Your Non-Resident Rupee (NRE) Deposits**
(Yield for a 5-year deposit with reinvestment plan)

**Upto 11.34% Per Annum On Foreign Currency Non-Resident (FCNR) Deposits**
(Yield for a 3-year deposit with reinvestment plan)

Your Deposits Are:

**REPATRIABLE.**
**FREE** of income tax and wealth tax in India.
**FREE** of gift tax for gifts to close relatives.

With our **Personalized Service** we can provide you with details on many more attractive schemes to suit your particular needs. Just contact any of our nearest overseas branches, or one of the 1900 branches in India.

**Current Effective FCNR Rates (In US$)**

| PERIOD | SIMPLE INTEREST | EFFECTIVE ANNUAL YIELD |
|---|---|---|
| 6 Months | 9.50% | 9.50% |
| 1 Year | 9.75% | 9.99% |
| 2 Years | 10.00% | 10.77% |
| 3 Years | 10.00% | 11.34% |

बैंक ऑफ़ इंडिया
(भारत सरकार का उपक्रम)

**Bank of India**
(Government of India Undertaking)

HEAD OFFICE: Express Towers, Nariman Point, Bombay 400021, India
**NEW YORK BRANCH:** 277 Park Avenue, New York, NY 10172 • (212) 753-6100
**SAN FRANCISCO AGENCY:** 555 California Street, Suite #4444, San Francisco, CA 94104 • (415) 956-6326
**WEST INDIES BRANCH:** P.O. Box 694, Grand Cayman, Cayman Islands, West Indies

FOR FDIC INSURED LOCAL DEPOSITS & NON-RESIDENT INDIAN DEPOSITS PLEASE CALL OUR TOLL-FREE NO: **1-800-232-2828**

# SRI RAJA LAKSHMI FOUNDATION

5, SECOND CROSS STREET, T.T.K. ROAD, MADRAS – 600 018.
PHONE: 453138, 451565

**Raja-Lakshmi Award 1990**
**goes to**
**LATA MANGESHKAR**

**Ms. Lata Mangeshkar**, the melody queen of India, has been chosen by **Sri Raja-Lakshmi Foundation** for its **Award 1990.**

A purse of **Rs. 50,000** and **a citation** will be presented to her on November 19, 1990 at a funciton at Madras. In her capacity as the recipient of this Award, **Ms. Lata Mangeshkar** will be invited to the United States, by **the Telugu Fine Arts Society, New Jersey, USA,** to receive **"Dr. K.V.Rao - Dr. Jyothi Rao Award".**

**Ms. LATA MANGESHKAR**, the very name casts the spell. her voice, ageless, vibrant, flexible, haunting expressions and above all enchanting has touched the souls of the people. Her talent is more inherent than hereditary though her father was a singer of great repute. Lata's achievements were so great that they found a place in the **Guinness Book of World Records** for having recorded over **30,000 songs** in **20 Indian Languages** between 1948 and 1984. With no training in esoteric music she emerged as the melody queen of India and she attributed it to her father who was her source of inspiration and gratitude to God for His infinite kindness. This shows her humility.

She was honoured with **Dadasaheb Phalke Award** for the year 1989 and with **"Padmabhushan"** in 1968 by the Govt. of India. She was made a **fellow of Sangeet Natka Academy**. She was also the **Asthana Vidwan** of **Tirumala Tirupati Devasthanams**. She was such an inspiration that the Govt. of Madhya Pradesh had instituted an annula award of rupees one lakh in her name. She won laurels from far and wide for her mellifluous music.

**Raja-Lakshmi Award** is an annual award instituted by **Sri Raja-Lakshmi Foundation, Madras,** in **1979** to promote literature, arts, sciences, humanities and other intellectual pursuits, and to honour distinguished personalities in the fields. The Award is made by the Managing Trustee of the Foundation, P.V. Ramanaiah Raja, a businessman of Madras, in consultation with a panel of advisors. It is announced on August 15, adn rpesented on November 19, at a function every year. The Foundation is a registered body, administered by a Trust.

- P.V. Ramanaiah Raja, Managing Trustee.

## 1990 రాజాలక్ష్మి సారస్వత పురస్కారం: శ్రీ కృష్ణమూర్తి శాస్త్రి

1987లో స్థాపించబడిన రాజాలక్ష్మి సారస్వత పురస్కారం (RS 10,000/-) ప్రముఖ సంస్కృత విద్వాంసులు శ్రీ రమవరపు కృష్ణమూర్తి శాస్త్రి గారికి లభించింది. ఈ సంవత్సరం ఇందుతోపాటు మరో RS 10,000 శ్రీ ఎం.డి.ఎన్. రావు దంపతులు (తె.క.స. ట్రస్టీ, మరియు జీవిత సభ్యులు) తమ మాతాపితలు శ్రీ మిత్తింటి ఆదినారాయణ, శ్రీమతి మిత్తింటి అన్నపూర్ణమ్మ గారల పేరుమీద (MAN-MAP AWARD)ను బహూకరిస్తున్నారు. శ్రీ ఎం.డి.ఎన్. రావుగారికి తె.క.స. అభినందనలను తెలుపుతున్నది.

## 1990 రాజాలక్ష్మి అవార్డు: లతా మంగేష్కర్

1990 రాజాలక్ష్మి అవార్డు ప్రముఖ గాయని లతా మంగేష్కర్‌కు లభించింది. ఎన్నో సంవత్సరములుగా తన మృదు మధుర కంఠంలో ఎంతో మందికి వీనుల విందు సమకూర్చిన లతా మంగేష్కర్‌కు యీ అవార్డు కలికితురాయి. తెలుగు కళాసమితి తమ "కే.వి.రావు - జ్యోతి రావు" అవార్డును బహూకరించుటకు ఈ గ్రహీతను అమెరికా ఆహ్వానిస్తున్నది. ఈ సంవత్సరము "కే.వి.రావు - జ్యోతి రావు అవార్డు ($2,500) పెరగడం పాఠకులకు విదితమే. ఇందులో $2,000 కే.వి.రావు దంపతులు, $500 కొలరాడో స్ప్రింగ్స్‌లోని సోమయాజుల చలపతిరావు దంపతులు విరాళంగా యిస్తున్నారు. ఈ గ్రహీతకు మన జీవిత సభ్యులు డా మొదలి శర్మ, ఇందుశర్మ (Bowie, MD) దంపతులు, GWTCS తరఫున ఇంకొక $500 బహుమానంగా యిస్తున్నారు. తెలుగు కళాసమితి ఈ బహుముఖ గ్రహీతకు అభినందనలను తెలుపుతున్నది.

**Raja-Lakshmi Literary Award**
**to emininet Sanskrit Scholar**
**KRISHNAMURTHY SASTRY**

The **Raja-Lakshmi Literary Award for 1990** goes to eminent Sanskrit Scholar **SIROMANI RAMAVARAPU KRISHNAMURTHY SASTRY.** The award consisting of **Rs. 10,000/-** and a **citation** will be presented to him on November 19, 1990 at a function at Madras.

The recipient of this award will also be receiving another **Rs. 10,000/-** instituted by **Dr. M.D.N. Rao** of **USA** named after his parents **Sri Mithinti Adinarayana** and **Smt. Mithinti Annapoornamma** as **"MAN-MAP AWARD"** along with **RAJA-LAKSHMI LITERARY AWARD.**

Born in 1912, **Sri Krishnamurthy Sastry,** had undergone Gurukulavasam in traditional style. His magnum opus is the translation of **"Krishna Yajurvedam"** into Telugu. At present, he is engaged as a commentator on Krishna Yajurvedam and its various facets under the aegis of **Tirumala Tirupathi Devasthanams.** Besides being an erudite scholar in Sanskrit an Telugu, he has presented many sanskrit plays. for his multi-faceted genius, wide and vast contribution to Literature, **SRI RAJA-LAKSHMI FOUNDATION** has decided to honour him with its **RAJA-LAKSHMI LITERARY AWARD 1990.**

Institute in 1987 on the occasion of the Sixtieth birthday of the Managing Trustee Sri P.V. Ramanaiah Raja, **RAJA-LAKSHMI LITERARY AWARD** was earlier given to **Dr. Ravuri Bharadwaja, Sri Nagabhairava Koteswara Rao** and **Dr. Tirumala Ramachandra.**

- P.V. Ramanaiah Raja, Managing Trustee.

## Wedding Bells:

Our Cultural Trustee, **Srilata Rao** (daughter of our life members of **Mr. Raghunatha Rao** and **Mrs. Ramanamma Yerraguntla**) is married to **Dr. Kiran Shah** on September 1, 1990 at Ukranian Cultural Center, Somerset, NJ in accordance with Hindu Religious Principles and in the presence of a number of our TFAS members and well-wishers. On behalf of our membership, TFAS congratulates the young couple and wish them a happy and prosperous married life.

## వివాహ శుభాభినందనలు:

మన సాంస్కృతిక ట్రస్టీ **శ్రీలత రావు** (మన జీవితసభ్యులు శ్రీ రఘునాథరావు, రమణమ్మ యర్రగుంట్ల దంపతుల పుత్రిక) వివాహం సెప్టెంబరు 1, 1990 న డా॥ కిరణ్ షా తో పలువురి పెద్దల సమక్షములో శాస్త్రోక్తంగ మహా వైభవముగా జరిగింది. తె. క. స నూతన వధూవరులకు శుభాకాంక్షలను తెలుపుచున్నది.

## NEWS

1. August was the month of Silver Wedding Anniversaries of **Dr. Peddapullaiah** and **Smt. Suseela Sannuti of East Brunswick, NJ,** our life member and well wisher and **Dr. Murthy** and **Smt. Bharathi Bhavaraju of Parsippany, NJ,** our President. TFAS congratulates them and wish them many happy returns of the day.

2. A North American Tour proposal under the auspices of TFAS, consisting of **Mr. Gummadi Venkateswara Rao, Mr. J.V. Somayajulu, Mr. Gollapudi Maruthi Rao, Mr. Nageswara Rao** and **Ms. Tulasi** is under plans. They will be presenting a two hour program containing plays, songs, mimicry etc. The tour is tentatively scheduled (provided the proper visas have been obtained for them) to start on September 28, 1990 in Philadelphia and will be visiting many cosmopolitan cities in the United States. The full itinerary will be published in due course. For further information: Dr. K.V. Rao, (718) 886-4647 or Mr. Ajit Temburni, (718) 699-5147

## వార్తలు:

1. ఆగష్టు నెలలో మన జీవిత సభ్యులు : డా. పెద్దపుల్లయ్య, శ్రీమతి సుశీల సన్నుతి, మన అధ్యక్షులు, డా. మూర్తి, శ్రీమతి భారతీ భావరాజు దంపతుల **రజత** వివాహ దినోత్సవ వేడుక సర్వాంగ సుందరంగా జరిగింది. వారికి తె.క.స. శుభాకాంక్షలను తెలుపుచున్నది.

2. శ్రీయుతులు, గుమ్మడి వేంకటేశ్వరరావు, జె. వి. సోమయాజులు, గొల్లపూడి మారుతీ రావు, నాగేశ్వరరావు, కుమారి తులసి బృందం తె.క.స తరఫున ఉత్తర అమెరికా పర్యటం చేయుటకు సన్నాహాలు జరుగుచున్నాయి. వీరు సుమారు రెండు గంటల సేపు నాటిక మొ॥ కార్యక్రమాలను సమర్పిస్తారు. వివరములకు శ్రీ కే.వి.రావు (718) 886-4647; శ్రీ అజిత్ తెంబుర్ని, (718) 699-5147 గార్లను సంప్రదించండి

---

**TFAS Deepaavali Program is tentatively scheduled to be held on Saturday, October 20, 1990 in New Jersey. Further information will be sent to you shortly.**

తెలుగు కళా సమితి దీపావళి
కార్యక్రమము అక్టోబరు 20, 1990
న నిర్వహించుటకు ప్రయత్నములు
జరుగుచున్నవి. వివరములను
త్వరలో తెలుపగలము.

— తె. క. స.

---

### నిరర్థకం

సంధ్యారుణ
సంద్రంలో
మనుగడను
మధించి
రజనీ ముఖాన
వెలిగిన
రాగంతో
రంగరించి
ఒక
నుదుట
దిద్దిన
తిలకమిది.
రాత్రి మహోశిలను
సుందర వుషస్సు
శిల్పంగా
మలచి

తను
మొక్కవోయిన
నెచ్చెలి
చేతనయిది
సంక్షుభిత మానస
సరోవరంలో
భయవిహ్వలమైన
కల్హారపు కాంతియిది
అధూమకమైన
జ్యోతి
నన్వేషిస్తూ
ఎన్నో జన్మల

దవ్వులు
విరామ మెరుగక
గడచిన
ఒక పథికుని
ఫలించని
పయనమిది
ఏ ఓడా ఆగని
రేవు యిది
ఏ నీడా పాలని
తరువు యిది.

—ఫణికుమార్

## FROM THE PRESIDENT

Dear Members/Guests:

The Mid-Summer Festival on Aug. 26 was a success in general. HATCC conducted Vinayaka Pooja with a very attractive idol of Vinayaka and with the help of a very knowledgeable priest. About 200 people attended.

The pooja was followed by stalls - Galaxy Jewelers, Madras Palace, Mannix, Swarna Jewelry, Yemuna Sarees, Viswam Associates, beauty products and beverages. We thank these stalls for their participation even though the attendence was uncertain. We hope they had good business, if not, at least we hope they are now better known for supporting our non-profit cultural organization.

While the stalls were open, we had excellent entertainment. With Usha Raghunath as MC, it began with Bharata Natyam by Harini Kumar and flute by Geeta Viswam. Then we had Bharata Natyam, Kuchipudi, and Kathak intermingled by Ramya Ramnarayan and Sudha Devulapalli. This was followed by light devotional songs by Prabha and Usha Raghunath accompanied by Kalpakam Kottamasu on veena, Chari on synthesizer, and Madhu on tabla. Sapan Polepalli spoke about his efforts relating to youth activities and requested others to take over as he is leaving the area for college. We thank Ramakrishna Chalikonda for the hall arrangements, Kidambi Raghunath for the audio, and Krishna Vemuri for coordination of the stalls.

We are somewhat disappointed with the response for participation in the entertainment program. We thought this program would give an opportunity for a variety of talents (such as skits, western music, and mimicry) to be demonstrated by our members. Instead, we ended up with traditional entertainment which was still excellent and enjoyable.

TFAS cooperated with TLCA in their annual picnic on July 29. We thank Venkata Meka for the picnic arrangements. On the same day, we cooperated with CMANA in the carnatic music program by a Telugu vocalist, Radha Venkatachalam.

Our next program will be the Deepavali celebration on October 20 in Franklin High School. We are working on an Indian cultural and historical exhibit with special emphasis on Andhra Pradesh. The exhibit requires art, photographs, handcrafts etc.. We request interested and talented members to volunteer their efforts to make this event a success.

Murty P. Bhavaraju

## తెలుగు రుబాయీలు

— తిరుమల శ్రీనివాసాచార్య

త్రేతాయుగమున ఋషులకు రాముడు దిక్కు
ద్వాపరాన గోపికలకు కృష్ణుడు దిక్కు
ఈనా డీదేశంలో మన అందరికీ
ఏ పని కావాలన్నా లంచమె దిక్కు.

*

వ్యక్తికంటే సంఘమే ముఖ్యమనీ
దేవునికంటే భక్తుడు ముఖ్యమనీ
చాటినావు యతీశా! రామానుజా!
కులంకంటే మానవతే ముఖ్యమనీ.

*

వేషంతో దేశసేవ చేశాను
నా ఆస్తిని కోట్లకు పెంచేశాను
పిల్లలకూ పెళ్ళానికి ఆస్తిని పంచి
ప్రజలే నా సర్వమనీ వచ్చేశాను.

*

సమానమని అంటాము సర్వపర్వతాలు
జనియిస్తాయా అన్నిట జలపాతాలు ?
అందరినీ నాయకులని జైకొడతాము
ఎందరు చిమ్మేరు త్యాగసంగీతాలు ?

*

పదవిలోన ఉన్నావో దోచుకో
పదిలంగా ఎన్నికలకు దాచుకో
ఇదేనంట ప్రజాసేవ ఈ దేశంలో
తమ్ముడూ! దమ్ముంటే కాచుకో.

*

భక్తిధార ప్రవహించెను మీ హృదయంలో
గానవీణ రవళించెను మీ హృదయంలో
అన్నమయ్యా! త్యాగయ్యా! గోపయ్యా!
కావ్యలతలు కుసుమించెను మీ హృదయంలో.

*

నాకంటే నయమేలే ఈ శిలలు
నిజం చేసుకున్నాయి తమ కలలు
వీణల్లా సరిగమలను వినిపించి
నా ఎదలో లేపె కొత్త అలలు.

*

తరువేమో ఫలాలను అందిస్తుంది
ఝరమేమో జలాలను అందిస్తుంది
భూమాతకు ఈ ఇద్దరు ముద్దుబిడ్డలే
తన ఆస్తిని సమంగా అందిస్తుంది.

విత్తనాలు ఉడుగుతాయి మొక్కలకోసం
కొవ్వొత్తులు కరగుతాయి వెల్గులకోసం
అందరిలో కుష్లందని అదేపనిగ అరవకు
నీ సౌఖ్యం వదులుకో సంఘంకోసం.

*

అక్షరాలు విడిపోతే మాటల మాటేమిటి?
స్వరాలు విడిపోతే సంగీతం మాటేమిటి?
అవయవాలు విడిపోతే దేహం ఉంటుందా
రాష్ట్రాలు విడిపోతే దేశం గతి ఏమిటి?

*

కులమతాల విభేదాలు తగలేస్తాను
వర్ణ వర్గ వివాదాలు తెగగోస్తాను
భాషాద్వేషాల నెట్టి సమభావంతో
పతాకాన్ని గగనానికి ఎగరేస్తాను.

*

చెట్టుకు మట్టికి ఏమిటి సంబంధం?
గువ్వకు గూటికి ఏమిటి సంబంధం?
మాటకు నోటికి ఉండే స్నేహమే
మనకూ దేశానికున్న అనుబంధం.

*

హిమాలయం లేనిదే గంగ ఉన్నదా ?
ఋషిహృదయం లేనిదే కవిత ఉన్నదా ?
త్యాగభరిత వర్ణమాల తెలియనిదే
ప్రజాసేవపాఠానికి అర్థమున్నదా ?

*

మనదేశం ఒక సువర్ణ మందిరం
మానవతా సుధాస్నిగ్ధ సుందరం
మతాలన్ని దివ్వెలుగా వెల్గిన విచట
కాంతులలో నడుద్దాం అందరం.

*

దేశఘోష లేవైనా ఫరవాలేదు
వేషం ఎట్లా ఉన్నా ఫరవాలేదు
రవికిరణంలాంటి కవిత ఉంటే చాలు
తీరుతెన్ను లేవైనా ఫరవాలేదు.

*

దేశంకన్నా ఖండం విశాలం
ఖండంకన్నా పెద్దది భూగోళం
భూగోళం ఖగోళం అన్నిటికన్నా
మంచి మనిషి ఆలోచన విశాలం.

# MADRAS PALACE

## RESTAURANT

NEW JERSEY'S FINEST
AUTHENTIC SOUTH INDIAN
VEGETARIAN CUISINE

**Catering Available for all Occasions**
**Private Party Room Available**

1380 OAK TREE ROAD
NEXT TO GREEN FARMS
ISELIN/NORTH EDISON, N.J.
(201) 283-1515

**MATRIMONIALS:**

**M9006103:** For a visiting programmer, M.Tech, 32 yrs. 5'3", leagally divorced Telugu Brahmin from US PR/CT, Single, Widow or Divorcee girls. Pl.w.r.to the following address.

**M9006113:** For an Arya Vysya physician, 26 yrs. 5'6 1/2", fair & good looking. Presently in USA. from US PR/CT girls. Pl. call brother at (201) 627-8426

**M9009121:** Telugu Dravida parents invite alliance from Tall, good looking, well educated Non-Bharadwajasa Gotra girls fro their son, 28 yrs. 5'11 1/2", finishing Ph.D. in Computer Sciences by Dec. 90 at Cambridge and would be working in US. Please call sister at (516) 331-6562

**F9006143:** For a beautiful Telugu Brahmin girl, 27 yrs. BA with Diploma in Computer Science, Lost husband, has 3 yr. old daughter. Has potential to become US PR. From professional, broad-minded South Indian Brahmin from abroad or India. Pl.w.r.to the following address.

**F9006153:** For an Arya Vysya girl, 25 yrs. fair, slim and good looking from US PR/CT well placed boys, Pl. Call sister at (201) 647-8426

**F9009161:** For A Telugu Brahmin Girl, 38 yrs. 5'4", PR, never married, well educated and employed as a soft ware developer from well settled men. Pl.w.r.t. to Mr. Krishna Gudapati, 112 Lynch Road, Middletown, NJ 07748.

**F9001171:** Suitable immigrant or citizen boy needed for fair, traditional Telugu Girl, 20, in pre-med. Caste no bar. Pl. Contact (415) 956-9757.

****************************

Matrimonial Enquiries & Info. TFAS-MS, 1 Woodlake Dr. Piscataway, NJ 08854. When responding to this address please respond with particulars of the respondent so that we can forward them to the advertiser. **Please note that neither TFAS, Telugu Jyothi nor any of its members are responsible for any consequences resulting out of this column.**

****************************

PR=Permanent Resident
CT=Citizen of US

---

For Members of TFAS, the matrimonial ad will appear for three times only. If they would like us to continue the ad for 3 more times a written request is to be made. For non-members, the ad donation is $5/per insert.

## ఈ వారం కార్టూన్

మీకు నచ్చిన కార్టూన్ తలుచుకొని నవ్వుకోండి!




**and no investment opportunities such as these, for NRIs.**

Bank of Baroda offers you various investment opportunities with HIGH RETURNS and SECURITY.

**FCNR Accounts**

1. Deposit can be kept in currency of your choice i.e. US $, UK £, DM, Jap ¥
2. Deposit will be free from fluctuations in the rate of exchange.

**NRE Accounts**

1. Interest rate up to 13% p.a. for deposits depending upon the period of deposit.
2. Various schemes available to suit individual needs.

• *Loan/Overdraft facility can be availed of • Tax benefits available • No ceiling on investment amount • Deposit/Interest fully repatriable.

Bank of Baroda also offers portfolio management services to enable NRI's to make investments in India.

For further details please contact:

**Bank of Baroda**
(A Government of India Undertaking)
1 Park Avenue, New York, N.Y. 10016 U.S.A. Tel. No. 212-578-4550

*subject to RBI stipulation

### యూనియన్లు

మాకూ వున్నవి
యూనియన్లు ఎన్నిటికో
యూనియన్ అంటూ
లేనిది ఏదైనా వుందేమో!
చెప్పమంటారా?
లేకేం
మేమిక అడుక్కోం
మేమిక దోచుకోం
అనే వాటికే లేవు
యూనియన్లు - సిరా

FLUSHNG, NY.

# Viswam Financial Services

*Thoga Viswam*

826 Inman Avenue
Edison, NJ 08820

201-396-4860
201-530-9312

25 Mechanic Street
Red Bank, NJ 07701

*Our Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer ) quality **Professional, Financial, Investment and Insurance** Services.

We are associated with the **Northwestern Mutual Life** and a large number of other *Quality* Insurance Carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

*Life Insurance
*Insured Savings Plan
*Disability Income Plan
*Children's Education Plan
*Health Insurance Plan
*Visitors' Medical Insurance

**INVESTMENT PRODUCTS**

*Money Market Funds
*Stocks & Bonds
*Mutual Funds
*Zero Coupon Bonds
*C.Ds

**RETIREMENT PLANS**

*IRA and Keogh Plans
*Pension Plan
*Profit Sharing Plan
*401(k) Plan
**Annuities**
*Funding Options*
- Securities and CDs

- **You can call us with complete confidence that you are getting the best.**
- **Our mission is to enhance the overall financial well-being of our clients.**

# The Fastest Way For Your Savings To Grow...

## Earn highest interest

We pay the highest interest rates allowed by law on money deposited in India. No bank can pay higher rates on Foreign Currency Non Resident (FCNR – US dollars or pounds sterling) or Non Resident External (NRE – rupee) accounts.

## Fast, efficient service

You are a valued customer at SBI, not an account number on a computer screen. Our employees give you fast, efficient service with up-to-date account information. Deposit your money in India and get personal banking service with all the benefits of modern banking technology. Our computerized services are spreading in India to continually improve our services for you.

## It's easy to bank with SBI

Open and operate your accounts by mail. Or call us toll free to get current interest and exchange rates, account application forms or for information about your personal banking needs.

## You can benefit by banking with SBI

* No income, wealth or gift tax in India
* Low minimum balances; no service charges to maintain account
* Deposits fully repatriable in dollars
* Loans freely available against fixed deposits
* Earn interest from day of deposit

CALL TOLL-FREE 1-800-227-4309

**STATE BANK OF INDIA** where your money grows fast

**NEW YORK:** 460 PARK AVE. (57TH ST.) NEW YORK, NY 10022 • (212) 735-9600
42-08 MAIN STREET, FLUSHING, NY 11355 • (718) 445-3900
**LOS ANGELES:** 707 WILSHIRE BLVD., SUITE 1995, LOS ANGELES, CA 90017 • (213) 623-725(
**CHICAGO:** 19 LASALLE STREET, SUITE 200, CHICAGO, IL 60603 • (312) 621-1200

# సంక్రమించిన సంపద

షష్టిపూర్తి చేసుకున్నాక, సుఖంగా బతకడానికి విధిలేక చెప్పిన కొన్ని చిన్న చిన్న అబద్ధాలు గుర్తుకొచ్చి బాధపడి, కనీసం పసితనంలో చెప్పిన, తెలుసుకున్న నిజాలైనా నెమరు వేసుకుని, ఆనందించుదామని బుద్ధి పుట్టింది. నా చిన్నతనం గడిపిన ఆ గ్రామంలో ఆ లోగిలీ చూశాక, ఆనాటి పాలపొంగు లాంటి బాలపొంగు నాలో మళ్లీ ప్రవహిస్తుందేమో? ఒకప్పుడు అక్కడ మా సర్వస్వం వుండేది. ఇప్పుడు అక్కడ మాదీ అన్నది ఓ గడ్డిపూచ లేదు. ఆ నిరాకారంలో ఏదైనా ఒక ఆకారం చూసి, ఏదో వుపదేశం, సందేశమో పొందుతా నన్న ఆశ నన్ను అక్కడకు లాక్కెళ్ళింది.

తీరా వెళ్లి చూస్తే, ఆ లోగిలీ ఆ చుట్టూ పరిసరాలు, నా మనసులో ముద్రించుకున్నట్టు లేవు. ఒకప్పుడు పచ్చగా, నిండుగా, నిటారుగా, గట్టిగా వున్న ఆ లోగిలీ ఇప్పుడు ఒక సుద్దముక్కతో గీసిన బొమ్మలా, కాలం రాపిడికి చెరిగిపోయింది. కాలం పోతుంది. మాట నిలుస్తుందన్నారు పెద్దలు. నాకు పూర్వం వున్న నా వాళ్లలో ఆ నిలిచిన నీతి మాటను విందామనే, సర్వనాశనం అయిపోయిన ఆ లోగిలిలో గాలిస్తున్నాను. ఆ గాలింపులో ఆనాటి సువాసనల నిండిన గాలితో వూపిరిపీల్చుకోవడం వలన కామోసు అప్పటి నా వాళ్లంతా నా కళ్లకు కట్టుతున్నారు. అందులో... ఇదిగో ఇక్కడే యీ కూలిన చిన్న వరండా చివరనున్న అరుగుమీద కూర్చొని తొంబయ్యోపడిలో వున్న మా తాతమ్మ ముదర కొబ్బరి చెక్కకు చెక్క నమిలేసేది. అప్పటికే ఆమె కుడి నడుం క్రింది ఎముక విరిగి అతుక్కున్నా కాస్త కుడివేపు వంగి నడుస్తుండేది. ఒక భూకామందుకు ఒకే కూతురుగా పుట్టింది. తండ్రి చంద్రయ్య ఇనుప కడ్డీలాంటి ఎముకల బలం, తల్లి గౌరమ్మ సున్నితమైన కండల పొందిక స్వంతం చేసుకుని పెరిగింది. ఈ నల్లని ఆడది తెల్లని ఆదినారాయణను ఇల్లరికం మొగుడ్ని చేసుకుంది. నలుగురి కొడుకులు పుట్టారు. ఒకరికి మించినవాళ్లు ఒకరు. ఎత్తులోనూ సత్తువలోనూ తల్లికి తీసిపోలేదు.

ఆవిడ యిచ్చిన వేపపుల్లతో, ఆమెలా పళ్లుతోముకుని వుంటే, యిప్పుడు ఆవిడలా కొబ్బరి చెక్కలు నమలగలిగి వుండేవాడినేమో? పళ్లపొడికి పోయి పళ్లు వేగంగా జార్చుకున్నాననిపిస్తోంది. జుత్తుకొండిగా వున్నా, తెలుపుకన్నా నలుపుగా వున్నట్లే కనిపించేది. ఆ అరుగుమీదే కూర్చొని కర్ర దువ్వెనతో దువ్వుకుంటూ మల్లె మొగ్గల్లా వున్న ఆ పళ్లవరసతో నవ్వుతూ మాట్లాడేది. ముడతలుపడ్డ శరీరం కూడా నిగనిగలాడుతూ నిత్యం కాళ్లు కదలడానికి వూరిమీద పడేది. చేతులాడటానికి చేట పుచ్చుకుని దంచిన ధాన్యం చెరుగుతుండేది. ఆవిడ రాసిన కొబ్బరినూనె కాదని, వాసన నూనెలకు దిగి జుత్తంతా పండించుకున్నాను. కొత్త బట్టతలను తెచ్చుకున్నాను. నడక తగ్గించి పొట్ట పెంచుకున్నాను. కుడి చెయ్యికే పని యిచ్చి, ఎడమచెయ్యి వాత నొప్పులకు అప్పచెప్పాను.

ఆ రోజుల్లో నవీన నాగరికత మీద మోజుతో అది నకిలీ నాగరికత అనుకోలేదు. ఇలా తాతమ్మను వెక్కిరించి తప్పించుకుని, యీనాడు తాతమ్మ తలపులతో ఆమెకు క్షమాపణ చెప్పుకోడానికి తప్పులు చేసిన ముదిమనుమడిగా వచ్చాననిపించింది. ఇదిగో యీ వాయవ్యమూల ఒక గది వుండేది. ఇప్పుడు తుప్పలమయం. ఆ తుప్పల మధ్య ఒకే ఒక బొప్పాయిచెట్టు. ఏ పిట్ట

## దాహం

దాహం ... దాహం ...
ఎటు చూసినా దాహం
శ్రమజీవికి వుండే దాహం
దప్పి[illegible] తీరని దాహం
వ్యాపారికి వుండే దాహం
సంపదనిచ్చే ధన దాహం
త్రాగుబోతుకుండే దాహం
మత్తు దిగని సారా దాహం
తిరుగుబోతు కుండే దాహం
కామవాంఛకు కళ్ళు కానని దాహం
దోపిడీదారుకుండే దాహం
దొంగతనపు సొమ్ము దాహం
పొగరుబోతుకుండే దాహం
దౌర్జన్యపు గూండా దాహం
ఖూనీకోరుకుండే దాహం
పచ్చి రక్తం త్రాగే దాహం
రాజకీయ నాయకుని దాహం
పదవీ కాంక్షల దాహం

— నన్నపనేని రాజకుమారి

పట్టుపరుపు మెత్తదనంలో దూది, స్పాంజి వుంటే, కరుకు మట్టి పొరల్లో జీవన మాధుర్యాల జలలున్నాయి. పట్టణ పరిష్వంగంలో మత్తు వుంటే, గాలి వానలు సయ్యాటలాడే గ్రామం వాడిలో గమ్మత్తు వుంది. కుదుపులేని అదుపు తప్పిన జీవితం కన్నా కదిపే కుదిపే అదుపుతప్పని జీవితంలోనే వుంది సహజ చైతన్యం.



బలివాడ కాంతారావు

మిగతా 27వ పేజీలో

# నిప్పుల విహారి

## 'బరితెగించిన ఆడది' 'నోటి దురుసు పిల్ల'

### అవును. ఇవే బిరుదులు

న్యాయం అన్యాయం మీరే చెప్పండి. అంటే అన్నానని యాగీ చేస్తారు గానీ, నా మాట యదార్థం అవునా, కాదా? మాట్లాడితే చాలు - కందిరీగలు కుట్టినట్లు మొహం చెందుకుంటారు; నాలుకలు చింముకుంటారు. అయినా నేనేమన్నాననీ? ఎనిమిది మందిని కని పడేస్తిరి, ఇక చాల్లే తల్లీ, తండ్రీ - అన్నాను. తప్పా? మోడల్ దంపతుల్లా పన్నెండు మందిని కని క్రికెట్ టీమ్‌ని తయారుచేయాలిట.

మొదటి ఆరూ - అడవిలో మామలు!

పున్నామ నరకంట. ఏం పాడో పచ్చి బద్దలో. దాన్ని తప్పించుకోవాలనే తపనలో మీరంతా వచ్చారని నో కుంటి సాకు కూసేవాడు అప్పట్లో. నోరు విప్పితే చాలు నారాయణమూర్తి అవతారమెత్తాడు. వాడో లచ్చాయి ఇవ్వాళ! ఇంకా పదో నెల నెధవ. ఈ లచ్చాయి పుటకలకి చావు తప్పి కన్ను లొట్టపోయింది- మా బంగారు తల్లికి. ఇవ్వాళెలా వుందనీ ఆవిడ? - గొంగళిపురుగు పట్టిన చెట్టుకు కాచిన ఎండు ములక్కాడలా వుంది. ఆమె అసలు ఎలా వుండేదో తెలుసా?

వెంకటరత్నమాంబగా వుండేది. అప్పుడామె హేమంత పున్నమిలో పూచిన నందివర్ధనంలా వుండేది. ఆ తర్వాత రత్నమాంబ అయింది. అప్పుడు ఆవిడ - వర్షాకాలంలో బూరుగు చెట్టులా వుండేది. ఆ తర్వాత్ర ర్వాత వెంకమ్మ అయిపోయింది. నాకు ఆశ్చర్యం వేసేది. రత్నమాంబ తర్వాత రత్న అన్నా కాకుండా - నరాసరి వెంకమ్మ ఎలా అయిందా అని! అంతే మరి. సంతానం ముందుకు క్యూ కదుతుంటే, ఆమె పేరు వెనక్కి వెనక్కి నడిచింది. మొదట్లోనండీ - ఆమెకి నాలుగు పేటల చంద్రహారం, వడ్డాణం, కడియాలూ వుండేవి. నాకు గుర్తే. పెళ్ళిళ్ళకీ, పేరంటాలకీ వెళ్లేటప్పుడు నాకూ నో గొలుసు వేసేది. అన్నీ కరిమింగిన వెలగపండులా అయిపోయినై.

ఇవ్వాళ ఇదిగో - దీపపు సెమ్మెలా! పసుపు తాదుతో మిగిలింది. ఇవాళ ఇదిగో - వెలిసిపోయిన వర్ణ చిత్రంలా వుంది!

ఆషాఢ సముద్రాల్లా పొంగుతావుంటున్నాయ్ మరి. వెన్ను జలదరించి పిడికిలిని ప్రోద్బలిస్తోంది మరి. అందుకనే అన్నాను.

అంతమాట అసలెలా అనగలిగానో తెలుసా. చెప్తాను.

రాత్రి భయంకరమైనది, అయితే వెన్నెల మరింత భయానక మైందని నాకూ తెలుసు. శరీరం మీదకి



''ఇక చాల్లేరా ముండా కొడకా'' అన్నానండీ.

అవును, అన్నాను. నాకదుపు రగిలిపోతోంది మరి. కళ్లు రెండూ ఆషాఢ సముద్రాల్లా పొంగుతున్నాయి మరి. వెన్ను జలదరించి పిడికిలిని ప్రోద్బలిస్తోంది మరి. అంతమాట ఎలా అనగలిగానో తెలుసా, చెప్తాను...

- అంతే. అయ్య బాధ్యతా రాహిత్యం సంస్కృత ముక్కల్లో ప్రవహిస్తుంది.

ఆరుగురి తర్వాత మా సత్తాయి వచ్చాదుగా! అదేలెండీ - పుట్టగానే వాడు మా గారాల బాబు. పేరు - వీర వెంకట వరాహ సత్యనారాయణమూర్తి. ఏదో ఛాయ పోలిక ... అవున్లెండీ - పద్యం మరచిపోయాను - అలా అలా ... సత్యంగా పొట్టి వాడయిపోయి, ఆనక సత్తాయిగా కురచవాడై పోయాడు!

వాడి ముద్దు ముచ్చట్లలోనే మా యమ్మ బంగారు తల్లి మళ్ళీ నీళ్లోసుకుంది. ఫలితంగా సత్తాయికి పద కొండో నెల; ఇంకో వేంకట సీతారామాంజనేయ లక్ష్మీ

అందుకనే, నా గుండె మండిపోయింది.

అందుకనే కంఠం పెగల్చుకుని అన్నాను. అందుకనే కపిదీరా అన్నాను. అందుకనే ఎలుగెత్తి అన్నాను. అందుకనే ననవాదులూ తెంచుకుని మరీ అన్నాను.

ఏమన్నానంటారా? చెప్తాను. వినండి.

''ఆ ప్రాణి రక్తమాంసాలు రెండూ హరిస్తివి - ఇక చాల్లేరా ముండా కొడకా'' అన్నానండీ. అవును, అన్నాను. నా కడుపు రగిలిపోతోంది మరి. కళ్లు రెండూ

పాతికేళ్లొచ్చినై గదా - ఇంతోసి ప్రకృతి తెలీకుండా వుంటుందా? దానికి తోడు వేమ పుస్తకాల పురుగునీ, కవిత్వం వెలగబెట్టేదాన్ని కదా!

ఆ రాత్రి - వెన్నెల - చెదపట్టిన తెల్ల కాగితంలా!

మిగతా 27వ పేజీలో

డాబా మీదా- చింకి చాపలపైనా, పాత బొంతల పైనా, చీరె ముక్కలపైనా - అందరం మొత్తం పద కొండు మందిమి - ఒకరి పక్కగా ఒకరం ముద్దుల్లా పడుకున్నాం. పదకొండో శాల్తీ మా నాయనమ్మ లెండి. నేను గది గుమ్మం దగ్గరగా వున్నాను. అవును. ఇప్పుడు మాకున్న ఆశ్రయం ఆ గదే! ఆశ్చర్యపోకండి. ఒకే ఒక్క గది! మందువాలో|గిలితో మొదలైన వసతి! ఈ స్థితి కొచ్చింది. ఎండా వానా ఏ కాలమైనా సరే. పగలు అక్కడా ఇక్కడా పొద్దు పుచ్చడం, రాత్రుళ్లు ఇదిగో ఇలా ... ఇంత గంజి వార్చుకోవడానికి మాత్రం ఆ ఒక్క గదీ. ఆ గదీ, ఖాళీ స్థలం - పాపం ఇంటి యజమాని పద్మనాభం గారి దయ. ఆయన చిన్నతనంలో మా తాత ఏదో సహాయం చేశాడట. ఆ విశ్వాసం మాకు అక్కర కొచ్చింది. ఒక్కొక్కప్పుడు - 'సందులలో, గొందులలో, పందులవలె' అని ఏవేవో భావాలు కలుగుతూ వుంటయ్ నాకు. దుప్పటి కింద సంసారాలూ, నడుస్తున్న శవాలూ కళ్లల్లో మెదలుతూ వుంటై.

ఇంతకీ, నేనలా గది గుమ్మం దగ్గరగా పడుకుని వున్నానని చెప్పాను గదా. నా పక్కగా - చెంగు పరచుకుని తలక్రింద చేత్తో మా అమ్మ.

కళ్లు విచ్చుకుని శూన్యాన్ని చూస్తున్నాను. శూన్యం తప్ప మా బతుకులకి మహత్తరమైన వెలుగులూ, మధుర మైన హాయీ ఏం వున్నై కనుక!

అప్పుడు ఆయన నెమ్మదిగా లేచి వచ్చాడు. చేతిలో బీడీ వెలుగుతోంది. వచ్చి - ఆమెని తట్టి లేపుతున్నాడు. అవున్లెండి. ఆమె ఆయనగారి భార్యే లెండి! నేనేమీ తొందర పడలేదు. ఆమె కళ్లు తెరచి చూసింది. గదికేసి రమ్మని చూపుతూ సైగ చేశాడు ఆయన. ఆమె 'హవ్వ' అంటూ చెయ్యి నోటి మీద వేసుకుని, విసుగ్గా, చీదరించుకుని అటు తిరిగింది. ఆయన మళ్లీ ఆమె చేతిని పట్టుకుని లేపాడు. ఆమె కసురుకుంటూ మసలు తోంది.

అదిగో - అప్పుడు నాకు తిక్కరేగింది. హఠాత్తుగా ఏదో దయ్యం పూనినట్లయింది నాకు. లేచి కూర్చు న్నాను. ఘాట్టిగా ... అరిచాను. అవును. అక్షరాలా అలాగే అన్నాను. "ఆ ప్రాణి రక్తమాంసాలు రెండూ హరిస్తివి - ఇక చాల్లేరా ముండా కొడకా"!

క్షణాల్లో వాతావరణం మారిపోయింది. అందరూ లేచారు. ముందుగా మా నాయనమ్మ పౌరుషానికి దెబ్బ తగిలింది. నన్ను శాపనార్థాలు పెడుతూ, రుసరుసలాడ సాగింది.

ఆ రాత్రి అంతా జడివానా, హోరు గాలీ! ఆ రాత్రి అంతా మనసుల్లో సంకల్ప ప్రతీకార చర్యలూ, మాటల్లో అంతా అసందర్భ వికల్ప ప్రలాపాలూ!

అప్పుడే అదిగో - నా బిరుదుల పునశ్చరణా, పునరుద్ఘాటనా కూడా ఘాటు ఘాటుగా జరిగినై!

* * *

నేను ఒక నిర్ణయానికి వచ్చాను. ఎవ్వరికీ చెప్ప కుండా ఓ గుడ్లగూబ ఇంటికి వెళ్లాను. ఆరేళ్ల క్రితం -

డిగ్రీ చేస్తానంటే కొంప మునిగిపోతుందనీ, పోనీ ఏదో ఒక చిన్న ఉద్యోగం చూసుకుంటానంటే - ఏడేడు తరాలూ మైల పడతాయనీ - ఆ ముసల్ది భోరుమని ఏడ్చింది. ఆవిడ కొడుకు సరేసరి. తన పౌరోహిత్యం ఎందరినైనా ఉద్ధరిస్తుందనే అఘోరింపు. మిధ్యా గౌరవం. అంతరాంతరంలో అసలు ఏడుపు - 'ఆడపిల్లకు చదువెందుకు? ఉద్యోగమెందుకు?' ఫలితంగా నేను రైల్వే లైను పక్కన పిచ్చి మొక్కలా నిలిచిపోయాను. ఇవ్వాళ? - ఇలాంటి ఉద్యోగాలకి తప్ప పనికిరాను.

గుడ్లగూబ పేరు మణ్యం. కాన్వెంట్ నడుపు తున్నాడు. చెప్పాను. గర్వంగా. సన్నగా నవ్వాడు. 'వెల్ కమ్' అన్నాడు. తన బాధలన్నీ చెప్పుకున్నాడు. 'సీత కష్టాలు సీతవి' శ్రీశ్రీ గుర్తుకొచ్చాడు. హాలుని కలయ జూశాను. ఒక యాభై వీడియో కాసెట్స్ వున్నై షోకేస్‌లో! నాలుగు వందలకి మించి ఇవ్వలేనన్నాడు. తాను చేస్తున్న సమాజ సేవ గురించీ, విద్యా వ్యాపారం గురించీ చాలా చెప్పాడు. కాఫీ ఆఫర్ చేయలేదు! థాంక్స్ చెప్పి, మర్నాడు వస్తానని చెప్పి వచ్చేశాను.

చిన్నదో పెద్దదో ఉద్యోగంలో చేరానా? దానికొక పెద్ద రాద్ధాంతం. ఇంట్లో పూట పూటా షష్టాకం. సరే వినకోనని వూరుకున్నాను. మొదటి నెల గడిచింది. జీతం ఇస్తూ దొంగచూపులు చూస్తూ, సన్నగా అన్నాడు మణ్యం, "జీతాన్ని వృద్ధి చేసుకోవడం నీ చేతిలో వుంది. మా వాళ్లంతా రేపట్నుంచీ వూళ్లో వుండరు" అదృష్టమంతా నీదే అన్నట్టు నసిగాడు.

"అప్పుడైతే నెలకి ఎంతిస్తానంటావ్?" తక్కున అడి గాను.

మొహాన్న కొట్టినట్లయింది వాడికి. అవాక్కయి పోయాడు.

"అలా బతకదలచుకుంటే, ఇన్ని అరణ్యాలు దాటి వుండేదాన్ని కాదురా వెధవా. బుద్ధిగా మసలుకో. రచ్చ చేయదలచుకోలేదు రాస్కెల్" అంటూ వచ్చేశాను. నా పాదాల్లో వెయ్యి వోల్టుల విద్యుత్తు ప్రవహించింది! ఉక్రోషంతో వెనకనుంచీ అంటున్నాడు, మణ్యం "పెద్ద పతివ్రత్తు! యూజ్‌లెస్ ఫూల్!" మరో బిరుదు!!

* * *

రోజులు - నెలలూ, వారాలుగా మారుతూ వున్నై. మరో ఆరు నెలలు గడచినై. తిట్టే నోరు వూరుకోదని ఋజువు చేశాను. ఒక క్లాత్ షాప్‌లో, ఒక టీవీల షాప్‌లో, ఒక ఫ్యాన్సీ షాప్‌లో - ఉద్యోగం వెలగబెట్టడం అయిపోయింది.

అన్ని చోట్లా ఒకటే వాతావరణం. అయితే, యజమాని, కాకపోతే వాడి బామ్మర్ది; లేకపోతే వాడి తమ్ముడో, ప్రాణమిత్రుడో! అంతే తేడా. ఒకడు సనీ పాటా లేకుండా వెకిలి మాటలు, మరొకడు ఏదో ఒకటి కల్పించుకుని అక్కడా ఇక్కడా తాకడం, ఇంకొ కడేమో స్టార్ హోటళ్లకి ఆహ్వానం.

వర్ణన లేమీ అక్కర్లేదు - ఆ సన్నివేశాలూ, సంఘట నలూ మీకు బాగా పరిచయమైననే గదా.

ఎవరి 'ఫోటో నెగిటివ్'ని వాళ్లు చూసుకుంటే సరి పోతుంది!

అలా, వంకర గీతల పజిల్‌లో - ఒక సబ్బుల కంపెనీలో చేరాను. ఆ ఫ్యాక్టరీ ఊరికి పది కిలోమీటర్ల దూరంలో వుంది. రోజూ బస్‌లో వెళ్లిరావడం. ఇదో చిత్రమైన అనుభవం. నిజంగా - ఈ జనారణ్యంలో ఇప్పటికీ ఇన్ని కోతులు వున్నాయంటే నమ్మశక్యం కాదు.

రాత్రుళ్లు నిద్రపోదామంటే పట్టదు. దేహమంతా సంకోచించుకుపోతుంది. మనసు కుంచించుకుపోతుంది. వందల జతల కళ్లు; చిత్ర విచిత్ర భంగిమల్లో వందల నొసళ్లు; ఎక్కడో ఒక చోట స్పర్శించి 'వైకేరియస్ ప్లెజర్'ని పొందే కరాలు; ఎక్స్‌రే చూపులతో ఆహ్వా నాలూ, సంకేతాలూ పంపే మూకరాలు! ఎన్ని రకాల మగ జంతువులో!

ఉద్యోగం కోసం అడుసు త్రొక్కాను. తప్పే దేముంది?

ఎకౌంటెంట్ రాఘవరావ్ నో సాయంత్రం అడి గాడు, "మీకు అభ్యంతరం లేకుంటే" అని. విషయం అర్థమైంది నాకు. "చూడండి రాఘవరావ్‌గారూ. మీ

పుణ్యమో విత్తనం వదిలి యెగిరిపోయిందేమో? ఎంతెంత కాయలున్నాయ్- ఎవరూ దొంగలించకపోతే ఈ కాయలు పళ్లు అవుతాయి. పళ్లు రాలి మరికొన్ని చెట్ల సృష్టి జరుగుతుంది. తాతమ్మ ఆ లోగిలిలోని గదులన్నిటిలో, ఇదే పవిత్ర మైనదనేది. ఎందుకలా అనేదో అనుకునేవాణ్ని. అందులో దేవతా విగ్రహాలు లేవు. ఒక నులకమంచముండేది. ఆ బొప్పాయి చెట్టు వుందే అక్కడే ఆ మంచం వుండేది. ఒక రోజు సాయంత్రం ఆ గదిలోంచి యేడుపు వినిపిస్తుంటే పరుగెత్తాను. గది ముంగిట తాతమ్మ కూర్చుంది. అందరూ సంతోషిస్తుంటే యీవిడ అలా దిగులుగా కూర్చుందేం? "నేనూ ఆ గదిలోనే పుట్టానట. నా నలుగురు కొడుకులూ అందులోనే పుట్టారు. నీవూ అక్కడే పుట్టావురా!" అంది. అయితే నవ్వదేం? "ఇంతమందీ పుట్టారు. వీడొక్కడే పొద్దు కృంగినప్పుడు పుట్టాడు."

ఆ గదిలో అదే ఆఖరి పుట్టుక! మా చిన్నతాత మనుమడిది. ఆ తుప్పలు దాటి పెరటకు వెళ్లాను. ఏరు ఆ రోజుల్లో అంతదూరంలో వున్నా పెరట నున్న గుల్లిచెట్టు క్రింద కూర్చుంటే ప్రవాహం స్పష్టంగా కనిపించేది. ఏటికీ యీ లోగిలికీ మధ్య నున్న జాగాలో వంగతోట, మిరపతోట, రకరకాల పాదులు, సన్నజాజి తివ్వలూ, సంపంగి చెట్టు వుండేది. ఆ గుల్లిచెట్టు క్రింద ఒక పెద్ద నల్లని పలకరాయి వుండేది. ఆ చెట్టు కూలిపోయిందిగానీ ఆ బరువైన రాయి అక్కడే వుంది. రోజూ ఏటిలో స్నానం చేసి తాతమ్మ ఆ రాయిమీద తపస్సు చేస్తున్నట్టు కూర్చునేది. కళ్లు మూసుకునేది కాదు. కళ్లప్పజెప్పి యేటి నించి యెవరో వస్తున్నట్టు చూసేది.

"తాతమ్మా యెవరొస్తున్నారని అలా చూస్తున్నావ్?" అని అడిగాను ఒకసారి. సిగ్గుపడింది. తరువాత తెలుసుకున్న విషయం ఏమిటంటే ఆమె నాలుగో కొడుకు అద్దాలలో వున్నప్పుడు ఒక రాత్రి మీద అదేపనిగా యేడుస్తున్నాడట. కడుపు పొంగి వుంది. ఏ వుపసాధనాలు చేసినా లాభం లేకపోయింది. ఊర్లో వైద్యుడు లేడు. ఏటిమీద వంతెన లేదు. ఆ గ్రాత్రి మీద నౌకరు తోడుతో తాతమ్మ మొగుడు పారుగూరి వైద్యుని దగ్గరకు వెళ్లాడు. తిరిగి వస్తున్నప్పుడు చీకటిలో ఆ హోరు యెందుకో తెలుసుకోలేకపోయారు. నౌకరు బ్రతికిపోయాడు. తాతమ్మ మొగుడు ఆదినారాయణ వరద వెల్లువలో కొట్టుకపోయాడు. ఇన్ని సంవత్సరాల్లో ప్రవాహం గట్లు కలుపుకుంటూ, ఏరు ఇప్పుడు యీ లోగిలి ప్రక్కనించే పారుతోంది. ఏటి ఒడ్డునించే వస్తూ ఏటిలో సగం వరకూ కలిసిపోయిన ఒక గది మట్టి మీద కాలుపెట్టి చూశాను. మిగిలిన సగం గది మట్టి మీద పల్లేరు తుప్పల నించి రాలిన పల్లేరు ముళ్లు నా కుడి అకుచెప్పుకు గుచ్చుకుంది. వంగి ఆ ముళ్లు తీసిపారేసాను. నాకు ఆ గదిలో జరిగినది బాగా గుర్తుంది. అప్పటికి అది అలా యెందుకు జరిగిందో తెలుసు. అలా జరగకపోతే బాగుండేదని కోరుకునే వయస్సుంది. అంతవరకూ తాతమ్మపాలన. ఒక మహారాణీలా పాలించింది. ఆవిడ మాటకు యెదురు తిరిగే కొడుకులుకారు. కొడుకులను చూసి అత్తగారి మాటకు యెదురుచెప్ప గలిగే సాహసం యే కోడలికీ వుండేది కాదు. మనుమలు కూడా ఆమె మాటకు యెదురుచెప్పడం యెరగరు. మనుమలి పెళ్లాలు అంతే- ఒక్క మనుమడి పెళ్ళాం తప్ప. ఇంతవరకూ తాతమ్మ కోడలను మనుమడి పెళ్లాలను తమ ఆర్థిక అంతస్థుకు తక్కువ వున్నవాళ్ల ఇంటి నించే చేసుకుంది. పల్లెటూరి పిల్లలనే చేసింది. పెళ్లిళ్లన్నీ పెళ్లికూతరింట్లో కాక తన ఇంట్లోనే చేసింది. ప్రతి పెళ్లికీ వూరంతటికీ భోజనాలు పెట్టించింది. పండిందీ వండిందీ యింటికే సరిపోతున్నప్పుడు, అందులో మిగిల్చి యిరుగు పొరుగుకు, వూర్లో పేద సాదకు యిచ్చింది.

అలాంటి యింట్లో ఒక మనుమడి పెళ్లాం పట్నం నించి వచ్చింది. చదువుకుంది. పెద్దలు ఔనన్నది కాదనడం ఒక ఫ్యాషనుగా ప్రవేశపెట్టింది. వున్నది పదుగురూ సరిసమానంగా పంచుకోకుండా "నా మొగుడు అందిర కన్నా బాగా ఆర్జిస్తున్నడు కాబట్టి నా మొగుడే తినాలి. నా మొగుడే సుఖపడాలన్న" ఏర్పాటు వాదాన్ని అదే న్యాయం అన్నట్లు తీర్పు ఇవ్వడం మొదలుపెట్టింది. పట్నంలో ఆమె తండ్రి, పినతండ్రులు ముగ్గురూ వేరే వేరే లేరా? సుఖంగా లేరా? కలసి వుంటే కలదు సుఖం అన్న తాతమ్మ ధ్యేయాన్ని వెక్కిరించి వేరే వుంటేనే సుఖం అని కొత్త విలువల్ని ప్రవేశ పెట్టింది. ఆ రోజు వుదయం యీగదిలో జరిగిన హంగామా యింతా అంతా కాదు. నిత్యం నవ్వే ఆ పట్నం పిల్ల నవ్వులో అంత విషం వుందని తాతమ్మ యెప్పుడూ అనుకోలేకపోబట్టే ఆవేళ అంతగా అలమటించిపోయి వుంటుంది. పెద్దకొడుకు మనుమడి పెళ్లాం పెద్ద మాటలే ఆడింది. ఆమె పేరు సుశీల. సేవకు రాలేదు చెలాయింపుకు యీ యింటికొచ్చినట్లుంది. తన మొగుడు తెచ్చాడట మాంసం. ఉత్తినే వుడకేకుండా పట్నం నించి తెచ్చిన మసాలా వేసి ఆమె స్వయంగా వండిందట. మగడు రెండు పూటలు తింటాడని

నిప్పు — 26వ పేజీ తరువాయి

భార్య పోయింది. అందుకు నా సానుభూతి. అయితే, మీ నలుగురి పిల్లల్నీ సాకడానికి నాకు ఓపికా లేదు, ఇష్టమూ లేదు. నేను ఇప్పటిదాకా చేస్తూ వచ్చిన పని అదే. ఇంక చాలు.'' పాపం. యాభై ఏళ్ల పెద్దమనిషి దెబ్బతిన్నాడు. గబగబా వెళ్లిపోతూ సణుక్కున్నాడు, ''మరీ పెంకి ఘటం!''

అవును - మంచి బిరుదే!

* * *

ఇంటి పరిస్థితి అరికాళ్ల క్రింది మంటగానే వుంది నాకు.

మా అయ్య మీద అసహ్యంతో నేను ఆయనతో మాటలు మానేశాను. అయినా - ఆయనా, మా నాయనమ్మా నా గురించీ, నా ఉద్యోగం గురించీ వ్యాఖ్యానాలూ, పిల్లల ముందు ఎగతాళీ, ఎద్దేవా! అసలు వాతావరణమే రోడ్డు పక్కన కూరల మార్కెట్ తీరు. దానికి తోడు పీళ్ళ నస, అత్తగారి సణుగుడులా సాధింపు. ఓర్పు నశించిపోతోంది.

అమ్మ నన్ను తప్పుకు తిరుగుతున్నట్టు వుంటోంది. తాను నేరం చేస్తున్నాననే భావన-ఆమె కళ్లల్లో చదువుకో గలిగాను.

ఒకరోజు -

ఉదయాన్నే ఆమె స్నానం చేసి వచ్చి గదిలో గుడ్డలు మార్చుకుంటోంది. ఉండబట్టలేక అడిగాను, ''నువ్వైనా కాస్త జాగ్రత్తగా వుండొచ్చుగా.'' రాత్రి తన చర్యల్ని నేను పసిగట్టానని ఆమె అర్థంచేసుకుంది. తలపైకెత్తి నా కళ్లల్లోకి చూసింది. ఆమె కళ్ల నిండా నీరు!

నేను ఆమె పెద్ద కూతుర్ని! ఆ క్షణాన్న నేనూ నిబ్బరించుకోలేకపోయాను. మేఘం వర్షించనే వర్షించింది! ఉన్నపాటున ఆమెని చేతుల్లోకి తీసుకుని భుజం నిమురసాగేను. ఆమె నా కౌగిలిలో పసిపిల్లే అయిపోయింది!!

క్షణాల తర్వాత - ముక్కు పుటాలెగరేస్తూ, మాటలు తేలిపోతుండగా అంది, ''నాకు తెలుసు. మాట వజ్రం గానీ, మనసు వెన్న'' అని! ఇది - అమ్మ నాకిచ్చిన బిరుదు!!

* * *

అవును. క్రమంగా నాలో ఏదో మార్పు వస్తున్నట్లు నాకూ అవగతమవుతూనే వుంది. గుండెలో ఏదో తెలియని ఉద్విగ్నత. తేనెకంటే తీయని ఊహల మీదికి మళ్లుతోంది ఆలోచన. పగలూ రాత్రీ ఎప్పుడో చూసిన ''తేరే మేరే సప్నే'' సినిమాలో దృశ్యాలు కళ్ల ముందు ప్రత్యక్షమవుతున్నాయి. అడవి పువ్వు కుసుమించిన భావన. దేహంలో తెలియని పులకింత. మనసు మంచు తడిసిన పారిజాతంలా అవుతోంది.

నాలో నేను వితర్కించుకున్నాను. నా మనసుని నేను ప్రశ్నించుకున్నాను. నా ఆలోచనని నేను విశ్లేషించుకున్నాను. కవితలూ, కావ్యాలూ చదువుతుంటే మనసు పరిపరి విధాలుగా పోయి పోయి, చివరికి - సోమసుందర్ వ్రాసిన వచన ఖండిక మీదికే వచ్చి చేరేది. అప్పుడు నా గుండెని నేను పలకరించాను, పరీక్షించుకున్నాను.

అతను - ప్రత్యక్షమైనాడు నా ముందు!

అవును. అతనే. కొన్నాళ్ల మూగ చూపుల తర్వాత - ఒకరోజు తను నవ్వితే నేనూ అలవోకగా నవ్వాను. ఆ తర్వాత ఒకరోజు - నేను మందహాసం చేస్తే - నాక అడుగు ముందుకు వేసి, చిన్నగా నాక 'జిగర్' చెప్పాడు. మరో రోజు - బాగా మాటలు కలిసిన తర్వాత - నాకు కవిత్వమంటే ఇష్టమని తెలుసుకున్నానని నా అభిరుచిని పొగడాడు. నేను ఏ మందారపువ్వునో సిగలో తురుముకుంటే, మెచ్చికోలుగా కళ్లు చికిలించేవాడు. నేను నిక్కచ్చిగా, నిర్మొహమాటంగా మాట్లాడుతుంటే - ప్రశంసా పూర్వకంగా తదేకంగా చూసేవాడు.

అతను - మా కంపెనీలో అసిస్టెంట్ మేనేజర్.

అతను మెరుస్తున్న నీలం రంగు తెరలా వుంటాడు. 'నల్లని వాడు, పద్మ నయనంబుల వాడు ...' అని జోక్ చేశాను. ''నేను ఏ రంగైనా ఫర్వాలేదు. సప్త వర్ణాల మిశ్రమం - తెలుపు. అది నీవు, నీ పేరు తెలుపు'' అన్నాడు. చిరుజల్లులో వడగళ్లు నిరుకుంటున్నట్టు అయింది నాకు!

నిన్న సాయంత్రం - రంగడి గుడి ఆవరణలో మంటపం మీద కూర్చున్నాం. ఆకాశం బూడిద రంగు చాందినీలా వుంది. ఉండుండి నొకరి నొకరం చూసుకోవడం తప్ప, ఉలుకూ పలుకూ లేదు. అతను గులకరాయితో, నేను కొంగుతో ఆడుకుంటున్నాం.

నెమ్మదిగా దగ్గరికి జరిగాడు. నా చేతిని తన చేతిలోకి తీసుకున్నాడు. అరచేతిని చూస్తూ, ''కొందరి చేతులు గోరింటాకుకే కొత్త అందాన్నిస్తాయి'' అన్నాడు. నేను నవ్వాను.

క్షణాల తర్వాత మాటలు కూడదీసుకుంటూ అన్నాడు, ''నీ తత్వాన్ని పూర్తిగా అర్థం చేసుకున్నాను. నీ వ్యక్తిత్వాన్ని ఎల్లప్పుడూ గౌరవిస్తానని మాటనిస్తున్నాను. మనం పెళ్లి చేసుకుందాం,''

నేను చలించాను. ఆ చలనంలో ఆనంద సంస్పందనం వుంది, భయ విహ్వలతా వుంది. నా కళ్లల్లోని అర్థం కాని భావాల్ని అతను గమనించాడు. మౌనం వహించాడు.

ప్రతిమల్లా చాలాసేపు కూర్చుండిపోయాం. సన్నాయి చెట్టు మీది పిట్టలు అరచుకుంటూ వెళ్లిపోతున్నై. ఆకాశంలో ఒంటరి చుక్క మొలిచింది. మేమూ లేచాము.

ఆ రాత్రి ఆలోచనలతో నాకు నిద్ర లేదు.

ముందు వెనకలు చూడడంతో నా నిద్ర పోయింది. చెప్తాను.

నా ముందు - అతను, అతని మతం! నా వెనుక - నా ఐదుగురు చెల్లెళ్లూ, మా నాయన పౌరోహిత్యం!!

ఇంతకు మించి ఏం చెప్దామన్నా గొంతులో ఏదో అడ్డం పడుతోంది. ఉంటాను.

ఇప్పుడిక మీరు చెప్పండి. నేను వింటాను.

నాకున్న బిరుదులకి తోడు - 'లేచిపోయింది' అనో, 'పిరికిపంద' అనో - మరో బిరుదుని కలుపుతారా? చెప్పండి. వింటాను!

అన్నట్టు అసలు విషయం మరచిపోకండి ప్లీజ్ - మా వెంకమ్మ తల్లికి ఇప్పుడు - ఆరో నెల!!!

వన్ మినిట్ చెప్పడం మరిచాను. నా పేరు.......



''కొత్తగా వచ్చిన డాక్టరు మంచి మంచి డ్రస్సు లేసుకుంటాడు కదూ?'' అంది ఒక నర్సు ఇంకొక నర్సుతో.

''అవును. అది కూడా చాలా తొందరగా వేసుకుంటాడు'' నాలిక్కరుచుకుంది రెండోనర్సు.

సంక్రమించిన సంపద — 27వ పేజీ తరువాయి


నాలుగోవంతు గిన్నె నిండా నింపి తన గదిలోని గూటిలో పెట్టింది.

చిన్న కోడలు చూసి అత్తగారి చెవిలో గుసగుసలాడింది. తాతమ్మ అడుగుతున్నప్పుడు నేను అక్కడే వున్నాను. ఆ వేళ ఆదివారం. సైకిలు మీద పట్నం హైస్కూల్లో ఆఖరి యేడాది చదవడానికి రోజూ వెళ్తుండేవాడిని. ''తెలివైన దానివి. నివ్వే యిలా చెయ్యడం బాగులేదమ్మ'' అడిగింది తాతమ్మ.

''నేను దొంగతనం చెయ్యలేదు.''

''చాటుగా దాచుకుంటే దొంగతనమే అనేస్తారు''

''నా మొగుడి కష్టార్జితం. నా ఇష్టం.''

''కలిసి వున్నప్పుడు యే ఒక్కరు ఆర్జించినా అది అందరి హక్కే''

''అయితే పంచండి. యెందరికి పంచుతారో'' అని గూటిలోని గిన్నె తీసి క్రింద విసిరేసింది. అప్పటికే అంతా మూగిపోయి వున్నారు. తాతమ్మ మెల్లగా అక్కడ నించి కదలి వెళ్లిపోనయింది. ఆ మధ్యాన్నం తిండి తినలేదు. ఊర్లో ఫలానా పెద్ద కొంపలో మాంసం కోసం కేకలేసుకున్నారు. విడిపోతున్నారు అన్న వార్త అల్లుకుంది. ఆ వేళ సాయంత్రం నాకు బాగా గుర్తుంది. తాతమ్మ ఒక్కర్తే అంగటి గదికి ఆనుకున్న పెద్ద అరుగు మీద ఒంటరిగా కూర్చుంది. ఆ గచ్చు అరుగు మీద అడ్డగా ఓ పదిమంది పడుకోవచ్చు. పైన గడ్డితో యిల్లు నేసినా లోపల టేకు పలకలతో అమర్చిన మిద్దె వుంది. ఈ అరుగుకు రెండు మూలలకు రెండు నగిషీతో నిండిన రెండు స్తంభాలు వాటిపై అడ్డగా వున్న టేకు దూలంపై పద్మాల తోరణం చెక్కబడి వుండేది. అక్కడ కూర్చొని దక్షిణానికి చూస్తే పారుతున్న యేరు. ఆ ఏటి అవతల కొబ్బరి, మామిడి తోటలు. ఆ పక్కనే అరటి పంట. అరటితోటలను ఆనుకునే యేటి ఒడ్డున శివాలయం. ఆ వెనుక నీలి కొండలు. ఒక కొండ ఒకప్పుడు శాతవాహన రాజు లేలిన సాలిహుండాం కొండ.

నేను వెళ్లి మెల్లగా తాతమ్మ ప్రక్కన కూర్చున్నాను. కొండ చాటుకు ప్రొద్దు దిగిపోతోంది. తాతమ్మ చేతి యెముకలను ముట్టుకోడం నాకు సరదాగా వుండేది. అలా నేను ముట్టుకునేటప్పుడు నవ్వుతూ నా వేపు ముఖం తిప్పేది. ఆ పళ్ల వరస, ఆ కళ్ల వెలుగు చూడ్డానికే అలా చేసేవాడిని. ఆ వేళ నావేపు తిరగలేదు.ఆవిడే యేయే జీవితఘట్టాలను నెమరువేసుకుంటున్నదో? బహుశః అడ్డాలలో చిన్న కొడుకు వున్నప్పుడు భర్త పోవటంతో ఒక్క గాలివానకు తట్టుకుని, బిడ్డలను పెంచి పెద్దచేసి యిన్నాళ్లూ వాళ్ల జీవితాన్ని ఒక సవ్యమైన మార్గంలో నడుపుతుంటే- తన వయసులో నాలుగోవంతులేని యీ అమ్మాయి యింట్లో యింకో గాలివాన సృష్టించిందే? ఆ గాలివాననైతే తట్టుకున్నదే-ఈ గాలివాన తట్టుకోలేకపోతోందే? బహుఃశా ఆనాడు అలా ఆలోచించుకుని వుంటుంది.

ఆ వేళ నించీ మా తాతమ్మ యించుమించు నిరాహారదీక్ష పూనింది. ఆమె జాగ్రత్తగా నిర్మించిన యీ సంసార సామ్రాజ్యం కూలిపోవడం కళ్లారా చూడలేదు. ఒక విధంగా కడుపుకట్టుకుని బలిదానానికి పూనుకుందా అనిపిస్తోంది.

ఆనాడు నాది, ఏనే ఓపిక, విన్నది అర్థం చేసుకునే వయసు అదుకే తాతమ్మను వదిలిపెట్టలేదు. ఆకాశాన అక్కడో చుక్క యిక్కడో చుక్క ఆమె కళ్లలానే మెరుస్తున్నాయ్. ఆమె మనసు లాంటి స్వచ్ఛమైన గాలి వీస్తోంది. కాసేపయ్యాక దీవించినట్లు నా తల నిమిరింది. ఆ ఆప్యాయత ఆమె హృదయ కవాటాలు తెరుచుకుని వచ్చింది. నిట్టూర్పులు లేవు. ఆమె యెక్కడ బాధపడిపోతుందని నేను దిగులుపడిపోతున్నాననుకున్నదేమో? ఒకే వాక్యం ఆమె నోటి వెంబడి వచ్చింది. భూమాత ఒడిలో వుండి విన్న పసిపాపనిలా ఆ వాక్యం విన్నాను.

ఆ వేళనించీ తాతమ్మ మంచం పట్టేసింది. మూగబోయింది. బహుశః నాతో అన్నమాటలే చివరివేమో? తాతమ్మ జీవితంలో రెండు గాలివానల్లో ఒకటి దేముడు రేకెత్తిస్తే, రెండోది మనిషి సృష్టించింది. అవి మనసుకు సంబంధించిన గాలి వానలు. అసలు గాలివాన వచ్చింది. నాకు బాగా జ్ఞాపకం వుంది. పందొమ్మిదివందల నలభై రెండో సంవత్సరం నాగులచవితి దాటిన నాలుగోరోజు. ఉండి వుండి ఒక్కసారి గాలులు వుధృతమయ్యాయి. రాత్రి ముదురుతున్నకొద్ది గాలివాన ముదిరిపోయింది. ఆ గాలితో పాటు యింటి మీద నేసిన చొప్ప యెగిరిపోతోంది. ఒకటే వర్షం. ఎక్కడా నిల్చోడానికి చోటు లేకండా ఇల్లంతా నీరే! చెట్లు రాక్షసులు కూలిపోయినట్లు కూలిపోతున్నాయ్. పెరటి యింటి మీద ఒక చెట్టు కొమ్మ విరిగిపడింది. అర్ధరాత్రి సరికి తాతమ్మ నులకమంచం మూడు చోట్లకు మార్చాం. ఎక్కడా ఒక గంట వుంచలేకపోయాం. తడిచిపోయి ఆమెకు వణుకు పుట్టేసింది. చివరకు ఒక తడికను అంగటి అరుగుకు రెండు స్తంభాలకు గట్టిగా కట్టారు. కనీసం వర్షం వెలిసిరి అరుగుమీదకు రాదని-అక్కడే అందరం తలదాచుకోవడం మధ్యలో

# రిటైర్‌మెంట్ — కోనేరు రాజబాబు

అది విజయవాడ రైల్వే స్టేషన్‌లోని 5వ నంబరు ప్లాట్‌ఫారం - జనంతో కిటకిటలాడుతోంది. అంద రూ ఆత్రుతతో ఎదురు చూసే ప్రకటన రానే వచ్చింది మైకులో. "హౌరా నుండి మద్రాసు వెళ్ళే మెయిల్ కొద్ది నిమిషములలో 5వ నెంబరుప్లాట్‌ఫారమునకు వచ్చును" అని మూడు భాషల్లో ముచ్చటగా చెప్పాడు ఎనౌన్సరు. తమ బంధువులకు, స్నేహితులకు వీడ్కోలు పలకటానికి వచ్చిన వారు దండలు తీసి చేతులతో రెడీగా పట్టుకున్నారు. తమ కష్ట సుఖాలను పట్టించుకోని కర్కోటకుడైన ఆఫీసరు బదిలీలో వెళ్ళిపోతున్నందుకు పైకి విచారం నటిస్తున్నా లోలోపల ముసి ముసి నవ్వులు నవ్వుకుంటున్నారు వీడ్కోలు చెప్పటానికి వచ్చిన ఉద్యోగస్థులు కొందరు - అపోలో ఆసుపత్రికి ఆపరేషన్ కొరకు వెడుతున్న ఒక పెద్దాయన తన పిల్లల కన్నుడే అంపకాలు, పంపకాలు చేస్తున్నాడు మరొక వంక. శెలవు పూర్తి చేసుకొని తిరిగి వెడుతున్న మిలటరీ జవానుకు కన్నీటితోనే బాసలు చేస్తూ వీడ్కోలు పలుకుతోంది కొత్తగా పెళ్ళయిన ఒక కోమలి. చదువు పూర్తయిన తరువాత 75వ యింటర్వ్యూకు వెడుతున్న తనయుడి వంక జాలిగా చూస్తూ, 'ఈ సారైనా నా కష్టాలు గట్టెక్కించు తల్లీ' అంటూ విజయవాడకనకదుర్గను మనసులోనే వేడుకుంటున్నాడొక పల్లెటూరి పేదరైతు. బండికి వెళ్లే టి.టి.ఇ.లు నల్లని కోటులతో వస్తున్నారు. తల్లెవరో, తండ్రెవరో తెలియని కొంతమంది పిల్లలు ప్లాటుఫారం అవతలివైపుకు దిగుతున్నారు ప్రయాణీకులు విసిరేసిన ఎంగిలి విస్తళ్ళు ఏరుకోటానికి. నెత్తిన పెట్టెలతో, చేత సామానులతో లైసెన్సు కూలీలు బయలుదేరారు. ఎంతో మంది వ్యక్తుల భావాలను గుంభనగా దాచుకొంటోంది ఆ ప్లాట్‌ఫారం. మరెందరి భావాలనో, బాసలనో మాటలుగా కట్టుకొని R.M.S. బండి ముందుకు వెడుతోంది.

అందరి దృష్టినీ ఆకర్షిస్తూ బ్యాండు మేళంతో సన్నాయి వాయిద్యాలు వెంటరాగా లోకో రన్నింగ్ స్టాఫ్ వారు ప్లాట్‌ఫారం మీదకు వచ్చారు. వీరిదొక బలమైన ఉద్యోగుల సంఘం. ఒకరికొకరు ప్రాణం యిస్తారు. అందరూ కలిసి కట్టుగా పనిచేస్తారు.

రైలు వస్తోందన్న ప్రకటన వినేసరికి వారి ఆనందానికి హద్దులు లేవు. బ్యాండు మేళం స్థాయి పెరిగింది. ఎవరి చేతుల్లో చూసినా ముచ్చటైన రంగులలో మెర్క్యూరీ దీపాల వెలుగులో మెరిసిపోయే దండలే.

మెయిలుకు డ్యూటీలో వచ్చే డ్రైవరు అప్పలరాజు. ఆ రోజుతో ఆయన పదవీ విరమణ చేస్తాడు. అంటే ఆయన రేపటి నుంచి ఇంజను ఎక్కవలసిన పని లేదు. బండి నడపవలసిన పని లేదు. చివరి రోజుఆఖరి సారిగా బండి పని చేసి వస్తున్న ఆయనకు ఘనమైన వీడ్కోలు యిచ్చేందుకు వారి సంఘ సభ్యులు ఆనందాతిశయంతో వచ్చారన్నమాట - పాటలు పాడుతున్నారు. బ్యాండుకు అనుగుణంగా అడుగులు వేస్తున్నారు.

అప్పలరాజుకు మంచి పేరు వుంది. అందరితో మంచిగా వుండే వాడు. చిన్నా పెద్ద అన్న తేడా లేదు. రెండు గంటలు లేటుగా వచ్చిన రైలునైనా 10 నిమిషాల ముందుగానే గమ్యాన్ని చేర్చిన సంఘటనలు ఆయన సర్వీసులో ఎన్నో - అతని 37 సంవత్సరాల సర్వీసులో పనిష్మెంట్ అంటే ఏమిటో ఎరుగడు. అందుకే ఆయనంటే అటు డిపార్టుమెంటుకీ, తోటి ఉద్యోగస్తులకూ, ఎరిగిన ప్రయాణీకులకూ అభిమానం - అప్పలరాజు డ్రైవరంటే ఇక ఆ బండి రైట్ టైమ్‌కు పోయినట్టే లెక్క.

రైలు శరవేగంతో గుణదల స్టేషను దాటి విజయవాడ వైపు రాకెట్‌లా దూసుకుపోతోంది. క్రింది నుంచి చూసేవారికి శబ్దం వినపడుతోంది. దుమ్ము కనపడుతోంది. ఆ మధ్యన ఎక్కడో రైలు - ఇంజనులో వున్న అప్పలరాజుకు మాత్రం ఒకటే ఆలోచన. ఈ రోజుతో తన సర్వీసు అయిపోతోంది. ఇదే తన సుదీర్ఘ సర్వీసులో ఆఖరి ఘట్టం. రేపటి నుంచి పూర్తి విశ్రాంతి - కానీ---

అది తనకు అశాంతిగానే వుంది. రేపటి నుంచీ తాను ఏం చెయ్యాలి?

కాలం ఎలా గడపాలి?

ఇంకా పరిష్కరించవలసిన సమస్యలు జీవితంలో ఎన్నో మిగిలి పోయాయి.

ఏం చెయ్యాలి? ఇదే ఆలోచన!

కొడుకుకు ఉద్యోగం లేదు. చదువు లేదు.

ఒక ఆడపిల్ల పెళ్ళయినా, ఇంకా ముగ్గురికి కావాలి. అనామకుడు కూడా అరలక్ష లేనిదే అమ్మాయి మెడలో తాళికట్టని ఈ రోజుల్లో ఈ పిల్లల్ని ఎలా కడతేర్చాలి? ఇదే అతని ఆలోచన.

బండి వేగాన్ని మరింత పెంచాడు.

ముఖం మీద చెమటలు కారుతున్నాయి.

"సిగ్నల్ రైట్" అని చెప్పాడు అసిస్టెంట్ ఆదిత్యన్.

ఇంక క్షణాలలో ప్లాట‌ఫారం మీద బండి ఆగుతుంది.

ఆదిత్యన్ కూడా తన గురువుకు వెయ్యటానికి తెచ్చుకున్న దండను బయటకు తీశాడు. తనకు తండ్రి లాంటి వాడు అప్పలరాజు - తమ సంబంధం పది సంవత్సరాల నుంచి! కన్న కొడుకు కన్న ఎక్కువగా చూసుకొనే వాడు.

ఇక రేపటి నుంచీ -

ఊహించలేక పోయాడు ఆదిత్యన్.

ప్లాటుఫారం వచ్చింది.

బండి వేగం తగ్గలేదు.

పట్టాల మీద పెట్టిన డెటనేటర్లు

పోటీ పడి పేలుతున్నాయి.

కానీ బండి వేగం తగ్గలేదు.

ఆదిత్యన్ ఒక్కసారి అప్పలరాజు వైపు చూశాడు.

(తరువాయి 30వ పేజీలో)




అ మె రి కా తె లు గు.

## చెప్పండి చూద్దాం!?

1. రైలు పట్టాలు ఎక్కడ కలుసుకుంటాయి?
2. హోటల్‌లో 'టీ' ఎక్కడుంటుంది?
3. టీ కప్పుకు హేండిల్ ఏ వైపున వుంటుంది?
4. ఏ పరిస్థితి లోనూ, కళ్ళు తెరిచి చేయలేని పని ఏది?
5. మనం వూరికి పోవాలంటే బస్టాండుకే ఎందుకెళ్ళాలి?

జవాబులు తిప్పి చూసుకోండి

— ఊర్మిళా జ్యోతి, ఎం.పి.

అవి తయారయ్యే ఫ్యాక్టరీలో, మధ్యలో (HOTEL),
బయటి వైపున, తుమ్మడం, బస్ మనింటికి రాదు కదా మరి!

సంక్రమించిన సంపద - ముగింపు. - 28 వ పేజీలోని

తాతమ్మను వేసాం. పైనున్న అంత గట్టి టేకు కలప బల్లల మధ్యనించి నీరు కారుతోంది. తాతమ్మ తల మీద నీటి చుక్కలు పడకుండా ఆమె తలవేపు పళ్లెం పట్టుకుని నిల్చున్నాం. సర్వస్వం పోయిందన్నట్లు పిచ్చిదానిలా పడివున్న తాతమ్మ వేపు అలా తెల్లార్లూ చూస్తూనే వున్నాం. తెల్లవారుఝామున తెరిపి యిచ్చింది. గాలివానగాలితో తాతమ్మ ప్రాణం కూడా కలిసిపోయి పారి పోయింది.

తాతమ్మ పోయాక యీ బుట్ట బరువును మోసిన వుట్టి తెగిపోయింది. బుట్టలో పళ్లు తుళ్లి, చిందర వందరైనట్లు అన్నదమ్ములూ విడిపోయారు. అన్నదమ్ముల పిల్లలూ విడిపోయారు. కొందరు ఆ పల్లెలోనే తాతమ్మ మట్టిలో కలిసిన చోటునే కలిసిపోయారు. మిగిలిన వాళ్లు చెట్టుకొకరు పుట్టకొకరుగా అన్నట్టు వాడకొకరూ అయిపోయారు. మిగిలిన భూములను అమ్ముకున్నారు. ఇరవై నిండకుండానే నేనూ వూరు వదిలాను. మళ్లీ యీనాడు ఆ నగిషీలు చెక్కిన స్తంభాల మధ్య కూర్చొని యే అరుగుమీద మా తాతమ్మ నిలచిన నీతి మాటను విన్నానో-ఆ స్తంభాలు లేవు-ఆ అరుగు అవశేషాలు కనిపిస్తున్నాయి. పందికొక్కులు అరుగును కన్నాలుచేసి యిల్లుకట్టుకున్నట్లున్నాయి.

ఇన్నాళ్లు మరచిపోయిన ఆ నీతిమాట గుర్తుకొచ్చింది. "గాలివానలు లేని బతుకు బతుకు కాదురా!" ఈనాడు నాకు తట్టిన అర్థం: "గాలివానలో గాలి బీభత్సం సృష్టిస్తే, వాన జీవధారను యిస్తుంది" వయసులో సుఖపడడానికని, జీవితంలో గాలివానలు రాకుండా తప్పించుకున్నాను. ఇంత రాజీపడి పొందిన సుఖంతో, ఆనందించలేనివాడిని నాకు సంక్రమించిన యీ సంపద-నా హెరిటేజ్-పాడుపడినా, దర్శించాక ఆనందం, శాంతిని పొందగలిగాను.

# అలవాటు

— కల్పన

నేను బొంబాయిలో ఉద్యోగం చేయటం మొదలుపెట్టిన దగ్గర నుంచి సాయంత్రం ఒకే హోటల్లో టిఫినూ, రాత్రి ఇంకో హోటల్లో భోజనం చేయడం మొదలు పెట్టేను అది ఒక గ్రేడ్-2 హోటలు. నీట్‌గా ఉంటుంది. సర్వీంగ్ బాగుంటుంది. శని. ఆదివారాల్లో పీక్ అవర్స్‌లో కుర్చీలు ఖాళీగా ఉండడమే కష్టం. అయినప్పటికీ నేను అక్కడికే వెళుతుంటాను. రెగ్యులర్ కస్టమర్ నిలవడం వలన చిల్లర లేదనటం. చట్నీ తక్కువ వేయడం అనే గొడవలు లేవు రోజూ టిఫిన్ చేసిన తర్వాత ఒక పావలా సర్వర్ టిప్ వేయటం అలవాటు చేసికొన్నాను.

* * *

రెండు రోజులై చూస్తున్నాను. అదే సీట్లో అదే అమ్మాయి అదే టైమ్‌కి వచ్చి కూర్చుంటోంది. చూడ్డానికి బాగానే వుంది. ఎలాగైనా పరిచయం చేసికోవాలనుకున్నాను. కొన్నాళ్ళు అబ్జర్వ్ చేసి అపుడు మాట్లాడవచ్చని అనుకున్నాను. ఆమె రోజూ టిఫిను పూర్తయిన వెంటనే సర్వర్‌కి ఒక రూపాయి టిప్ ఇస్తోందని గ్రహించాను. మర్నాడు ఏంచేయాలో ముందే నిర్ణయించుకొన్నాను.

* * *

మరునాడు - ఆ అమ్మాయి కూర్చొనబోయే సీటుకి ఎదురుగా కూర్చున్నాను. కొంచెం సేపట్లో ఆ అమ్మాయి రానే వచ్చింది, నా కెదురుగా కూర్చుంది. కూల్‌డ్రింక్ తీసికొంది. నా బిల్ 3.75 వచ్చేటట్లు ఎడ్జస్ట్ చేసికొన్నాను. 5 రూపాయల నోటు ట్రేలో వేసి బయటకు నడిచేను. ఆ అమ్మాయి ఒక రూపాయి టిప్‌వేసి నా వెనకాలే నడిచింది.

ఆ అమ్మాయి దృష్టి నాకర్షించినందుకు నాకు చాల సంతోషంగా ఉంది. హోటల్ ఎంట్రన్స్ వద్ద నడక వేగం తగ్గించాను. ఆ అమ్మాయిని మరోసారి దగ్గరగా చూడాలని. అదృష్టం! ఆ అమ్మాయి నా ప్రక్కనే నిలబడి ఉంది.



"సార్" అన్న పిలుపు విని ఉలిక్కిపడ్డాను. ఆ అమ్మాయి కూడా నా వేపే చూస్తోంది: వెనక్కి తిరిగి చూస్తే సర్వరు!— "సార్, మీరక్కడ రూపాయి మర్చిపోయారు అలవాటు ప్రకారం పావలాయే కదా నా టిప్. తీసికోండి సార్" అన్నాడు.

* * * *

నీతి : ఒకే హోటల్‌లో అన్నిసార్లూ ఒకే రకంగా టిప్ వేయరాదు. ●

---

## రిటైర్ మెంటు - ము గిరిజ

ముందుకు వంగినట్టు కనిపించాడు. ప్లాట్‌ఫారం దాటి పోయేట్టుంది. ఆదిత్యావ్ వెంటనే బండిని కంట్రోల్ చేసి ఆపాడు.

ఆత్రుతగా "బాబాయ్!" అంటూ అప్పలరాజును పిలిచాడు.

పలుకలేదు.

ఆశ్చర్యంగా "బాబాయ్! బాబాయ్!!" అంటూ కదిపాడు.

చలనం లేదు.

"బాబాయ్!" అంటూ భోరుమంటూ కౌగలించుకున్నాడు. ఎన్నో కళ్ళు రైలును చూస్తున్నాయి. బ్యాండు వేగం రైలుతో పోటీ పడుతూ ఇంజను వద్దకు చేరింది.

"అప్పలరాజు జిందాబాద్!" అంటూ నినాదాలు మిన్ను ముట్టాయి. సంఘం ఒక్కటిగా ఎలుగెత్తి పిలిచింది "అప్పలరాజు జిందాబాద్!!" అని. మరొకసారి వందల కొలదీ దండలు పైకి లేచాయి పోటీ పడి అప్పలరాజు మెళ్ళో వెయ్యటానికి.

అందరికీ ఆశ్చర్యం వేసింది అప్పలరాజు కనుపించక పోయేసరికి. ఆదిత్యావ్ అప్పలరాజు శవంతో భోరుమంటూ దిగాడు.

లేచిన చేతులు చలనం లేక దిగిపోయాయి. బ్యాండు మేళం ఆగిపోయింది.

ప్లాటుఫారమంతా ఈ వార్త పాకిపోయింది. క్షణం సేపు గాలి స్తంభించి పోయింది.

బ్యాండులో సన్నని విషాద సంగీతం మొదలయింది.

శవం మెడలో వందల కొలది దండలు పడ్డాయి. "అప్పలరాజు జోహార్!" అన్న నినాదాలు మిన్నుముట్టాయి.

కానీ......

చదువూ సంధ్యా అబ్బక ఉద్యోగం లేక అదుపూ ఆజ్ఞా లేక అడ్డగాడిదలా తిరిగే కొడుకు మాకరాజు బార్‌లో పెగ్ మీద పెగ్ తాగుతున్నాడు, మా అయ్యకు రేపు డబ్బు వస్తుంది. బాకీ మొత్తం క్లియర్ చేస్తానని.

'కట్నం బకాయి తీసుకు రాకపోతే నీకు పుట్టిల్లే గతి' అని పిల్లలతో సహా గెంటపడ్డ కూతురు పావని కళ్ళన్నీ వొత్తులు చేసుకొని చూస్తోంది. తండ్రి రాక కోసం... రేపటి నుంచి తన కాపురం గురించి ఆలోచిస్తూ...

ఇంకెంతకాలం మాకీ కిటికీ చెర? రేపు ప్రావిడెంటు ఫండు వస్తే మా జీవితాలకొక మధురమైన మార్గం ఏర్పడుతుందన్న ఆశతో ముందు జీవితం గురించి ఎవరికి వారే కలలుకంటూ మూడు కిటికీలలో కూర్చున్న ముగ్గురు పెళ్ళికాని అమ్మాయిలు.

ఇంక తన భర్త ఇల్లు కదలడు - తనకు తోడుగా నీడగా వుంటూ పసుపు కుంకుమలతో తనను కడతేర్చుతాడని ఊహల్లో తేలిపోయి భర్త రాక కోసం ఎదురు చూస్తోంది ఆ యింటి పిచ్చి యిల్లాలు.

తల నెరిసిన ఒక పెద్దాయన శవాన్ని చూసి అన్నాడు—సమస్యలు తీరని ఉద్యోగికి "రిటైర్‌మెంట్ చావులాంటిది".

---

TRAVEL TO INDIA

FOR COLLEGE CREDIT

January 2, 1991 thru January 24, 1991

Undergraduate students receive 3 credits for the Course. Adults are also welcome to travel for pleasure. You will cover 14 cities -- New Delhi, Agra, Jaipur, Calcutta, Bhubaneswar, Puri, Hyderabad, Bangalore, Mysore, Madras, Cochin, Goa, Pune, and Bombay.

Cost per person of $3,450 will cover economy air fare from New York to India and back, air fare for ALL domestic flights in India, accommodation in 5-Star hotels based on double occupancy, three FULL meals a day, costs of excursions by motor coach and motor boat, and ALL entrance fees to monuments, museums, cultural events, baggage handling and porterage.

For further information, please write to Professor Anand Mohan, ACE Program, QUEENS COLLEGE, City University of New York, Flushing, New York 11367 or call him at home (718) 723-4641.

# ఏమని పాడుదునో-15



చిత్రమైనది విధి నడక-
పరిశోధనే ఒక వేడుక!
రాజులె, రారాజులె కాని, వీరాధి వీరులె కాని
చిరవీగుట చెరిగాని; విధిని గెల్చుట ఎవరి తరము?
సత్యవిరతుని పతిని బాసి దాసియైనది చంద్రమతియే
తల్లి దండ్రి గురువు తానై కన్నబిడ్డను పెంచలేదే?
అడవిలోన కుములుటే శ్రీరామ గీత;
అపనిందతో వెలియౌటయే సతి సీత రాత!
తప్పలేదే విధి బాధలు వారికైనా!
తప్పునా సామాన్యులకు ఈ వేదన?

## చిత్రమైనది విధి నడక

'సాధనా ఫిలిమ్స్' బేనర్ క్రింద ఎల్.వి. ప్రసాద్ దర్శకత్వంలో 1950లో విడుదల అయిన 'సంసారం' సినిమాలో ఆ చిత్రానికి సంగీత దర్శకత్వం కూడా నిర్వహించిన సుసర్ల దక్షిణామూర్తి పాడిన పాట ఇది. (తెర మీద అభినయం ఎన్టీ రామారావు.) నిజానికి ఈ పాట 'బ్యాక్ గ్రౌండ్ సాంగ్' అనిపించుకుంటుంది. 'సంసారం' అనే తెలుగు మాటలో ఎంతో విస్తృతమైన అర్థం వుంది. ఇల్లు, కుటుంబం, కష్ట సుఖాలు, సెంటిమెంట్లు అన్నిటినీ ఇముడ్చుకున్న ఆ మాట విస్తృతార్థం అంతటినీ ప్రతిబింబించే కథ ఎంత తేలికగా కనిపించినప్పటికీ (వన్నయభట్టు దగ్గర్నించీ సంసారం గడ్డిపోచ అన్న మహనీయులే కదా!) అంత అనుభవనీయం విశ్వజనీనం అయినది మరొకటి లేదన్న ధైర్యంతో 'సింగ్యులర్'గా రూపొందించినా ప్రేక్షకుల్ని విశేషంగా ఆకర్షించిన సినిమా 'సంసారం'. ఆత్రేయ రాసిన 'ఎన్జీవో' నాటకంలో కథ కొంత ఇందులో వుంది. ఈ పాట వస్తున్నంత సేపూ తెర మీద ఎన్టీ రామారావు 'చిత్రమైన నడక' ఒకటే నడుస్తూ కనబడతాడు. దారిద్ర్యం, నిరుద్యోగం, ఈతి బాధలు తట్టుకోలేక ఇల్లువదిలి పారిపోయిన సంసారి నడక 'విధి నడక' లాగే 'చిత్రంగా' వుండొచ్చు. కాని, అరిగిపోయిన చెప్పులతో, చిరిగిపోయి రెండు కాళ్లూ మడత పెట్టుకున్న ప్యాంటులో రామారావు నడక 'చిత్రం'గానే వచ్చింది. ప్యాంటు కాళ్లు మడత పెట్టుకుని ఎన్టీ రామారావు మనకి నేత్రానందం కలిగించిన అనేక చిత్రాల్లో ఇదే మొదటిది కావచ్చు. పాటలో వున్న విషాదపు ధ్వని గొప్పతనం వల్ల రామారావు ప్రేక్షకుల సానుభూతిని మారగొని నటనలో ఏ మాత్రం విషాదం ఒలికించ లేకపోయినా గొప్పనటుడై నిలిచిపోయాడు. అది ఆ పాట గొప్పతనం తప్ప మరేమీ కాదు!

సంసారం, సంసారం!
ప్రేమ సుధాపూరం, నవజీవన సారం
॥సంసారం॥
ఇల్లాలొకర్తె సేవ; యజమాని ఇల్లు ప్రోవ
కలకలలాడే పసిపాపలు వెలువారే
॥సంసారం॥
తన వారెవరైనా దరి జేర ప్రేమ మీర
ఆదరించు వారి అనురాగావు సంసారమె
॥సంసారం॥
సంసార సాగరాన కష్టాలనంతమైనా
వెరువని వారే సుఖజీవను లెప్పుడైనా

ఘంటసాల పాడిన 'సంసారం' సినిమా 'టైటిల్ సాంగ్' ఆ నాటి హాంటింగ్ మెలోడీస్‌లో ఒకటి అంటే అతిశయోక్తి కాదు. 'మేలా' అనే హిందీ సినిమాలో నౌషాద్ స్వర పరచగా మహ్మద్ రఫీ పాడిన 'యహ్ జిందగీకీ మేలే' అనే పాటలోని విరుపులు కొన్ని ఈ పాటలో చాలా స్పష్టంగా వినబడినప్పటికీ తెలుగు సినిమా ప్రేక్షకులు (అనాటి సినిమా పత్రికలు కూడా) ఉదారంగా క్షమించేశారు. దీని మాటకేమి? 'బర్‌సాత్' అనే రాజ్‌కపూర్ సినిమాలో శంకర్-జైకిషన్ సంగీత బాణీ కట్టిన 'జియా బేకరార్ హై' అనే పాటని మక్కీకి మక్కీ కాపీ కొట్టి 'సంసారం' సినిమాలో 'కల నిజమాయెగా, కోరిక తీరెగా!' అనే పల్లవితో ఏ రకమైన కవితా ప్రయోజనమూ లేని పాట ఒకటి పెడితే కూడా; కనీసం పదిహేనేళ్ల పాటు విని, తిరిగి పాడుకున్న పెద్ద మనసు తెలుగు ప్రేక్షకులది! సినిమా పాటలకి ఏ ఇతర ప్రయోజనం కన్నా కూడా వినోద ప్రయోజనం ముఖ్యం అని ఏకపక్షంగా వచ్చిన హిందీ పాట "యహ్ లే జా మొహబ్బత్ సే ఇన్‌కార్ కియా హోతా" ట్యూన్ యథాతథంగా వాడుకుని "నగు బాటు కదా ఎటులో; దిగులాయెనయ్యో మదిలో; సొగసైన క్రాపు పోయె- నగుమోము చిన్నబోయె" అనే మకుటంతో ఒక పాట పెట్టి రేలంగి మీద పిక్చరైజ్ చేయించి అఖండ వినోద విజయం సాధించారు.

అలా అని స్వంత ట్యూన్లతో దక్షిణామూర్తి మరే మంచి పాటలూ పాడించలేదని అనుకోకూడదు.

అందాల చందమామా!
నిన్ను వలచి, అలలు లేచి, ఎగసినాయే
భామా!
(బల్) మురిసెనే చందమామా!
వలపు తీర, చయూ రమ్మని ఇచే
రమ్మని, భామా!
నిను - పిలిచెనే చందమామా!
అలిగిలిచేని వృథా కాదటే సొగసూ
వయసంతా?
ఏపాటి మనసైనదేమో, నే-
తాళలేకున్నాడె నీ రాజు-
ఈడు జోడు నీకు ఈ రాజు
(నిటి రాజు!)

ఈ పాట రచనలో, సంగీత బాణీలో ఎంత తెలుగుతనం నిండి వుందో పాడిన ఘంటసాల, అభినయించిన నాగేశ్వరరావు అంత నిండుతనం సమకూర్చి పెట్టేరు.

'సంసారం' సినిమాలో పి. లీల పాడిన ఒక జోల పాట - (కవిత అంతగా చెప్పుకోదగ్గది కాకపోయినా) - ట్యూన్ చాలా మంచిది అమరినది వుంది:—

ఏడువకు, ఏడువకు నా చిట్టి తండ్రీ.
భావి భారత బాల వీరుడవు నీవు!
పుట్టినావు ఈ వీరపుణ్యదేశాన
మన దేశమున పాప ఏడువగరాదు.
బాలచంద్రుడు నిన్ను పరిహసిస్తాడు,
వీర శివాజి నిను వెక్కిరిస్తాడు!
నిలుపరా, నీ జాతి పూర్వ శౌర్యాన్ని!
తెలుపరా, నీ తల్లి దివ్య తేజాన్ని!

ఈ పాటల రచయిత సదాశివ బ్రహ్మం అని నాకు జ్ఞాపకం. వీటిలో 'సంసారం' అనే టైటిల్ సాంగ్ ఎక్కడైనా అరుదుగా దొరకొచ్చుగాని మిగిలిన వేవీ వినడానికి లభ్యం కావు.







— భరాగో

---

ఎంతటి పరిశీలనా శక్తి గలవారైనా, ఒక స్థిరమైన ప్రాపంచిక దృక్పథం లేని వారెవ్వరూ గొప్ప రచనలు చేయలేరు. గొప్ప రచయితలు ఎరిగిన వ్యక్తుల మీద జరిగిన సంఘటనలు తీసుకొని కథలు రాయరు. వాస్తవ జీవితం నుండి వారి వారి ప్రాపంచిక దృక్పథం మేరకి జీవిత వాస్తవాలు గ్రహిస్తారు. వాటిని వ్యక్తం చేసేందుకు అవసరమైన సంఘటనల్నీ, పాత్రల్నీ, సన్నివేశాలనూ కల్పిస్తారు. అంతా కల్పనే అయినా వారి చిత్రణతో ఆ కల్పన జీవితమంత సహజంగా కనపడుతుంది.

సేకరణ :- తవుటు నాగభూషణం

—కాళీపట్నం రామారావు

---

"మా టీచర్- బాతుకి ఎన్ని కాళ్ళని అడిగితే మూడు అని చెప్పాను."

"అదేమిటి? బాతుకి రెండు కాళ్ళే గదా!"

"మరి మా క్లాసులో అందరూ నాలుగని చెప్పారు."

— షేక్ కరీముల్లా (బాపట్ల)

తెలుగువారికి ప్రత్యేక వసతులతో తెలుగు వ్యవహారం

# TASNEEM, M.D.,

PEDIATRICS

Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**

# LAKSHMI VADAPALLI, M.D.

Board Certified in Internal Medicine

* SPECIALIZING IN DIABETES *

New Patients Always Welcomed

Accept Co-Med, Medicare, Pro-Care, Healthways

**(201) 821-0873**

**1950 Highway 27**
**North Brunswick, NJ 08902**

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available

**WITH BEST COMPLIMENTS FROM**

Dr. PRASAD R. GUDAVALLI

and

GOOD CARE NURSING AGENCY

1 Hanson Place, Suite 1412
Brooklyn, NY 11243

**(718) 622-4300**

Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

## *NEETHA CORALS*

IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

* 4 Blocks from Sam & Raj
* 2 Miles from Hindu Temple via Northern Boulevard
* Open 7 days by appointment
* Mail Orders Welcomed

**(718) 779-2947**




ఆంబోతు పెద్దబజార్లో మధ్యగా నుంచుంది. పొడవైన, నిడివైన పెద్దబజార్లో బుసలుకొడ్తూ నందికేశ్వరుడిలా నుంచుంది. ఆంబోతు తెల్లగా, ఎత్తుగా మంచుకొండలా వుంది. ఆంబోతుకి అంత కోపం రావడం ఎవ్వరూ చూడలేదు.

పెద్దలు కొందరు ''నాయనా! నందీశ్వరా! శాంతించు తండ్రీ!'' అంటూ మొక్కుతున్నారు. ఆంబోతు శాంతించినట్టు లేదు. బుసలు ఆగలేదు. మట్టి చిమ్మడం మానలేదు. పెద్ద ముత్తయిదువులు కొందరు గంగడోలు దువ్వి ''నందికేశ్వరా కోప మెందుకయ్యా!'' అని అంటుంటే తోక విసరడం తగ్గింది కాని, విసవిస తొక్కుళ్ళు తగ్గలేదు. కూర లమ్మేవాళ్ళు తోటకూర నోటికందిస్తే విదిలించి కొట్టింది. కృష్ణ మంచి నీళ్ళు తెచ్చేవాళ్ళు కావిడి నీళ్ళు ముందు పెట్టి ''తాగవయ్యా'' అంటే తాగినన్ని తాగి కడవలు తన్నేసింది.

ఊరు పూరంతా కంగారుగా పెద్దబజార్లోకొచ్చి నిలుచున్న సమయాన రంగయ్య తన చిల్లరకొట్టు కెళ్ళడానికి వీధిలోకొచ్చాడు. వీధిలోని జనాన్ని చూసిమరి కొంచెం ముందుకొచ్చాడు రంగయ్య. రంగయ్యని చూసిన ఆంబోతు అంతెత్తు ఎగిరింది. కాలసర్పంలా గాల్లో తోక ఆడించింది. చెవులు దద్దరిల్లేటట్టురంకె వేసింది. పాతాళం బద్దల య్యేట్టు నేల తొక్కింది. పరమ భయంకరంగా తనవైపు పరుగెత్తుకొస్తున్న ఆంబోతుని చూసిన రంగయ్యకు తారెత్తింది. గోచీ వూడిపోతున్నా లెక్కచేయక పరుగు లంకించు కున్నాడు.

ఇంటిదాకా తరిమింది. వాకిటి ముందు నుంచుని గిట్టల్తో నేలరాస్తూ హుంకరించడం మొదలెట్టింది. రంగయ్య సొగిలపడ్డాడు. ఆంబోతు రంకె లాపలేదు. మొత్తుకున్నాడు, లబోదిబోమన్నాడు. ఆంబోతు ఆగ లేదు. కరివేపాకు, కొత్తిమీర పెట్టబోయాడు. వాటిని చూస్తూనే విసిరికొట్టింది ఆంబోతు. రంగయ్యకు తెలుసు ఆంబోతు ఎందుకొచ్చిందో! ఇంట్లోకెళ్ళి తట్టల్తో తట్టెడు కందులు పోసుకొచ్చి భయం భయంగా ఆంబోతు ముందు పెట్టాడు. ఆ కందులు చూసి ఆంబోతు ఆగింది. ఆ కందులన్నీ తిని తట్ట శుభ్రంగా నాకి పరమ సాధువులా నడిచి వెళ్ళి పోయింది.

ఆ అడ్డెడు కందులు!

ఉదయం సుబ్బమ్మ తీసుకొచ్చినవి. సుబ్బమ్మ ఇంట్లో నూకలు లేవు. దానికి తోడు అల్లుడొచ్చాడు. ఇంకో గతి లేక ఇంట్లో వున్న అడ్డెడు కందులు రంగయ్యకు అమ్మజూపింది. నాలుగు రూపాయిల కందులకి రూపాయి మించి ఇవ్వనన్నాడు. ఇదేం అన్యాయం అంటే కేకలు. ఊళ్ళో అల్లుడున్నాడు. సిగ్గుపడిపోయిన సుబ్బమ్మ అల్లుడికి అన్నం, కూరా వండి తను పస్తుండాలి అనుకుని మారుమాటాడ కుండా ఆ ఒక్క రూపాయి తీసుకెళ్ళింది. ఆంబోతు వెళ్ళిపోయింతర్వాత రంగయ్య తాపీగా వూపిరి పీల్చు కుని పొద్దున్న లాభం గుబలోకొచ్చిందే అని బాధ పడుతూ కొట్టుకెళ్ళాడు. కొట్టు దగ్గర కూర్చుని గల్లాపెట్టెకు దణ్ణం పెట్టుకుని కళ్ళు తెరిచాడో లేదో ఎదురుగా రౌడీ వీరడు నుంచొని వున్నాడు.

రౌడీ వీరడంటే రక్తం తాగుతాడని పేరు. వాడు నెత్తురు తాగాడో లేదో కాని వాడ్ని చూస్తే కాల యముణ్ణి చూసినట్టుంటుంది. నల్లతాచులా సన్నగా బారెడు మనిషి. చింతనిప్పల్లాంటి కళ్ళు. ఎప్పుడూ మనిషి వూగుతుంటాడు. తాగి వూగుతున్నాడో, ఆ మనిషి తీరే అంతో తెలియదు కాని, ఆ వూపు చూసి జనానికి గుండె చిక్కబట్టుకుపోతోంది. ఆ వూపు లాగా మాట కూడా సాగదీస్తాడు.

''ఏం రంగయ్యబాబు పది రూపాయలుంటే ఇస్తావేంటి?'' అన్నాడు వీరడు.

''బావుందయ్యోవ్, నిన్ననేగా ఐదు రూపాయిలు తీసుకెళ్ళావ్!'' అన్నాడు కంగారుపడ్తూ రంగయ్య.

''నిన్నటికీ ఇవ్వాల్టికీ నువ్వేం బేరాలు చెయ్యలేదా? ఏ రోజు అవసరం ఆ రోజే''

''ఇప్పుడేం లేదు పో! బోణీ కాలేదు''

–''పోనా...పోనా'' సూటిగా చూస్తూ అన్నాడు.

వీరడు ''రంగయ్యా! ఆ పెసలు పల్లిపేటి పెసలు...'' అంతే, రంగయ్య పడిపోయాడు. ''ఓరి నీ అమ్మ కడుపు బంగారంగాను, ఎందుకురా గోల- ఇదుగో పది తీసుకో'' అని రొండినుంచి పది తీసిచ్చాడు. వీరడు ఆ పది రూపాయల్తో గాలిగోపురంలోకి వచ్చి అక్కడున్న బిచ్చగాళ్ళకు తలో రూపా యిచ్చి ఇంటికెళ్ళిపోయాడు.

వీరడి బెడద ఒక్క రంగయ్యకే కాదు. ఊళ్ళో చాలామందికి వుంది. కాల్లో దిగిన తుమ్మముల్లు లాంటివాడు వీరడు. తుమ్మముల్లు తీస్తున్నకొద్దీ విరుగుతుంది.

ఒకసారి బంగారం తాకట్టు పెట్టుకుని అప్పలిచ్చే భూషయ్య దగ్గరకెళ్ళాడు వీరడు.

''భూషయ్యగారూ! అర్జంటుగా అవసరం వచ్చింది. ఓ వంద రూపాయిలు కావాలి'' అని అల్లుడడిగినట్టు అడిగాడు.

''ఆహా- అలాగా! వంద చాలా? ఎవడి తాత సొమ్ము ఇమ్మంటావ్?'' అన్నాడు భూషయ్య.

''తాతలు సంపాదిస్తే మేమంతా మీ దగ్గర కెందు కొస్తామండీ? నిన్న రాత్రి సీతాలు నాన్నాడు, బుచ్చెమ్మ చెవి పోగులు ఎంత ఖరీదు చేశారు?'' అన్నాడు వీరయ్య.

భూషయ్య నీళ్ళు కారిపోయి ''ఒరేయ్! వంద కావలసిందేనా?'' అని దీనంగా అడిగాడు.

భూషయ్య దగ్గర వంద తీసుకుని సీతాలు కూతు రికీ, బుచ్చెమ్మ కూతురికీ పెళ్ళిళ్ళు జరుగుతుంటే చెరో యాభై పసుపు కుంకుమ కింద చదివించి ఇంటికెళ్ళిపోయాడు. ఇహ లాభంలేదనిభూషయ్య, రంగయ్య తీర్మా నించుకుని రహస్యంగా పథకం వేశారు. జగ్గడ నే రౌడీని పిలిపించారు. వీరణ్ణి చంపి, కిష్టలో పారేస్తే ఐదొందలిస్తా మన్నారు. సరేనన్నాడు జగ్గడు. డబ్బు తీసు కున్నాడు. తెల్లారేసరికి వీరడి శవం నీళ్ళలో తేలా లన్నారు. ''ఓ'' అని వెళ్ళిపోయాడు జగ్గడు.

తెల్లారింది. పీడ విరగడైపోయిం దనుకున్నారు ఇద్దరూ.

''భూషయ్యగారూ'' వాకిట్లోంచి కేక. అది వీరడి గొంతు. వీరడి దయ్యం కాదుగదా!

భూషయ్య అదిరిపడ్డాడు.

''భూషయ్యగారూ!''

వణికిపోతూ వీధిలోకొచ్చాడు భూషయ్య.

వీరడు నవ్వుతూ ''ఐదొందలు కావాలండీ'' అన్నాడు.

''ఐదొందలా...'' అన్నాడు భూషయ్య

''మరి జగ్గణ్ణి చంపి కిష్టలో తోసెయ్యద్దండీ...''

మారుమాటాడకుండా ఐదొందలిచ్చాడు భూషయ్య.

రంగయ్య ఇంటిముందు ఆంబోతు హుంకరిస్తోంది. గిట్టల్తో నేల తవ్వి చిందరవందర చేస్తోంది.

రంగయ్య నిశ్శబ్దంగా అరబస్తా పెసలు ఆంబోతు ముందు పెట్టాడు.

సత్యం శంకరమంచి.

తె. క. స. ఆంధ్ర జ్యోతి. పోటీల బహుమతి కార్టూన్లు





# When you need to make the right move.



Triveni Gurikar

Sales Representative
1236 Route 46
Parsippany, NJ 07054
201/335-6400 or 201/335-0118



DEGNAN & BOYLE REALTORS
THE SIGN OF EXPERIENCE

ITS

## Independent Travel Services

We Handle:

Itinerary Planning
Airline, Hotel, and Cruise Reservations
Special Package Tours, Group and Charter Reservations
International and Domestic Tours
Rail Travel, Corporate Travel, Car Rentals
Airport- Hotel Transportation
Visas and Passports
And Club Med

We Determine The Best Rates According to Client Needs
Personal and Professional Travel Planning
Fully Computerized

We Also Provide Cruise Videos

All Major Charge Cards Accepted

Phone (215) 670-2668

1111 Independence Ct.
West Lawn, PA 19609
Prabha V. Maruvada
Travel Consultant

# Swarna Jewelers

284 Queen Anne Road, Teaneck, NJ 07666

**Phone: (201) 836 - 8802 Fax : (201) 836 - 4640**

*Dealers in*

**22 Kt / 24 Kt Jewelery & Gold**

Bangles — Coins
Chains — Bars
Rings — Kadas
Necklaces

We specialize in
**MAIL ORDER AND EXHIBITION SALES**
*Call for details on venue and time for*
EVENT NEAREST TO YOUR PLACE

**ALSO REGULAR PERSONALIZED SALE BY APPOINTMENT DURING WEEK DAYS BETWEEN 10 AM TO 8 PM**
**Krishna Rao & Jayabharathi Korapati**

- **Latest Designs**
- **Reasonable Price**
- **Excellent Workmanship**
- **Guaranteed Quality**

FROM ROUTE 80 E AND NJ TURNPIKE N: Take Exit 70, and follow 70B for Teaneck; Turn Left on Third Light for Queen Anne Road; FROM ROUTE 4: Take exit for Queen Anne Road. FROM NY CITY (WASHINGTON BRIDGE): Take Route 80 Local and Exit 70 and then Take Left on First Light and Left on Third Light for Queen Anne Road.

## ANSWERS TO THIS MONTHS'S 20 QUESTIONS

K.V.RAO

1. I am sure you have guessed all the 10 cities : In order of population, they are : New York, Chicago, Los Angeles, Philadelphia, Houston, Detroit, Dallas,San Diego, Phoenix, and San Antonio. (3 from Texas !).New York and Philadelphia are 90 miles apart.
2. Monteplier, VT.
3. Chicago, Los Angeles, Philadelphia and Detroit.
4. Boston (Massachusets)and Providence (Rhode Island)
5. Philadelphia !
6. Bismark (N.Dakota), Pierre (S.Dakota) and Jefferson City (Missouri).
7. Not Wayne, NJ ! A Pennysylvanian town called Johnstown is "well known"for worst floods in 1889, 1936 and 1977.
8. Los Angeles.
9. San Francisco, 1945.
10. Oxford, Maine.
11. Oldest existing public school in USA is a Boston Latin school in Boston, opened in 1635.
12. "T".
13. "Atlantic Monthly" published from Boston, published from 1857.
14. Greatest snowfall on a single day (24 hrs) was on 4.21.1921 in Silver Lakes, Colorado.
15. Tallest lighthouse of USA is at Cape Hatteras off N.Carolina coast.
16. United States' "longest beach" is in Padre island (Texas)is 113 miles long and is a barrier island, like Fire Island of New York.
17. According to Rand McNally, they are all in California.
18. Nashua, New Hampshire is first; Danbury, CT second; Newark,NJ is 68th, while New York is 82nd in their list.
19. Shopping carts were used in "Humpty-Dumpty" stores of Okalhoma City, OK on 6.4.1937.
20. (a) Memphis, TN;(b) Chicago, IL; (c) Tulsa, OK; (d) Philadelphia; (e) Boston (MA); (f) Cincinnati, OHIO; (g)Chicago, IL; (h) Boston, MA.



## దెబ్బకు దెబ్బ

ఊరి చివర పాకలో వుండే ముసలమ్మ దగ్గర ఆవు, దూడ, ఒక కుక్క, కొన్ని కోడి పెట్టలు, ఒక పుంజు వుండేవి. ముసలమ్మ మంచితనంతో ఊరి వాళ్ళంతా ఆమెకు సాయంగా వుండే వాళ్ళు.

కోడి పెట్టలు మామూలుగానే వుండేవి కానీ పుంజు మాత్రం తెగబలిసి అందరికీ ఆకర్షణగా వుండేది. అది "కొక్కొరోకో" అని కూయగానే తెల్లవారిందని ఊరివాళ్ళు నిద్రలేచి పనులు చూసుకునే వాళ్ళు.

పాకనానుకుని వున్న పొదల కవతల చిట్టడవిలో ఒక జిత్తుల మారి ముసలి నక్క వుండేది. అది ముసలమ్మ కోళ్ళ మీద కన్నేసింది. కానీ పుంజు కాపలా నుంచి వాటిని కాజేయడం దాని వల్ల కాలేదు. పోనీ పుంజునే పట్టేద్దామనుకుంది గానీ వూరి వాళ్ళందరికీ దాని అరుపు బాగా పరిచయం కాబట్టి క్షణాల్లో వెంట తరిమి చంపేస్తారని నక్క ఆలోచించింది. చివరికి దానికో ఉపాయం తట్టింది.

ఎప్పటిలాగా బారెడు ప్రొద్దెక్కే దాకా గింజలూ, పురుగులూ ఏరి తింటూ, మధ్యమధ్యలో పెట్టల్ని హెచ్చరిస్తూ పొదల్లో తిరుగుతోంది పుంజు. ఎండ ఎక్కువ అయ్యాక అది నీడ పట్టులో వున్న దుమ్ములో పొర్లడానికి వెళ్ళింది. దుమ్ములోంచి లేచి రెక్కలు టపటపా ఆడిస్తున్న పుంజు వంకర చూపులు చూస్తూ పొదల్లో వున్న నక్కని చూసి గతుక్కుమంది.

కానీ నక్క వినయంగా "మరేం భయం లేదు అల్లుడూ! కోళ్ళ తిండి మానేసి నేను చాలా రోజులైంది. కానీ సంగీతమంటే మాత్రం నేను చెవి తెగ్గోసుకుంటాను. మీ నాన్న కళ్ళు మూసుకుని రెక్కలాడిస్తూ పొదమీద కూత వేస్తుంటే అడవంతా పరవశించేది. ఆ తండ్రికి తగిన బిడ్డవని అందరూ చెప్పుకుంటుంటే విని వచ్చాను. ఒక్కసారి నీ కూత వినిపిస్తే ఆనందించి వెళ్ళిపోతాను" అన్నది.

తన కూత ఘనత అడవిదాకా పాకిందని పుంజు గర్వపడ్డది. పొదవెక్కి మెడరిక్కించి కళ్ళు మూసుకుని రెక్కలాడిస్తూ బిగ్గరగా కూతవేసింది. ఆ అవకాశం కోసమే చూస్తున్న నక్క అమాంతం గాల్లోకి ఎగిరి పుంజుని నోట కరచుకుని పొదల్లోకి పరుగెత్త సాగింది.

పుంజుకూత విని తిరిగి చూసిన పెట్టలు జరిగింది కనిపెట్టి బిగ్గరగా అరుస్తూ వెంబడించాయి. వాటిని చూసి కుక్కా ఆవూ వెంట బడ్డాయి. అది విని ముసలమ్మ కేకలు పెట్టింది. పొలాల్లో పని చేసుకుంటున్న ఊరివాళ్ళు నక్కని తరిమారు. అది పరుగెత్తి ఒక పొదలో దాగింది.

అప్పుడు పుంజు చిన్నగా, "మావా! పరుగులో నిన్నుమించే వాళ్ళు ఈ అడవిలోనే లేరు. అలాంటిది ఇంకా ఎందుకు తరుముకొస్తున్నారు వాళ్ళు బుద్ధి లేకుండా నోర్మూసుకుని పొమ్మని చెప్పరాదూ!" అంది.

అది విని గర్వంగా తలెత్తి వాళ్ళని పొమ్మని ఊళ వేసింది నక్క. అది నోరు తెరవగానే రివ్వున చెట్టు కొమ్మ మీదకు ఎగిరింది పుంజు. నక్క ఊళ విని రాళ్ళూ, కర్రలు విసిరి చితకగొట్టారు ఊరి వాళ్ళు. కుంటుకుంటూ అడవిలోకి పారిపోతున్న నక్కతో "ఏం మావా? ఎలాగుంది నా దెబ్బ?" అంది పుంజు బిగ్గరగా కూతవేస్తూ.

— ప్రభల జగన్నాథరావు

**వైద్యం**

"మీ అత్తగారు పోయారు. మరణించినట్లు ధృవీకరణ పత్రం రాసి ఇవ్వమంటారా?"

"అక్కర్లేదు. మీరు వైద్యం చేసినట్టు రాసివ్వండి చాలు!"

— షేక్ కరీముల్లా (బాపట్ల)

**JYOTHI SILKS & SAREES**
889 Edwards Road, Suite D23
Parsippany, NJ 07054
(201) 882-2829

Importers & Retailers

SILK SAREES * SILK SAREES * SILK SAREES

Pure Mysore Silk, Zari, Crepe, Plain & Printed Sarees

EVERY SAREE COMES WITH A BLOUSE PIECE

*****

*AND ALSO*

*Custom Made 22K Gold Jewelry*
*Made to Order As Per Samples*


THE TELUGU FINE ARTS SOCIETY, INC.
(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

TELUGU FINE ARTS SOCIETY

తెలుగు కళాసమితి

## MEMBERSHIP APPLICATION FORM

19____(New/Renewal)

MEMBER: ________________ ________________
(Dr./Mr./Mrs./Ms.) Last First

SPOUSE: ________________ ________________
(Dr./Mr./Mrs./Ms.) Last First

CHILDREN/: ________________ ________________
DATE OF
BIRTH ________________ ________________

________________ ________________

ADDRESS: ________________________________
No. Street

________________________________
City State/Zip Code

PHONE: ________________ ________________
Home Office

OCCUPATION: ________________ ________________
Member's Spouse's

I do not have any objection to publish my name/spouse's name/ children's names/chilrdren's ages/dates of birth/address/phone number/my occupation/spouse's occupation/ in TFAS annual directory. (PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE:____________________ DATE:__________

MEMBERSHIP: ( ) LIFE $125 ( ) FAMILY $20/YR
( ) SINGLE $15/YR ( ) STUDENT $10/YR

**Please make checks to TELUGU FINE ARTS SOCIETY and mail along with duly completed application form to:**
**TFAS, P.O. BOX 11104, NEW BRUNSWICK, NJ 08906.**

Children of the members automatically become members of the TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.


**Sari Emporium**

**A UNIQUE SARI AND FABRIC STORE**

Serving Central New Jersey

WHERE EVERYDAY IS A SALE DAY

**Save upto 40%**

16 Marconi Avenue
1341 Corner Oak Tree Road
Iselin, NJ 08830
**(201) 283-4768**

§ Exit 131 off Garden State Parkway-Left at light - First Left Turn - Right at the Light Two Blocks and make a left and find the store at the right shopping center.


Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by THIRD CLASS BULK MAIL. The US Postal Authorities tell us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs about $0.85 per issue. **The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person.** When the magazine is returned to (as we have specified that the address correction is requested) TFAS is charged $0.30 -$0.45 for each such returned issue. **Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES AS SOON AS THEY ARE AVAILABLE.** Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

Change in Address:
Name:______________________________
Address:____________________________

City/State/Zip Code________________

# ఓటరు నవ్విన కారణం



— ముళ్లపూడి వెంకటరమణ

మర్నాడు సుబ్బరాజు రాగానే రామిరెడ్డిగారు కథవంటి కథ చెబుతా విను అని ఆరంభించాడు.

అనగనగా రెండు రాజ్యాలు. ఒకదాని పేరు శబ్ద రాజ్యం. రెండోది నిశ్శబ్ద రాజ్యం. దీనికి ఆ రాజ్యం వారీ పేరు పెడితే, దానికి ఈ దేశంవారు ఆ పేరు పెట్టారు. అసాధ్యపు విషయం అందిస్తానని ఆశ పెట్టి, అందినట్లే నమ్మించి, దాని చుట్టూరా కవిత్వం పైత్యం అల్లి, ఊహా సౌధ చేస్తారని అందు వల్ల అది శబ్ద రాజ్యమనీ, నిశ్శబ్ద రాజ్యం వాదం. మీ దేశంలో గప్‌చిప్‌గా ఉంటారు గాబట్టి మీది నిశ్శబ్ద రాజ్యం అన్నారు వీరు. మీది ఒకటే పార్టీ. రెండో అభిప్రాయం లేదు అని ఎత్తిపొడిచారు. మీదీ అంతే. అభిప్రాయం ఒకటే కాబట్టి పార్టీలు రెండైనా ఒకటికిందే లెక్క. మళ్ళీ మూడోది రాకుండా కట్టు దిట్టం చేసి ఇంకోదానికసలు ఆస్కారం లేనట్టు అభి నయిస్తారు.

మీని రెండు పార్టీలయినా వాటి తాత్పర్యం ఒకటే. కాళ్ళా గజ్జా కంకాళమ్మా వేగూచుక్కా వెలగా మొగ్గా మొగ్గా కాదూ మాటకి నీరూ నీరూ కాదూ నిమ్మలనాయా...ఆట ఆడి ఏది మంచిదో తేల్చుకోవచ్చు అంటూ ఇవతలి వాళ్ళు దెప్పి పొడి చారు.

ఒకటి మాత్రం రైటే. ఆ రెండు పార్టీల్లో పేర్లను తప్పిస్తే పెద్ద తేడా వుండదు. ఒక పార్టీలో రెండు గ్రూపుల్లాటివని. ఒకటి 'క' మరోటి 'ఖ' రెండింటా దుర్మార్గులూ, సన్మార్గులు కూడా ఉన్నారు.

ఒకసారి ఒకవాడలో ఎన్నికలు వచ్చాయి. క, ఖ పార్టీల టిక్కెట్లు కొని ప్లాటుఫారం ఎక్కిన అభ్య ర్థులు ఎవరికీ ఎవరూ ఎందునా తీసిపోనివారే. ఇద్దరూ ఆఫీసులో కుర్రాళ్ళుగా జీవితం ఆరంభించి కంపెనీల డైరెక్టర్లుగా వృద్ధికి వచ్చి రాజకీయాల్లోకి దిగజారిపోయారు. పంచవర్ష ప్రణాళికలు వేసుకుని వంతుల ప్రకారం నోసారి వారూ, నోసారి వీరూ అన్నట్టు పదవికెగిరి ఉట్టి కొడుతూ తొలి ప్రణాళి కలో వ్యవసాయకాభివృద్ధి, రెండవదానిలో పారిశ్రామి కాభివృద్ధి, మూడవదానిలో వర్తక వాణిజ్యాభివృద్ధి, నాలుగవదానిలో అధికార సామ్రాజ్యాభివృద్ధి సాధిం చుకున్నారు— సొంతానికి.

ఎక్కువ డబ్బు గడించారన్న నెపంతో పన్నుల భారం కొద్దిమంది నెత్తిన వెయ్యడం భావ్యం కాదని వాదించి, ఉత్తరోత్తరా తమ ముని మనవలు గడించే దానిమీద కూడా ఆట్టే పన్ను పడకుండా కట్టుదిట్ట మైన చట్టాలు తెచ్చారు. సామాన్య పౌరులుగా, వర్త కులుగా ఉన్నకాలంలో మూరింట యాభై పాళ్ళు ఆ పైగా రాజాగారి ఖజానాకిస్తే, ఇప్పుడు చట్టాలకు చుట్టు తిరిగి దోబూచులాడించడం ద్వారా మాటకి ఐదు వంతుల పన్నుతో సరిపెట్టడం మరిగారు. ఊరందరికీ నప్పారు. ఆ విధంగా వారిద్దరికీ ఆ వాడలో చాలామంది ఎంతో ఋణపడి ఉన్నారు. 'దొంగాట' ఆడడంలో ఒడుపులు తెలియడమే ప్రజాస్వామ్యంలో తాత్పర్యం అన్న ధర్మాన్ని ప్రతి ష్ఠించారు. అందువల్ల తప్పు చెయ్యడం తప్పు కాదని, దొరికిపోవడమే తప్పు అనీ, చేతకానివాడు ఆటలో ఉంటే ఆట చెడుతుంది కాబట్టి వాణ్ణి ఖైదులో దాచేసి ఆట చూస్తూ కొత్త ఒడుపులు ఆలోచించు కుందుకు సావకాశం కలిగించాలనీ, ఇలా అందరికీ సమానావకాశాలు కలిగించడమే ఈ వ్యవస్థలో గొప్ప దనమనీ శాస్త్రం ఏర్పరచారు. దాన్ని చట్టాల మీదకు వ్యాఖ్యానాలుగా రూపొందించి చక్కగా విషయం ప్రస్తావించారు.

ఈ విద్యలో దీని ప్రయోగంలో ఆ ఎన్నికకు నిల్చిన అభ్యర్థులిద్దరికిద్దరూ ఘనులే. అందువల్ల ఎవరికి ఓటు వెయ్యాలీ అన్నది అక్కడి ప్రజలు ఓ పట్టాన తేల్చుకోలేకపోయారు. లాటరీలు వేసుకునీ, కందదీసుల చేత ఏదో ఒక చీటీ ముట్టించీ, కాళ్ళా గజ్జా కంకాళమ్మా ఆడీ, రెమ్మలు పట్టుకుని "ఐ లైక్ యూ, ఐ లైక్ యూనాట్" అంటూ ఒక్కొక్క ఆకే తుంచేసే దొరల పద్ధతి మీదా ఎవరికి ఓటు వెయ్యాలీ, ఫలానావాడికి వెయ్యాలా కూడదా అనే మహా సమస్యను పరిష్కరించుకోసాగారు. ఈ లాటరీ పద్ధతి మీద నమ్మకం లేక సొంతంగా ఆలో చించాలని సరదాపడ్డ జనులు తమచేత 'ఆలోచింప జేయడానికి' సైకాలజిస్టులు—అంటే మనస్తత్వం గ్రహించి మన మనసులో మాట ఏమిటని తమ మనసులో తోచిందే చెప్పి ఒప్పించే ఇంద్రజాలికు డన్నమాట—వాళ్ళ దగ్గరకెళ్ళారు. మళ్ళీ పాపం ఆ ఖర్చు మీరేం పెట్టుకుంటారని, ఎన్నికల అభ్యర్థులే సొంత ఖర్చు మీద వీధివీధినా సైకాలజిస్టు షాపులు తెరిపించి ఉచిత వసతి ఏర్పరచి వాళ్ళ ద్వారా నిర్ణయం చేయించారు.

ఇవన్నీ చూసి ఈ పద్ధతులు అనుసరించడం, వసతులు వాడుకోవడం చేతగాక తికమక పడుతున్న బి.సి. పౌరుడొకడు ఎటూ తేల్చుకోలేక ఇంట్లోనే ఉండిపోయాడు. అవతల పోలింగుకు వేళ పూర్తి కావచ్చింది. ఊళ్లో పిల్లా మేకా అంతా ఓట్లు వేసేశారు. అప్పటికి తేలిన లెక్కలు చూడగానే అంతా హాహాకారాలు చేశారు. అభ్యర్థులిద్దరికీ చెరి సమానంగా పడ్డాయి ఓట్లు. ఎవరు గెలిచినట్లు? ఎవరికీ ఏమీ పాలుపోలేదు. ఇంత ప్రయాసా, ఇన్ని లక్షల ఖర్చూ దండగ అయిపోతుంది. ఓటు వేసిన వారెవరైనా ఉపసంహరించుకుంటే బాగుండునని

# ఓటరు వచ్చిన కాలం-ముగింపు

తోచింది. ఇంకో గంట టైముందనగా తిరిగి ప్రచారం సాగింది, ఉధృతంగా ఈసారి మీ ఓటు నాకు వెయ్యండి, నేను మీకు ఫలానా పన్లు చేసి పెడతాను. విదేశాంగ శాఖలో ఉద్యోగం వేయిస్తాను. అందులో మీకు గిట్టనివాళ్ళుంటే వాళ్ళను బర్తరఫ్ చేయిస్తాను. నా ప్రత్యర్థికింత ప్రజ్ఞలేదు అనే ప్రచారం బదులు కొత్త వివాదం ఆరంభమైంది. వాడికేసిన ఓటు లాగేసుకోండి. తూ నా బొడ్డు అనండి. మీలో ఏ ఒకరైనా మీది లొసుగు ఓటు అని ప్రకటించండి. నిన్న రాత్రి మూడు ఖూనీలుచేశాడనండి. చెప్పరాని పార్టీ మనిషనండి. విదేశవాళీ గూఢచారినండి. మీరు ఓటేసిన వ్యక్తి ఎంత దుర్మార్గుడో మీకు బొత్తిగా తెలీదు. వాడింట్లో పెద్ద కుక్క వుంది. మీరు అక్కడికెళ్తే కరుస్తుంది...ఆ! మా కుక్కా! మా కుక్కను గంటలోచంపేస్తాముగా! లేదా పళ్ళు పీకించేస్తాను...అసలు మీరు ఓటేసిన వాడివి కట్టుడుపళ్ళు మీకు తెలుసో తెలీదో. అంతెందుకూ వాళ్ళింట్లోకెళ్ళి ఆ పుస్తకాలు ఓసారి చూస్తే సరి-వాడికి ఓటు వేయడం ఎంత పొరబాటో, ఎంత దేశ ద్రోహమో మీకే తెలుస్తుంది. అసలు వాడి ఆస్తెంత. అన్నీ కలిపి పాతిక కార్లు లేవు, వంద మేడలు లేవు, లక్ష ఎకరాలు మించి భూమిలేదు. అంతా హంగు బోలెడున్నట్టు. అంచేత ఎలాగైనా వాడికి మీరు వేసిన ఓటు ఉపసంహరించుకోండి... అంటూ శతకోటి విధాల ప్రచారం చేశారు. పోలింగుకు యింకో పది నిమిషాలు టైముందనగా హఠాత్తుగా తెలిసింది— ఒక దౌర్భాగ్యుడు, మూర్ఖుడు లేదా ఒక జీనియస్ ఒక దేశ రక్షకుడు ఒక మహా పౌరుడు ఇంతవరకూ ఓటు వెయ్యలేదని తెలిసింది. అతను ఎటూ తేల్చుకోలేక గోళ్ళు తినేస్తున్నాడనీ, ఇంకాసేపుంటే వేళ్ళు తినేస్తాడనీ ఆనక ఓటు కాయితం పట్టుకుందుకు వేళ్లుండవనీ త్వరగా వెళ్ళి వాణ్ని కేకేసుకొచ్చి ఓటు వేయించాలనీ అన్నారు. అయితే కాసేపు ఆగుదాం. "మొండి చేతులతో ఓటు వేసిన పౌరుడు" అని డ్రమెటిక్‌గా ఫొటోలు తియ్యొచ్చు అన్నారు పత్రికల ఫొటోగ్రాఫర్లు. ఎడిటర్లు కూడా వాళ్ళను బలపరచి సంపాదకీయాలు రాశారు. లిప్ సర్వీస్‌మెన్ పుంజుకున్నారు. ఈ ధోరణిని హేళన చేస్తూ బ్రిటన్ వ్యంగ్య వ్యాసాలు ప్రసారం చేసింది. అక్రూర సమితి ఊరేగింపులు జరిపింది—ఆ ఓటరుచేత గోళ్ళూ వేళ్ళూ తిననివ్వడం ఘోరమని పౌర హక్కుల సమితి మేలుకుని నిరసించింది...ప్రతి వాడికీ తన గోళ్ళూ వేళ్ళూ కొరుక్కు తినే హక్కు ఉండాలనీ అది ఓటింగుమీద అతని అభిప్రాయం ప్రకటించడం కిందకి వస్తుంది కాబట్టి రాజ్యాంగరీత్యా అభిప్రాయ స్వాతంత్ర్యం రక్షించాలని వాదించింది. గోళ్ళు—రాజ్యాంగం అనే గ్రంథం త్వరలో ప్రకటిస్తున్నట్టు ప్రకటించింది. పాక్ అధ్యక్షుడు అమెరికా, ఇండియాకు తోడ్పడరాదని తీవ్రంగా ప్రకటన చేశారు. రాజాజీ స్వతంత్ర పార్టీ లక్ష్యాలను వివరించారు. ఈ లోపల ఎన్నికల అభ్యర్థులు వారి మందీ మార్బలం ఆ ఓటరు ఆచూకీ కనుక్కుని వెళ్ళి అతన్ని మోసుకు వచ్చేశారు పోలింగ్ బూత్ దగ్గరికి. వెయ్యి ఓటు వెయ్యి అన్నారు. ఇద్దరూ తుదిసారిగా చెరొక నిమిషం తమ శక్తిని, వాగ్ధాటిని, బుర్రను వాడేసి ఇరవై సెకండ్లలోనూ అరవై రోజుల ప్రచారసారం ఇమిడ్చి మాట్లాడారు. ఓటు ఎదటి వెధవగారికి ఎందుకు వెయ్యరాదో వివరిస్తూ చివరికి ఉభయ పక్షాల తరఫునా గొప్ప పదవులలో ఉన్న పెద్ద నాయకులిద్దరిచేతా ఇద్దరికిద్దరూ ట్రంకు టెలిఫోన్లు తెప్పించి వాటిద్వారా ఓటరుకు చెప్పించారు.

ఓటర్ బాలట్ కాగితం పట్టుకుని ఒకసారి కళ్ళు మూసుకున్నాడు నీరసంగా. తరవాత భోరున ఏడ్చాడు చొక్కా తడిసిపోయేలా. ఉత్తర క్షణంలో ఆనందంతో నవ్వాడు. ఉత్సాహంగా లోపలకెళ్ళి ఇట్టే ఓటు వేసి చక్కా వచ్చాడు.

"సుబ్బరాజా! ఆ ఓటరు ముందర ఎందుకు ఏడిచాడు? తరువాత ఎందుకు నవ్వాడు? ఏమిటా కులుకు? ఎందుకా ఆనందం? చెప్పు చూతాం" అన్నారు రెడ్డిగారు కథ ఆపి.

అసలు ఈ ఎన్నికలలో స్వతంత్రం అనేది చాలా కొద్ది. ఓటరు తనకు నిజంగా యోగ్యుడు అని తోచినవాడికి ఓటు వేసే అవకాశం లేదు. అంగబలం, అర్థబలం ఉండి పోటీకి నిలబడ్డ వారిలో మాత్రమే తనకు నచ్చినవాడిని ఎన్నుకోవచ్చు. ఎవడూ నచ్చకపోతే తన అభిప్రాయం చెప్పే అవకాశం లేదు. ఎందుకూ—

"ఈ ఎన్నికలలో ఇద్దరూ మహా దుష్టులే. అయినా తాను ఓటు చేసి తీరాల్సిన దుర్గతి పట్టినందుకు అతను ఏడిచాడు. పోతే—

ఇద్దరు వెధవల్లోనూ తన ఓటువల్ల ఎవరో ఒక్కడు మాత్రమే ఎన్నిక అవుతున్నాడు కదా అని ఆనందంతోఉప్పొంగిపోయి నకాలున నవ్వాడు" అన్నాడు సుబ్బరాజు.

"ఇంతకూ ఆ ఓటరు మీదా, వాడి ఊహ మీదా నీ అభిప్రాయం ఏమిటి!" అన్నాడు రెడ్డిగారు తువ్వాలుతో ముఖం మీద పొయ్యని చెమటా, పోసిన అభిప్రాయాలూ తుడిచేసుకుంటూ.

"వాడు వట్టి మూర్ఖుడు. బి.పి. మనిషి. ఇలాటి వాణ్ని ఏ అండమాన్సో, సైబీరియానో తోలెయ్యాలి" అన్నాడు రాజు.

(నవోదయావారి ప్రచురణ 'రాజకీయ బేతాళ పంచవింశతిక' నుంచి) ●

"రాధా! నిన్న మా అన్నయ్య ని చెయ్యి పట్టుకున్నాట్టగా. ఏమీ అనుకోకు. వాడికేమీ తెలీదు" తెగ బాధపడిపోయింది సీత.

"మరేం ఫర్వాలేదులే. చెయ్యి పట్టుకున్నప్పుడే తెలిసింది మీ అన్నయ్యకేమీ తెలీదని" తేలిగ్గా అంది రాధ.

- గొల్లపూడి శైలజ




## Necessity for rapport between the Teacher and the Taught

"The student of today ishe citizen of tomorrow" - is an old adage which spells the importance of the young student.

We see around us student indiscipline, frustrated teachers, failing standards in students and the like: Can our generation be mute witness to these sad state of affairs? We cannot. The imperative to bring out the very best in the younger generation to meet the growing challenges of tomorrow is an urgent necessity. Or else, we will be exposing ourselves to posterity - the sad reflection that we did not or could not bring up our children in the manner they deserved.

(It is the writer's endeavour to confine this article in particular reference to college students).

Right standards of education is the combined responsibility of the society, government, parents, the teacher and the taught. Though it is desirable that well planned education from primary to high school to college level is necessary, it is beyond the purview of the teacher alone; and hence the challenge before the teacher to impart the best in him to the students he is confronted with. To meet such a situation the teacher should inculcate in the student a sense of discipline adn interest in what is being taught, and sustain these during the course of his studies.

To achieve the above objectives it is imperative for the teacher to gain a proper insight of the students he has to handle, which will again help to impart whatever he teaches in an apporpriate manner to suit the students' mentality and capacities. In such a situation the teacher should in a subtle manner - a) impress on the student that here is someone knowledgeable and worth heeding, b) that he is amicable to associate with (and not domineering), c) thereby help the student develop a sense of happy participation and not try routine hum of a lecture, where someone older and learned recites, and the meek student should only hear and mark time. To do this, the teacher should gain the confidence of the student and make him feel that here is someone (the teacher) who can be approached with his (students') problems.

Hence, an intelligent and rewarding rapport has to be built between the teacher and the student.

"The first principle of true teaching is that mothing can be taught. The teacher is not an instructor or task-master, he is a helper and guide. His business is to suggest and not impose" -Sri Aurobindo.

-S. Ramachandran, from AP,India
presently, Edison, New Jersey.

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07507

**(201) 423-4444**

AUTHORIZED AGENT FOR AIR INDIA

FULLY COMPUTERIZED SYSTEM

FRIENDLY & COURTEOUS SERVICE

ASSISTANCE WITH VISAS

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL PLANNING

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call

## Satyam or Shanthi Srikonda, CTCs

Hours

Mon, Thurs, Fridays: 10 am - 7 pm
Tue, Wednesdays: 10 am - 6 pm
Saturday: 10 am - 2 pm

AMERICAN EXPRESS Travel Agency Representative

Member

ASTA

American Society of Travel Agents

# SAM & RAJ





**NEW YORK'S NEWEST LANDMARK**

Sam Raj

KING OF OVERSEAS AND DOMESTIC APPLIANCES

SEIKO AND CITIZEN WATCHES - UP TO 50% OFF

•

LARGE SELECTION OF COLOR TV'S

•

STEREO

•

LARGE SELECTION OF HOUSEWARE PRODUCTS

•

MICROWAVE OVENS, MAJOR APPLIANCES, TELEPHONES

•

ALL KINDS OF AUDIO AND VIDEO CASSETTES

•

LARGE SELECTION OF CAMERA, V.C.R.'s & CAM CORDERS

•

CANON COPIERS

(718) 651-6969

(718) 446-1004

Sam and Raj

**The Appliance People**

37-08 74th Street, Jackson Heights, N.Y. 11372

(718) 651-6969 / (718) 651-6971

**Transfer of residence customers should call for special deals on all major appliances and shippings**

Open 7 Days A Week ★ ~~14~~ 16 Years of Savings & Service